


నిష్పక్షపాతం.. సత్యనిష్ఠ..
అంకితభావం..
ప్రజల మేలు కోసం చూపే తెగువ
పత్రికలకు అవశ్యం.



# ఆంధ్రపత్రిక

స్వాతంత్ర్య సమరానికి అక్షరాయుధాలు అందించిన ఏకైక దినపత్రిక - స్థాపితం 1914

విశాఖపట్నం సంపుటి : 60 సంచిక : 199 • పేజీలు : 8 • శుక్రవారం 12 ఏప్రిల్ 2024 • వెల : రూ. 5.00 Published from : Vijayawada| Visakhapatnam |Srikakulam | Rajahmundry|Kurnool|Guntur|Ongole| Nellore Tirupati






## ఇండియాలో ఉగ్రవాదం అంతం..

### రిషికేష్ ఎన్నికల ప్రచారంలో ప్రధాని మోదీ

- స్థిరమైన ప్రభుత్వంతోనే అభివృద్ధి సాధ్యం..
- ఉగ్రవాదం బలపడకుండా పదేళ్లుగా కట్టడి
- మహిళ నేతలకు రిజర్వేషన్ కల్పించాం..
- జమ్ము కశ్మీర్‌లో ఆర్టికల్ 370 రద్దు చేశాం
- సైనికులకు బుల్లెట్ ప్రూఫ్ జాకెట్లను అందజేశాం
- తమ హయాంలో జాతీయ రహదారుల అభివృద్ధి చేశాం

**రిషికేష్,ఏప్రిల్ 11 :** దేశంలో బలహీన, అస్థిర ప్రభుత్వాలు ఉంటే శత్రువులకు అవకాశంగా మారుతోందని ప్రధాని మోదీ గుర్తుచేశారు. ఉగ్రవాద సామ్రాజ్యం బలపడుతోందని వివరించారు. ఈ సందర్భంగా విపక్షాలపై ప్రధాని మోదీ తీవ్ర స్థాయిలో విమర్శలు చేశారు.అలాంటి పరిస్థితి ఉండొద్దని పేర్కొన్నారు. గత యూపీఏ హయాంలో నెలకొన్న పరిస్థితులను గురించి మాట్లాడారు. తమ ప్రభుత్వం ఉగ్రవాదాన్ని కూకటి వేళ్లతో పేకలిస్తోందని స్పష్టం చేశారు. ఇంట్లో ఉన్న ఉగ్రవాదులను కూడా భద్రతా దళాలు హత మార్చాయని వివరించారు. ప్రధాని మోదీ గురువారం నాడు రిషికేష్‌లో ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. ఆరు దశాబ్దాల తర్వాత జమ్ము కశ్మీర్‌లో ఆర్టికల్ 370 రద్దు చేశామని ప్రధాని మోదీ వివరించారు. ట్రిపుల్ మిగతా 7లో

- ఎపిని దుర్మార్గ పాలన నుంచి రక్షించుకోవాలి
- రాక్షస పాలనకు చరమగీతం పాడాల్సిందే
- చెత్తమీదా పన్ను వేసిన ఘనుడు జగన్
- అధికారంలోకి రాగానే మెగా డిఎస్సీ నిర్వహిస్తాం
- చట్టసభల్లో బీసీ రిజర్వేషన్ల కోసం పోరాడుతాం
- మోసానికే బ్రాండ్ అంబాసిడర్ జగన్..
- అంబాజీపేట ప్రచారంలో చంద్రబాబు నిప్పులు
- కోనసీమను క్రోధసీమగా మార్చిన జగన్
- కలహాలు పెట్టి రాజకీయ పబ్బం..
- అంబాజీపేట సభలో పవన్ విమర్శలు



## ఎపిని మనమే కాపాడాలి



**అంబాజీపేట,ఏప్రిల్ 11 (ఆంధ్రపత్రిక):** దుర్మార్గమైన వైసీపీ ప్రభుత్వం నుంచి ఏపీని కాపాడటానికే తెలుగుదేశం – జనసేన – బీజేపీ మూడు పార్టీలు కలిసి ఏపీ సార్వత్రిక ఎన్నికల్లో పోటీ చేస్తున్నాయని తెలుగుదేశం జాతీయ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. ఐదేళ్ల రాక్షస పాలనకు చరమ గీతం పాడాలని మిగతా 7లో

## శాంతికి భంగం కలిగిస్తే..ఊరుకోం

### - రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్‌సింగ్



**న్యూఢిల్లీ,ఏప్రిల్ 11 :** ఉగ్రవాదం విషయంలో పొరుగు దేశం పాకిస్తాన్‌పై రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్‌సింగ్ తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. ఉగ్రవాదాన్ని అరికట్టేందుకు పాకిస్తాన్‌కు చేతకాకపోతే..భారత్ సహకారం అందించడానికి సిద్ధంగా ఉందని అన్నారు. అంతేకానీ, ఉగ్రవాదంతో భారత్‌లో అస్థిర పరిచేందుకు ప్ర యత్నాలు చేస్తే ఊరుకోబోమని మిగతా 7లో

## సైనిక్ స్కూళ్ల ప్రైవేటీకరణ..

### - ఖర్గే ఆరోపణలను ఖండించిన కేంద్రం




**న్యూఢిల్లీ,ఏప్రిల్ 11 :** దేశంలోని సైనిక్ స్కూల్స్‌పై కాంగ్రెస్ పార్టీ చేసిన ఆరోపణలను కేంద్ర రక్షణ శాఖ ఖండించింది. సైనిక స్కూళ్లను 'ప్రైవేటుపరం' చేయాలనే కేంద్ర నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ బుధవారం రాష్ట్రపతి ద్రౌపది ముర్ముకు కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే లేఖ రాసిన విషయం తెలిసిందే.అయితే మిగతా 7లో

## ఆర్‌టిఐ ద్వారా వివరాలివ్వలేం..




**న్యూఢిల్లీ,ఏప్రిల్ 11 :** ఎన్నికల బాండ్లకు సంబంధించి ఎన్నికల కమిషన్‌కు ఇచ్చిన వివరాలను సమాచార హక్కు చట్టం కింద ఇచ్చేందుకు స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా నిరాకరించింది. ఇప్పటికే ఎన్నికల సంఘం వెబ్సైట్లో వివరాలు అందుబాటులో ఉండగా.. విశ్వసనీయ సమాచారం అంటూ కారణం చూపి సమాచార హక్కు చట్టం మిగతా 7లో



## అక్రమాలను ప్రశ్నిస్తే దాడులా..

- బాలినేని గ్యాంగ్‌పై కేసు నమోదు చేయాలి
- వైకాపాను దారుణ పరాజయం తప్పదు..
- తెదేపా జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్

7లో

## మద్యపాన నిషేధం పేరుతో జగన్ దోపిడి

- డ్రగ్స్‌కు ఏపీని కేరాఫ్‌గా మర్చిన జగన్
- లక్ష కోట్ల దోపిడీ...లక్ష మంది ప్రాణాలు..
- మాజీ ఎమ్మెల్యే బోండా ఉమామహేశ్వరరావు



**అమరావతి,ఏప్రిల్ 11 (ఆంధ్రపత్రిక):** మద్యపాన నిషేధం పేరుతో ఐదేళ్ళలో జగన్ రెడ్డి లక్ష కోట్లు దోపిడీ పాల్పడ్డారని కూటమి నేతలు మండిపడ్డారు. లక్ష మంది ప్రాణాలు తీసి ఆడ బిడ్డల మంగళ్యాలు తెంపారని ఆగ్రహం వ్యక్తం చేశారు. దోచకున్న డబ్బులను ఎన్నికల మిగతా 7లో

## బీటెక్ రవికి ప్రాణహాని



- పులివెందులలో టిడిపి అభ్యర్థికి రక్షణ పెంచాలి
- కేంద్ర ఎన్నికల సంఘానికి కనకమేడల లేఖ

**అమరావతి,ఏప్రిల్ 11 (ఆంధ్రపత్రిక):** ఏపీలో ఎన్నికల కోడ్ అమల్లోకి వచ్చినా వైసీపీ నేతలు యథేచ్ఛగా ఉల్లంఘనలకు పాల్పడుతున్నారని తెలుగుదేశం ఆరోపిస్తోంది. ఈ మిగతా 7లో

## నిరుద్యోగులకు అండగా ఉంటాం..



- నిరుద్యోగులను నిండా ముంచిన బాబు, జగన్
- జాబ్‌ల పేరుతో ఇద్దరూ మోసం చేశారు..
- నేటికీ శాఖల పరిధిలో 2.25 లక్షల పోస్టులు ఖాళీ
- గౌరవంగా చెప్పుకొనే ఒక్క ఉద్యోగం భర్తీ చేశారా?
- వైఎస్ షర్మిల ఘాటు విమర్శలు...

**అమరావతి,ఏప్రిల్ 11 (ఆంధ్రపత్రిక):** ఏటా జాబ్ క్యాలెండర్ అని చెప్పి జగన్ మోసం చేశారని పిసి చీఫ్ షర్మిల అన్నారు. ఈ ఐదేళ్లలో ఎన్ని ఉద్యోగాలు ఇచ్చారో చెప్పాలని మిగతా 7లో

## ఘనంగా రంజాన్ వేడుకలు..

- ప్రత్యేక ప్రార్థనలు చేసిన ముస్లిం సోదరులు ..
- హైదరాబాద్ మీరాలం దర్గా వద్ద ప్రత్యేక ప్రార్థనలు





**హైదరాబాద్,ఏప్రిల్ 11 (ఆంధ్రపత్రిక):** తెలుగు రాష్ట్రాలతో పాటు దేశవ్యాప్తంగా రంజాన్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ముస్లింలు మసీదులకు వెళ్లి భక్తిశ్రద్ధలతో ప్రార్థనలు చేశారు. చిన్నా పెద్దలు పరస్పరం ఆలింగనం చేసుకుని పండగ శుభాకాంక్షలు మిగతా 7లో

## కవితకు మరో షాక్..



- జైలులోనే కవితను అరెస్ట్ చేసిన సిబిఐ
- సంచలనంగా మారిన కవిత సీబీఐ కస్టడీ..
- కవిత రెగ్యులర్ పిటిషన్‌పై 16న విచారణ..

**న్యూఢిల్లీ,ఏప్రిల్ 11 :** ఢిల్లీ లిక్కర్ స్కాం కేసులో తీహార్ జైలులో ఉన్న బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవితకు మరో షాక్ తగిలింది. మనీ మిగతా 7లో

## నేడు ఎపిలో ఇంటర్ ఫలితాలు..



- ఉదయం 11 గంటలకు ఫస్టియర్,సెకండియర్ ఫలితాలు
- రికార్డుస్థాయిలో 22 రోజులలోనే ఇంటర్ బోర్డు ఫలితాలు
- సరికొత్త టెక్నాలజీతో లీకేజ్‌కి ఇంటర్ బోర్డు అడ్డుకట్ట

**విజయవాడ, ఏప్రిల్ 11 (ఆంధ్రపత్రిక):** ఏపీ ఇంటర్ ఫలితాలు నేడు విడుదల కానున్నాయి. శుక్రవారం ఉదయం 11 గంటలకు ఫస్టియర్, సెకండియర్ రిజల్ట్స్ ఇంటర్ బోర్డు ప్రకటించనుంది. రికార్డుస్థాయిలో 22 రోజులలోనే ఇంటర్ బోర్డు ఫలితాలు మిగతా 7లో

## మళ్లీ వైసిపిదే విజయం



- వలంటీర్లపై పూటకో మాట సరికాదు..
- ఓట్ల కోసం అబద్ధపు హామీలు..
- చంద్రబాబు తీరుపై మండిపడ్డ సజ్జల

**అమరావతి, ఏప్రిల్ 11 (ఆంధ్రపత్రిక):** వాలంటీర్ల వ్యవస్థపై పూటకో మాట మాట్లాడుతున్నారని టీడీపీ అధ్యక్షుడు చంద్రబాబుపై మిగతా 7లో

ఒరులేయవి యొనరించిన నరవర యప్రియము తన మనంబున కగు దా
నొరులకు నవి సేయకునికి పరాయణము పరమ ధర్మపథముల కెల్లన్

ఆంధ్రపత్రిక

వ్యవస్థాపకులు: దేశోద్ధారక విశ్వదాత శ్రీ కాశీనాథుని నాగేశ్వరరావు పంతులు

# దొంగ యాప్స్!

సైబర్ నేరాలకు,మోసాలకు అడ్డుఆపు లేకుండా పోతోంది. ప్రజల్లో అవగాహన కలిపించే దిశగా పోలీసులు,సాంకేతిక నిపుణులు, సంబంధిత వర్గాలు,మేధావులు, సామాజిక బాధ్యత కలిగిన పౌరులు కృషి చేస్తూనే వున్నారు. కమ్యూనికేషన్ రంగం విస్తృతంగా ప్రజలకు చేరుతోంది. దానికి తగ్గట్టుగా విజ్ఞానం, మెలుకువలు పెరగడం లేదన్నది వాస్తవం. దేశంలోనూ, ప్రపంచ వ్యాప్తంగా ప్రతి రోజూ కొన్ని లక్షల మంది సైబర్ మోసాలకు బలవుతున్నారు. మోసపో తున్నవారిలో నిరక్షరాస్యులే కాదు అక్షరాస్యులు కూడా ఉంటున్నారు. ఆ మధ్య మహారాష్ట్రలో జరిగిన సంఘటన ఈ తీరుకు అద్దం పట్టింది.న్యాయస్థానంలో సూపరింటెండెంటుగా పనిచేసి రిటైరయిన ఓ మహిళ ఏకంగా కోటి రూపాయలకు పైగా పోగొట్టుకుంది. కేవలం సోషల్ మీడి యాలో పరిచయాలు,తదనంతర పరిణామాలు ఈ మోసానికి ఆసరాగా నిలిచాయి.బంగారం బహుమతులుగా అందుకోండని యూకే నుంచి వచ్చిన ఫోన్‌కు ఆమె చిక్కుకున్నారు.కస్టమ్స్ పన్ను చెల్లించాలని చెప్పగానే వెంటనే 1.12 కోట్లు ఆమె ట్రాన్స్ఫర్ చేశారు. ఆ తర్వాత ఆ వ్యక్తి నుంచి ఎటువంటి స్పందన లేకపోగా, ఫోన్‌కు కూడా అందకుండా ఉన్న పరిస్థితి ఎదురైంది. మోసపో యానని గ్రహించిన తర్వాత ఆ మహిళ పోలీసులను ఆశ్రయించింది. బహుమతులు వచ్చాయి, పన్ను కట్టాలని ఫోన్ వచ్చినప్పుడే పోలీసులను సంప్రదించి వుంటే? ఆమె నష్టపోయేది కాదు. చేతిలో ఫోన్ ఉంది కదా! అని ముక్కుముఖం తెలియనివారితో స్నేహం చేయడమే మొదటి తప్పు. మనకు సంబంధించిన సమాచారం అందరితో పంచుకోవడం రెండో తప్పు. బహుమతులకు ఆశపడడం ఇంకో తప్పు. ఇటువంటి ఫోన్స్, మెసేజెస్ వచ్చినప్పుడు ముందుగానే పోలీసుల దృష్టికి తీసుకెళ్ళక పోవడం అంతకు మించిన తప్పు.జరగాల్సిన నష్టం జరిగిన తర్వాత ఎవరినన్నా ఏమీ ప్రయోజనం లేదు.ఇలా ఎన్నో మోసాలు ప్రతిరోజూ జరుగుతూనే ఉన్నాయి.బ్యాంకులు కూడా ఈమెయిల్స్,మెసేజెస్ రూపంలో ప్రతిరోజూ ఖాతాదారులను అప్రమత్తం చేస్తూనే ఉన్నాయి. ఇక లోన్ యాప్‌ల దారుణాలు అన్నీ ఇన్నీ కావు.మెసేజెస్ రావడమే ఆలస్యం వెంటనే క్లిక్ చేసి కొంత మంది దొరికిపోతున్నారు. లక్ష పెట్టుబడితో కేవలం 8నెలల్లోనే 4 కోట్లు సొంతం చేసుకోండని కనిపించిన యాప్‌ను చూసి వెంటనే డబ్బులు కట్టేసి ఎంతోమంది మోసపోయిన వార్త ఇటీవలే బయటకు వచ్చింది. ఆన్ లైన్ ట్రేడింగ్‌లో ఆ భారీ మోసం జరిగింది. ఈ మోసం విలువ 100కోట్ల పైనేనని ప్రాథమిక విచారణలో పోలీసులు గుర్తించారు. పూర్తిగా దర్యాప్తు జరిగితే మోసాల చిట్టా మరింత బయటపడుతుంది. ఇలాంటి సంస్థలు దేశ వ్యాప్తంగా పుట్టగొడుగుల్లా పుట్టుకొస్తున్నాయి. మోసపోయాక లక్షలాది మంది రోడ్డు మీదకు వస్తున్నారు.సాధారణంగా ఆన్ లైన్ ట్రేడింగ్‌కు సెబీ గుర్తించిన సాంకేతికతను వినియోగించాలి. ప్రజలవ్వేమీ చూసు కోవడం లేదు.మొదటిది అవగాహన లేకపోవడం, రెండోది అత్యాశ. ఫోన్స్ హ్యాక్ చేస్తూ కోట్లాది రూపాయలు కొట్టేసిన ఉదంతాలు కూడా మనం వింటూనే ఉన్నాం. నకిలీ యాప్స్‌తో పాటు నకిలీ పేర్లతో సోషల్ మీడియా వేదికలు కూడా నిర్మించి మోసాలకు తెరతీస్తున్నారు.నకిలీ మెయిల్స్ కూడా సృష్టిస్తున్నారు. వాట్సాప్ స్టేటస్‌లు చూసి కొందరు మోసపోతున్నారు. ఇలాంటి మోసాలు ఇన్నిన్ని కాదయా! అని చెప్పవచ్చు. అన్ని వేళలా అప్రమత్తంగా ఉండడం,అత్యాశకు పోకుండా ఉండడం,అందరినీ నమ్మకుండా ఉండడం, ముందుగానే పోలీసులను,సంబంధిత అధికారులను సంప్రదించడం తప్ప వేరు మార్గాలు లేవు.కోట్లాదిగా పెరిగిపోతున్న నకిలీ సైబర్ వ్యవస్థలను పూర్తిగా నియంత్రించే శక్తి ఏ ప్రభుత్వాలకు ఉండదు. స్వయం నియంత్రణే తరుణోపాయం.

## ప్రసిద్ధి చెందిన ఆలయాన్ని తన పేరుగా కొనసాగిన

# "జ్వాలాముఖి"



బ్రాహ్మణ వంశంలో జన్మించారు. శాస్త్రకునిగా గుర్తింపు పొందారు. దిగంబర కవుల్లో ఒకరుగా నిలిచారు. "బాల్యానికి రక్షణ, యవ్వనానికి క్రమశిక్షణ, వార్ధక్యానికి పరిరక్షణ కల్పించే వ్యవస్థ సోషలిస్టు సమాజం" అని విశదీకరించారు జ్వాలాముఖిగా కీర్తింపబడ్డ వీరవెల్లి రాఘవాచారి.వీరవెల్లి రాఘవాచారి 1938 ఏప్రిల్ 12న జన్మించారు. తల్లి వెంకట లక్ష్మీ నరసమ్మ, తండ్రి నరసింహాచార్యులు. మెదక్ జిల్లాలోని 'ఆకారం' అనే గ్రామం వీరి జన్మస్థలం. ప్రాథమిక విద్య ఆకారం గ్రామంలో పూర్తి చేసి, మిగిలిన విద్యను హైదరాబాదులో కొనసాగించారు. హైదరాబాదులోని మల్లేపల్లిలో కొంతకాలం, నిజాం కళాశాలలో మరికొంత కాలం చదివారు. నిజాం కళాశాలలోనే బి.యల్. పూర్తి చేశారు. అనంతరం స్పోర్ట్స్ పర్చేజ్ అండ్ స్టేషనరీ డిపార్టుమెంటులో చాలా కొద్దికాలం పనిచేశారు. అటు తర్వాత సికింద్రాబాదులో కొంతకాలం పనిచేసిన అనంతరం బెంగుళూరులోని సైనిక పాఠశాలలో పన్నెండేళ్ళు అధ్యాపకునిగా పని చేశారు. తిరిగి హైదరాబాదుకు వచ్చేసి యల్.యన్. గుప్తా కామర్స్ కళాశాలలో కూడా ఉపాధ్యాయునిగా బాధ్యతలు నిర్వర్తించారు. 24 ఏళ్ళు ఉద్యోగిగా బాధ్యతలు నిర్వర్తించి 1996లో పదవీవిరమణ చేశారు.మల్లేపల్లిలో చదువుకుంటున్న కాలంలోనే వారి దృష్టి రచనా వ్యాసంగం వైపు మళ్ళింది. జన్మించింది సనాతన బ్రాహ్మణ వంశమైనా, వారి కలం నాస్తికవాదం వైపు నడిచింది. కాలగమనంలో రచయితగా, కవిగా, నాస్తికునిగా గుర్తింపు పొందారు. తెలుగు సాహితీ ప్రపంచంలో ప్రసిద్ధి కెక్కిన ఆరుగురు దిగంబర కవులు వుండేవారు. వారిలో రాఘవాచార్యులు ఒకరు. 1965-70ల మధ్య దిగంబర కవులు పేరున కవితా సంపుటాలు వెలువరించారు. ఓ.పి.డి.ఆర్. (ఆర్గనైజేషన్ ఫర్ ది ప్రొటెక్షన్ ఆఫ్ డెమోక్రాటిక్ రైట్స్)తో వారికి సన్నిహిత సంబంధాలుండేవి. మార్క్సిస్ట్ విధానాల వైపు మొగ్గు చూపారు. 1958 నాటికి మంచి రచయితగా గుర్తింపు పొందారు. వీరు రచించిన "మనిషి" అనే దీర్ఘ కవితకు గుంటూరు రచయితల సంఘం పురస్కారం అందించింది. 'కరుణశ్రీ'గా పేరు పొందిన జంధ్యాల పాపయ్య శాస్త్రి చేతుల మీదుగా రాఘవాచారి ఆ పురస్కారం అందుకున్నారు. వారి రచనల్లోని విశిష్టత, విప్లవాత్మక విధానాలు, తల్లిదండ్రులు పెట్టిన పేరు రాఘవాచారిని మరుగున పడేలా చేశాయి. జ్వాలాముఖి అనేది ఒక గొప్ప పుణ్యక్షేత్రం. హిమాచల్ ప్రదేశ్‌లోని లేగడా అనే ప్రాంతానికి 36 కి.మీ. దూరంలో జ్వాలాముఖి అనే గ్రామం ఉండటం, అక్కడ ఒక దేవాలయం విలసిల్లటం జరిగింది. జ్వాలాముఖి ఆలయంలో 9 దీపాలు వెలుగుతుంటాయట. ఆలయాల్లో దీపాలు వెలగటం సర్వసాధారణం. జ్వాలాముఖి ఆలయంలోని దీపాలు వెలగటంలో గొప్ప ప్రాధాన్యత ఉంది. అవి వెలగటం కోసం చమురు (నూనె) పోయవలసిన పని లేదు. రోజులు, నెలలు, సంవత్సరాలు అవి అలా వెలుగుతూనే వుంటాయి. నూనె లేకుండా ఏళ్ల తరబడి దీపాలు వెలగటం వింత, విచిత్రం. వాటిని ఛేదించటానికి ఎంతోమంది శాస్త్రవేత్తలు అవిరళ కృషి సల్పి, సాధించలేక చతికిలపడ్డారని మేధావి వర్గం చెపుతూ వుంది. వారి రచనల్లో కొన్ని జ్వాలాముఖి దీపాలను గుర్తుకు తెచ్చేవని, అందుకే వారిని 'జ్వాలాముఖి' అని పిలవటం ప్రారంభించారని మేధావులు చెపుతున్నారు.1971లో విరసం (విప్లవ రచయితల సంఘం) సంఘం సభ్యునిగా చేరారు. సభ్యునిగా కొనసాగుతున్న కాలంలో ఆంధ్రప్రదేశ్ ప్రివెంటివ్ డిటెక్షన్ యాక్టు క్రింద అరెస్టయ్యారు. వీరితో పాటు నిఖిలేశ్వర్, చెరబండరాజులు కూడా అరెస్టు చేయబడ్డారు. ముషీరాబాద్ జైలులో 50 రోజులు గడిపారు. భారత ప్రభుత్వం ఎమర్జెన్సీ విధించిన కాలంలో 1975లో మరోసారి అరెస్టు చేయబడి, 15 రోజులు జైలులో గడిపారు. సాహిత్యంలో కొనసాగుతున్న కాలంలో భారత, చైనా మిత్ర మండలి రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా కొనసాగారు. రెండు పర్యాయాలు చైనా వెళ్లి వచ్చారు. కులాంతర వివాహాలను జ్వాలాముఖి ప్రోత్సహించేవారని నిఖిలేశ్వర్ చెప్పేవారు. అందుకు తన జీవితమే రుజువుగా చూపేవారు. 1963లో నిఖిలేశ్వర్ వివాహం ఇంటిలో చెప్పకుండా వచ్చేసిన ఒక అమ్మాయితో యాకుత్‌పురాలోని ఆర్యసమాజ్ మందిరంలో జరిపించారు జ్వాలాముఖి. అటు తర్వాత కులాంతర వివాహాలు పుంఖాను పుంఖాలుగా జరిగాయి. ఆయన ఉద్యోగిగా కొనసాగుతున్న కాలంలో "క్రాంతి" అనే పత్రికను ముద్రించి తోటి వారికి పంచేవారు. ఆ కాలంలోనే 'బాల్యానికి రక్షణ, యవ్వనానికి క్రమశిక్షణ, వార్ధక్యానికి పరిరక్షణ కల్పించగల వ్యవస్థే సోషలిస్టు సమాజం' అని వివరిస్తుండేవారు. 1975లో విరసం నుంచి బయటకు వచ్చి "జనసాహితి" అనే సంస్థలో చేరారు. పి.డి. యాక్టు క్రింద వారిని అరెస్టు చేసిన కాలంలోనే విరసం తరపున వారు ప్రచురించిన "ఝుం ఝుం" అనే విప్లవ కవిత సంకలనాన్ని ప్రభుత్వం నిషేధించింది. ఉరిశిక్షకు వ్యతిరేకంగా ఆయన రాసిన "వేలాడిన మందారం" నవల 1979 మే నెలలో 'జ్యోతి' మాసపత్రికలో ప్రచురించబడింది. ఆ నవల తర్వాత "హైదరా'బాధ'లు", 'ఓటమి తిరుగుబాటు' (కవితా సంకలనం), 'రాంగేయ రాఘవ-జీవితచరిత్ర' (హిందీ నుంచి తెలుగులోకి అనువాదం) లాంటివి అందించారు. 1958లోనే గుంటూరు రచయితల సంఘం తరఫున కరుణశ్రీ నుంచి పురస్కారం అందుకున్న జ్వాలాముఖి, 'ఝూన్సీ హేతువాద మెమోరియల్' పురస్కారం, 'దాశరథి రంగాచార్య' పురస్కారం, 'వేమూరి ఆంజనేయ శర్మ' పురస్కారం (హిందీ) మొదలైన పురస్కారాలు కూడా అందుకున్నారు. స్నేహశీలి, ఆర్ద్ర హృదయుడు, భోజనప్రియుడు, అన్యాయం ఎక్కడ జరిగినా వెంటనే స్పందించే మనస్తత్వం గలవాడు, సాహితీసభలు, సమావేశాల్లో మునిగి పుస్తక రచన, ప్రచురణలు నిర్లక్ష్యం చేసిన జ్వాలాముఖి 2008 డిసెంబరు 14న కన్నుమూశారు.

**- దాసరి ఆళ్వారస్వామి**

# అణగారిన వర్గాల అభ్యున్నతే ఆయన ఆశయం

కులం పేరుతో తరతరాలుగా అణచివేతకు గురౌతున్న బడుగు, బలహీనవర్గాల ప్రజలకు అండగా నిలిచాడాయన....స్త్రీల హక్కుల కోసం పోరాడి, సాధికారత కల్పనకు కృషి చేసిన మహనీయుడాయన...వితంతు పునర్వివాహాల గురించి ప్రజల్లో చైతన్యం తీసుకు వచ్చిన గొప్ప సంఘ సంస్కర్త ఆయన...ఆయనే జ్యోతిరావు గోవిందరావు పూలే... భారతదేశంలోని దళిత బహుజన, ఆదివాసీ గిరిజన, ముస్లిం మైనార్టీల కోసం తన తుది శ్వాస వరకు శ్రమించిన నిస్వార్థ యోధుడు జ్యోతిరావు పూలే. శూద్రులంతా అమెరికాలోని నల్లజాతి బానిసల్లాగా బ్రాహ్మణీయ కుల వ్యవస్థలో బానిసలుగా ఉన్నారనీ మొట్టమొదటిసారి ఎలుగెత్తిన వ్యక్తి పూలే. అందుకే ఆయన బ్రాహ్మణీయ కుల వ్యవస్థలోని బానిసత్వానికి వ్యతిరేకంగా పోరాడడమే తన కర్తవ్యంగా ప్రకటించారు. అలాగే, బ్రాహ్మణాధిపత్యాన్ని వ్యతిరేకించాలని సామాన్యుల్ని సైతం ప్రోత్సహించారు. 1848లో జరిగిన ఒక సంఘటన పూలేని విపరీతంగా గాయపర్చింది. అప్పటి నుంచి పూలే వివక్షపై పోరాడాలని నిశ్చయించుకున్నారు. దాంతో పాటు సమాజంలో స్త్రీలు విద్యావంతులు కావాలనే నిర్ణయానికొచ్చారు. దీంతో ఆయన మొదటి నుంచీ స్త్రీ జనోద్ధరణకు అహర్నిసలు కృషి చేశారు. స్త్రీలు అక్షరాస్యత సాధించి అభివృద్ధి చెందకపోతే సమాజం అభివృద్ధి చెందదని ఆయన భావించారు. అందువల్ల స్త్రీలు విద్యావంతులు కావాలని, ఇతరులకు ఆదర్శంగా ఉండాలని నమ్మారు. తన నమ్మడమే కాకుండా తన భార్య ద్వారా దానిని చేసి చూపించారు. ముందుగా తన భార్య సావిత్రిని పాఠశాలకు పంపారు.. 1848 ఆగస్టులో బాలికలకు పాఠశాల స్థాపించారు. ఆ పాఠశాలలో అన్ని కులాలకు ప్రవేశం కల్పించారు. అయితే ఆ పాఠశాలలో అంటరానివారికి కూడా బోధించవలసి రావడంతో ఉపాధ్యాయులెవరూ పాఠశాలలో పాఠాలు బోధించడానికి ముందుకు రాలేదు. దాంతో తనభార్య సావిత్రి సహాయంతో పిల్లలకు పాఠాలు బోధించేలా చేశారు. ఈ క్రమంలో అంటరాని వారికి పాఠశాల నిర్వహిస్తున్నారన్న కారణంతో పాఠశాల నిర్వహణలో అనేక ఆర్థిక ఇబ్బందులను ఎదుర్కొన్నారు. ఈ కారణంగా కొంతకాలం పాఠశాలను నిర్వహించలేక మూసివేశారు. అయినా పూలే పట్టు విడవ లేదు. తన మిత్రులెట్కన గోవింద్, వల్వేకర్‌ల సహాయంతో పాఠశాలను పునఃప్రారంభించారు. ఆయన చేసిన కృషి ఫలించి , క్రమంగా ఆదరణ పెరగడంతో 1851-52లో మరో రెండు పాఠశాలలు స్థాపించారు. జ్యోతీరావు గోవిందరావు పూలే మహారాష్ట్ర లోని సతారా జిల్లాలో ఓ వ్యవసాయ తోట మాలి కులానికి చెందిన కుటుంబంలో 1827 ఏప్రిల్ 11న జన్మించారు. ఆయన తండ్రి గోవిందరావు . మొదట్లో కూరగాయలు అమ్మేవారు. కాలక్రమేణా పీష్వా పరిపాలనాకాలంలో పూల వ్యాపారం చేయడంవల్ల వారి ఇంటి పేరు పూలే గా మార్పు చెందింది. జోతిరావుకి సంవత్సరం వయస్సు రాకుండానే తల్లి తనువు మరణించింది. ఏడు సంవత్సరాల వయస్సులో పూలే ఒక మరాఠీ పాఠశాలలో ప్రాథమిక విద్యనభ్యసించారు. తరువాత చదువు మానివేసి వ్యవసాయంలో తండ్రికి సాయంగా ఉండేవారు. మధ్యలో చదువు మానేసినప్పటికీ ఆయనకు చదువు పట్ల ఆసక్తి తగ్గలేదు. ఆ కారణంగా ప్రతిరోజూ నిద్రకుపక్రమించే ముందు లాంతరువెలుతురులో చదువుకునే వారు. జోతిరావుకు చదువుపట్ల ఉన్న ఆసక్తిని గమనించిన ఒక ముస్లిం టీచర్, ఇంటి ప్రక్కనే ఉండే ఒక క్రైస్తవ పెద్దమనిషి జోతిరావ్ తండ్రిని ఒప్పించి ఆయన విద్యాభ్యాసం కొనసాగేలా చేశారు. ఆయన 1841లో స్కాటిష్ మిషన్ పూణేలో నడుపుతున్న పాఠశాలలో చేర్పించారు. ఆ క్రమంలో సదాశివ భిల్లాల్ గోవింద్ అనే బ్రాహ్మణునితో పూలేకు పరిచయం ఏర్పడింది. అది వారి జీవితకాల స్నేహంగా మారింది. ఈక్రమంలో మానవ హక్కుల ప్రాథమిక సూత్రాలపై పూలే విపరీతమైన జ్ఞానాన్ని సంపాదించారు. అలాగే పూలేను శివాజి, జార్జ్ వాషింగ్టన్‌ల జీవితచరిత్రలు పూర్తిగా ప్రభావితం చేశాయి. ఆ ప్రభావంతోనే ఆయన దేశభక్తిని, నాయకత్వ గుణాలు పెంచుకున్నారు. దీనికి తోడు థామస్ రచించిన 'మానవ హక్కులు' పుస్తకం పూలే ఆలోచనలను పూర్తి గా ప్రభావితం చేసింది. ఆకాలంలో సమాజంలో బాల్య వివాహాలు ఎక్కువగా జరిగేవి. చిన్న పిల్లలని ముసలివారికిచ్చి పెళ్ళి చేయడం వల్ల చిన్నతనంలోనే ఆడ పిల్లలు వితంతువులయ్యేవారు. దీంతో వితంతు వివాహాలను చేయాలని ఆయన ప్రజల్లో చైతన్యం తీసుకొచ్చారు. ఈ క్రమంలో 1853లో వితంతు మహిళల అనాథ శిశువుల కోసం సేవాసదనం ప్రారంభించారు. అంతేకాక వింతంతువుగా మారిన గర్భిణీ స్త్రీల కోసం 1864లో "బాలహత్య ప్రధిబంధక్ గృహ" స్థాపించారు. 1872లో ఈ కేంద్రంలో జన్మించిన ఒక బ్రాహ్మణ వితంతువు కుమారుణ్ణి పూలే దత్తత తీసుకున్నారు. 1873 సెప్టెంబరు 24న సత్య శోధక సమాజాన్ని పూలే స్థాపించారు. దేశంలోనే ఇది మొట్టమొదటి సంస్కరణోద్యమం. శూద్రులను బ్రాహ్మణ చెర నుండి కాపాడటమే ఈ ఉద్యమ ముఖ్య ఉద్దేశం. ఈ సంస్థ సభ్యులు పురోహితుల అవసరం లేకుండానే దేవుణ్ణి పూజించేవారు. సత్యశోధక సమాజం తరపున 'దీనబంధు' వార పత్రిక ప్రారంభించారు. 1880లో భారత ట్రేడ్ యూనియన్ ఉద్యమ పితామహుడు లోఖాండేతో కలసి రైతుల, కార్మికుల హక్కుల సాధనకు కృషి చేశారు. ఈ క్రమంలో రైతులను, కార్మికులను సంఘటితం చేసేందుకు ప్రయత్నించారు. కుల, మత వివక్ష లేకుండా ప్రతి ఒక్కరికి సభ్యత్వం కల్పించేవారు. వేదాలను పవిత్రంగా భావించడాన్ని పూలే వ్యతిరేకించారు. విగ్రహారాధనను ఖండించారు. స్త్రీ, పురుషుల మధ్య లింగవివక్షను పూలే విమర్శించారు. సమానత్వం, స్వేచ్ఛ, ఐకమత్యంతో కూడిన సమ సమాజాన్ని కాంక్షించారు. 1868లో తన ఇంటి దగ్గరున్న స్నానాల తొట్టి వద్ద స్నానం చేసేందుకు అంటరాని వారికి కూడా అనుమతి ఇచ్చారు. అమెరికా స్వాతంత్ర్యపోరాటం పూలేని ప్రభావితం చేయడమే కాకుండా మానవత్వపు విలువలెట్కన స్వేచ్ఛ, సమానత్వం గురించి లోతుగా ఆలోచింపచేసేలా చేసింది. అంటరానితనంపై పోరాడడమే కాకుండా బానిస వ్యవస్థపై ఆయన తన కలాన్ని కూడా ఝుళిపించారు.ఈ క్రమంలో ఆయన అనేక రచనలు కూడా చేశారు. గులాంగిరి, పూణే సత్య సోధక సమాజ నివేదిక, తృతీయ రత్న, ఛత్రపతి శివాజీ, రాజ్‌భోంస్లే యాంఛ, విద్యాకాథాతిల్, బ్రాహ్మణ్ పంతోజి తదితర రచనలు ఆయన కలం నుంచి జాలువారాయి. 1891లో పూలే రచించిన 'సార్వజనిక్ సత్యధర్మ పుస్తకం' ఆయన మరణానంతరం ప్రచురితమైంది. ఇందులో చాతుర్వర్ణ వ్యవస్థను దుయ్యబట్టారు. కుటుంబ సృష్టి నియమాల గురించి వివరిస్తూ ప్రపంచం మొత్తాన్ని ఒక కుటుంబంగా వ్యక్తీకరించారు. అలాగే, భారతదేశంలో కులం గురించిన సిద్ధాంతాన్ని శాస్త్రీయంగా రూపొందించిన తొలి దార్శనికుడు పూలే. దుర్మార్గమైన కులవ్యవస్థ సమూలంగా నిర్మూలన కావాలని ఆయన ఆకాంక్షించారు. ఆయన ఆలోచనలకి, విశ్లేషణకి 'గులాంగిరి' అద్దం పడుతుంది. సమాజానికి తన తుది శ్వాస వరకు నిస్వార్థ సేవలందించిన పూలే దీర్ఘకాల జబ్బుతో బాధపడుతూ 1890 నవంబరు 28న తుది శ్వాస విడిచారు. ఆయన మరణం ఈ సమాజానికి ఎన్నటికీ, ముఖ్యంగా ధీన జనబాంధవులకు తీరని లోటు.

**- దాసరి దుర్గా ప్రసాద్**

# నేడు మాకినేని బసవపున్నయ్య వర్ధంతి



భారత దేశంలో ప్రముఖ కమ్యూనిస్టు నేతల్లో మాకినేని బసవ పున్నయ్య ఒకరు. విద్యార్థి సంఘం నేతగా ప్రారంభమైన ఆయన రాజకీయ ప్రస్థానంలో తొలుత కాంగ్రెస్‌లోనే ఓనమాలు దిద్దుకున్నారు. అనంతరం కమ్యూనిస్టు భావాలు ఆకర్షించడంతో సీపీఐలో చేరారు. తెలంగాణ సాయుధ పోరాటంలో పాల్గొని అనంతరం సీపీఎం ఆవిర్భావంలో కీలక పాత్ర పోషించారు. ఆ క్రమంలో ఆయన అంతర్జాతీయ స్థాయి కమ్యూనిస్టు నేతలైన స్టాలిన్, మాలటోవ్, సుస్లోవ్, మాలెంకోవ్‌లతో చర్చలు జరిపారు. అలాగే చైనా కమ్యూనిస్టు దిగ్గజాలు మావోసేటుంగ్, చౌఎన్‌లైతోనూ పున్నయ్యకు సన్నిహిత సంబంధాలున్నాయి. 1952 నుంచి 1966 వరకు రాజ్యసభ సభ్యునిగా పనిచేశారు. కార్ల్‌మార్క్స్, లెనిన్ సిద్ధాంతాలకు కట్టుబడ్డ ఆయన జీవితాంతం రాజీ ఎరగని పోరాట యోధునిగా నిలిచి పోయారు. కామ్రేడ్ బసవ పున్నయ్య రేపల్లె మండం తూర్పుపాలెంలోని భూస్వామ్య కుటుంబంలో 1914 డిసెంబరు 14న జన్మించారు. తల్లిదండ్రులు చారుమతి, అప్పయ్యలకు జన్మించారు. భార్య జగదాంబ. ప్రారంభంలో సాంప్రదాయ విద్య, అనంతరం ఇంగ్లీష్ మీడియం స్కూల్‌లో చదివి, బందరు నోబుల్ కళాశాలో ఇంటర్మీడియట్, గుంటూరు ఎ.సి. కాలేజీలో బి.ఎ.పూర్తి చేశారు 1930లో దేశస్వాతంత్ర్యం కోసం పోరాటం సాగించిన నాటి తరం నేతలతో కలిసి పనిచేసి అనుభవ్నా పంచుకున్నారు. ఆనాడు కాంగ్రెస్ నాయకత్వం ఉద్యమాన్ని తాత్కాలికంగా రద్దు చేయటంతో అసంతృప్తి చెందిన బసవ పున్నయ్య భారతదేశ ప్రజ సమస్య సోషలిస్టు వ్యవస్థలో మాత్రమే పరిష్కారం కాగవన్న విశ్వాసంతో 1934 -35లో కమ్యూనిస్టు పార్టీలో చేరారు. గుంటూరులో జరిగిన విద్యార్థుల సమ్మెకు నాయకత్వం వహించి, సహ విద్యార్థుల్కెన వై.వి.కృష్ణారావు, మాద నారాయణ స్వామి, మోటూరు హనుమంత రావు, లావు బాగంగాధర రావుతో కసి రాష్ట్రంలో బలమైన విద్యార్థి ఉద్యమాన్ని నిర్మించి, 1938లో ఆంధ్రరాష్ట్ర విద్యార్థి ఫెడరేషన్ ప్రధాన కార్యదర్శిగా, అదే సమయంలో అఖిల భారత విద్యార్థి ఫెడరేషన్ సహాయ కార్యదర్శిగా పనిచేశారు. 1940లో గుంటూరు జిల్లా పార్టీ కార్యదర్శిగా బాధ్యతను స్వీకరించారు. 1943లో పార్టీ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుగా ఎన్నికైనారు.1948లో కలకత్తాలో జరిగిన సి.పి.ఐ. ద్వితీయ మహాసభలో కేంద్ర కమీటికి ఎన్నికయ్యారు. 1964లో పార్టీ చీలిన తరువాత సి.పి.ఐ.(ఎం) పొలిట్‌బ్యూరోకు ఎన్నికయ్యారు. ఆ స్థానంలో నాలుగు దశాబ్దాల పాటు తుదిశ్వాస విడిచే వరకూ కొనసాగారు. మార్క్సిజం లెనినిజంకు చివరి వరకు కట్టుబడి ఉండి పీడిత ప్రజ విముక్తి కోసం విశిష్టమైన సేవందించారు. నిర్దిష్ట పరిస్థితుల్లో నిర్దిష్ట విశ్లేషణను చేయగలిగిన మార్క్సిజం లెనినిజం అనే సజీవ సిద్ధాంత వ్యాప్తికి, భారతదేశ ప్రజ విముక్తికి గణనీయమైన సేవలందించారు. తెలంగాణ పోరాటంలో ప్రముఖ పాత్ర వహించిన నాయకులో కామ్రేడ్ మాకినేని ఒకరు. తెంగాణా సాయుధ పోరాటంలో కామ్రేడ్స్ సుందరయ్య, చంద్ర రాజేశ్వరరావు మొదల్కెన ప్రముఖులతో పాటు కీలక పాత్రను పున్నయ్య పోషించారు. తెలంగాణ పోరాట నిర్వహణకు అవసరమైన నిధుల సమీకరణ, ఆయుధాల కోనుగోలు, చేరవేతలో ప్రధాన భాధ్యత బసవ పున్నయ్యదే. సాయుధ పోరాటాన్ని విరమించి విప్లవ మార్గాన్ని చేపట్టటంలో సుందరయ్యతో పాటు బసవ పున్నయ్య సృజనాత్మక పాత్ర నిర్వహించారు. భారతదేశ కమ్యూనిస్టు ఉద్యమంలో అగ్రగణ్యుల్కెన నాయకులో ఒకరుగా ఎదిగారు. రహస్య జీవనం సాగించిన సందర్భం, ప్రభుత్వం దమన కాండకు ఎదురొడ్డి నిలిచి పోరాడిన అనుభవాల సాయంతో భారత దేశంలో విప్లవ సాధనకు అనుసరించాల్సిన వ్యూహం, ఎత్తుగడపై ఉమ్మడి కమ్యూనిస్టు పార్టీలో చర్చను ప్రారంభించిన వారిలో ఒకరిగా, సిపిఎం విప్లవకర వ్యూహ్యాన్ని చేపట్టడంలో కామ్రేడ్ బసవ పున్నయ్య కీలక పాత్రధారి. భారత కమ్యూనిస్టు ఉద్యమంలో సిద్ధాంత పరంగా తీవ్రస్థాయిలో చర్చ సాగిన కాలంలో ఈ అంశంపై అంతర్జాతీయ కమ్యూనిస్టు ఉద్యమ నాయకులతో చర్చ జరిపే బాధ్యతను పార్టీ కేంద్రకమిటీ కామ్రేడ్ మాకినేనికి అప్పగించింది. మాస్కోలో 1957లో జరిగిన ప్రపంచ కమ్యూనిస్టు పార్టీ మహాసభల్లో పాల్గొనేందుకు వెళ్ళిన సి.పి.ఐ. ప్రతినిధి వర్గంలో ఆయన సభ్యులు. నాడు దేశంలోనూ, అంతర్జాతీయంగానూ కమ్యూనిస్టు ఉద్యమం ఎదుర్కొంటున్న సమస్యపై మావోసేటుంగ్ తోనూ, లీషావ్‌చి నాయకత్వంలో వచ్చిన చైనా కమ్యూనిస్టు పార్టీ ప్రతినిధి బృందంతోనూ చర్చజరిపే అవకాశం కామ్రేడ్ బసవ పున్నయ్యకు వచ్చింది. శాస్త్రీయమైన, విప్లవకర మార్క్సిజం లెనినిజం సిద్ధాతం పట్ల ప్రగాఢమైన నిబద్ధతతో కూడిన దేశభక్తి కామ్రేడ్ బసవ పున్నయ్యలో నిండుగా ఉంది. భారత విప్లవ మార్గానికి స్వతంత్ర వ్యూహాలను, ఎత్తుగడలను అన్వేషించి ప్రజలకు విప్లవ మార్గాన్ని సూచించారు. విప్లవ సాధనకు వ్యూహాన్ని రూపొందించేవారు. భారత దేశంలో పీడిత ప్రజల విముక్తి కోసం సైద్ధాంతికంగా, ఆచరణాత్మకంగా గణనీయమైన కృషి చేస్తూనే పార్లమెంటేరియన్ గానూ రాణించారు. రాజ్యసభ సభ్యుడిగా 1952 నుంచి 1966 వరకు 14 ఏళ్లు కొనసాగారు. కామ్రేడ్ మాకినేని బసవ పున్నయ్య రాజకీయ జీవితంలో ఆరేళ్లపాటు అజ్ఞాతవాసం సాగించారు. చైనా భారత్ యుద్ధం సందర్భంగా కాంగ్రెస్ ప్రభుత్వం ఆయన్ను రెండుసార్లు జైల్లో పెట్టింది. ఈ . చైనా భారత దేశాల మధ్య వివాదాన్ని సంప్రదింపులు, చర్చల ద్వారా మాత్రమే పరిష్కరించు కోవాలని, ఘర్షణ ద్వారా కాదని నొక్కి చెప్పారు. సి.పి.ఐ.(ఎం) ఆవిర్భావం నాటి నుంచి చనిపోయే వరకూ పార్టీ పొలిట్‌బ్యూరో సభ్యుగా పనిచేసిన కామ్రేడ్ మాకినేని పూర్వపు సోషలిస్టు దేశాల్లో సంభవించిన మార్పుకు సంబంధించి చేసిన సిద్ధాంత పరమైన సూత్రీకరణల్లో క్రియాశీక పాత్ర నిర్వహించారు. 1990లో సోవియట్ యూనియన్ కుప్పకూలి, సోషలిష్టు సిద్ధాంతం పైనే దాడి కేంద్రీకరించ బడినా సడలని కమ్యునిస్టు విశ్వాసాన్ని నిలిపిన ధీరుడు బసవ పున్నయ్య. సి.పి.ఐ.(ఎం) అధికార పత్రిక పీపుల్స్ డెమోక్రసీ ఎడిటర్‌గా ఆయన 14 ఏళ్లు పనిచేశారు. సి.పి.ఐ.(ఎం) అభివృద్ధికి, దేశంలో కమ్యూనిస్టు ఉద్యమ అభివృద్ధికి వయసుతో నిమిత్తం లేకుండా అవిశ్రాంతంగా కృషిచేశారు. మాకినేని నిరంతరం చదివేవారు, విస్తృతంగా రాసేవారు. కార్యకర్తలు, ఢిల్లీ కార్యాలయం సిబ్బంది సంక్షేమం, వారి సమస్యల పరిష్కారం కోసం పనిచేసేవారు. అందుకే ఆయన్ను అందరూ ఎంతో అభిమానించే వారు. జాతీయ, అంతర్జాతీయ సమస్యలు సైద్ధాంతిక, వ్యక్తిగత సమస్యపై చర్చించేందుకు అయన అందరికీ ఎల్లప్పుడూ అందుబాటులో ఉండేవారు. బసవ పున్నయ్య గొప్ప ఉపన్యాసకులు. సునిశితమైన రచయితగా అనేక సిద్ధాంత పత్రాలను రచించారు. ఆయనలో మార్క్సిస్టు లెనినిస్టు సిద్ధాత పరిజ్ఞానంతో పాటు అంతర్జాతీయత, దేశభక్తి, తెలుగు జాతీయత కలగలిపి ఉండేవి. విప్లవోద్యమం కోసం కామ్రేడ్స్ సుందరయ్య, రాజేశ్వరరావు మున్నగు వారితో సహా, తమ వ్యక్తిగత ఆస్తులను అమ్మి పార్టీకి ఇచ్చినవారిలో కామ్రేడ్ బసవ పున్నయ్య ఒకరు. కామ్రేడ్ బసవ పున్నయ్య ఢిల్లీలోని పార్టీ కేంద్ర కార్యాయంలో పార్టీ పనిలో ఉంటూనే 1992 ఏప్రిల్ 12వతేది సాయత్రం అకస్మాత్తుగా మరణించారు.

**- రామ కిష్టయ్య సంగన భట్ల**




## పదవుల కోసం నాయకులు వస్తున్నారు
# జాగ్రత్త?

**వి.ఆర్.పురం. ఏప్రిల్ 11 (ఆంధ్రపత్రిక):**ఇప్పుడు ఎన్నికల కాలం. నిర్వాసితుల కష్టాలు నాయకుల కళ్ల ముందు కనబడతాయి. మొసలికన్నీరుతో మాట్లాడతారు. మా ప్రభుత్వమే నిర్వాసితుల కష్టాలు తీర్చడానికి కృషి చేస్తుందని గత ప్రభుత్వాలు నిర్వాసిత ప్రజలను అసలు పట్టించు కోలేదని మేమే మా శాయిశక్తుల కృషి చేశామని కానీ సొమ్ములు లేక చేయలేకపోయామని చెప్పుకొస్తున్నారు. నిర్వాసితుల గురించి పసుపు పచ్చ జెండా వారు చేసింది లేదు ఆకుపచ్చ జెండా వారు వేసింది లేదు. ఇక కాషాయం రంగు వారి గురించి మాట్లాడనికి ఏమీ లేదు. మరి ఉచిత పథకాల కోసం సొమ్ములు ఎక్కడ నుంచి తెస్తున్నారు. అప్పు అని చెబుతారు. నిర్వాసితుల పట్ల నిజంగా సానుభూతి ఉంటే అప్పు చేసి పరిహారం ఇవ్వవచ్చుగా? కేంద్ర ప్రభుత్వం ఈ సొమ్మును తిరిగి ఇచ్చేస్తుంది. మరి ఆ విధంగా ఎందుకు చేయటం లేదు. ఈ సొమ్ములు ఒక నియోజక వర్గానికి ఖర్చుపెడితే ఓటింగ్ ఒక నియోజకవర్గంలోనే పడు తుంది. అదే రాష్ట్రవ్యాప్తంగా ఉచిత పథకాలకు ఖర్చు చేస్తే రాష్ట్రవ్యాప్తంగా ఓటింగ్ పెరుగుద్ది. అది అధికార పార్టీ కుండే ఆలోచన అనుకోవచ్చు కానీ ఇక్కడ ఒక విషయం ఆలోచించాలి నిర్వాసితులకు ఇచ్చిన సొమ్ము తిరిగి రాష్ట్రానికి కేంద్ర ప్రభుత్వం జమ చేస్తుంది. కానీ ఆ విధంగా వీళ్ళు ఎందుకు చేయటం లేదు అంటే నిర్వాసితుల పట్ల వారికి కష్టాల పట్ల వీరి చిత్తశుద్ధిని మనం గమనించ వచ్చు.

2022 సంవత్స రంలో వచ్చిన గోదావరి వరదకు వరదతో పాటు రాజకీయ నాయకుల కూడా ముంపు ప్రాంతాలలో ముంచేత్తారు. సానుభూతి కబుర్లు సొల్లు కబుర్లు చెప్పిన నాయకులు ఎంతోమంది ఉన్నారు వాళ్ళు అధికారపక్షం అయినా ప్రతిపక్షమైనా కేంద్రప క్షమైన.ఇక ఆ వరదల్లో స్థానిక ఎంపీ ఒకసారి కనబడి తర్వాత కనబడకుండానే పదవి దిగిపోతు న్నారు. ఇప్పుడు కొత్తగా వచ్చే కేంద్ర ప్రభుత్వం అభ్యర్థి అప్పుడు మాట్లాడి మళ్ళీ ఇప్పుడు ఓట్లకో సం వస్తున్నారు అంటే నాయకులు చిత్తశుద్ధిని ఎంతవరకు మనం గమనించాలి.

ఇక్కడ ప్రతి ఒక్కరూ ప్రజాసేవ ముసుగులో అధికారం కోసం అర్రులు చాచటమే తప్పించి ఎవరికీ కూడా ప్రజల గురించి ప్రజల సంక్షేమం గురించి ప్రజల పట్ల సానుభూతితో వ్యవహరించే వారు ఎవరూ లేరు.? అందరూ కూడా తమకు తోచిన మాయ మాటలు చెప్పి వారి పబ్బం వారు గడుపుకో వడానికే ఇప్పుడు మన మీద ప్రేమ కురిపించ డానికి వస్తున్నారు. కేంద్ర ప్రభుత్వానికి రాజకీయ నాయకులు చేసే అవినీతి పనుల చిట్టా ఉంటుందని ప్రజలు నిర్వాసితులు పడే కష్టాల చిట్టా వీరి దగ్గర ఉండదా? అంటే ప్రజాసేవ ముసుగులో అధికారాన్ని చెలాయించడానికి చూసే నాయకులే తప్ప ప్రజా సంక్షేమం గురించి ఆలోచించే నాయకులు ఒక్కరూ కనబడట్లేదు ఐదేళ్లకొక్కసారి ప్రజలకి అధికారం వస్తుంది ఆ ఒక్కరోజు జాగ్రత్తగా అతను అధికారాన్ని నిలబెట్టుకోకపోతే 5 ఏళ్లు అయ్యో రామా అనుకుంటూ కాలం గడపడమే సరిపోతుంది.

ఈ మధ్యకాలంలో కొందరు నాయకులకు ప్రజాసేవ చేయడానికి పదవుల కోసం పదవులు దొరకట్లేదని ఏడ్చిన వాళ్లు ఆత్మహత్య చేసుకున్న వాళ్లు మీడియా ముందు బోరుబోరునా ఏడ్చిన వారు వున్నారు. నిజంగా ఇదంతా ప్రజాసేవ చేయడం కోసమేనా? ఇంతటి మహానుభావులు మన మధ్య కూడా ఉన్నారా? దేశం మొత్తం రాజకీయ నాయకులతో నిండిపోయింది. మరి అంతగొప్ప మహాత్ములు ప్రజాసేవలో పీజీలు పిహెచ్డి చేసిన మహానుభావులు ఉన్నప్పుడు వీరు ఎవ్వరికి కూడా పద్మశ్రీ పద్మభూ షణ్ పద్మవిభూషణ్ అవార్డులు ఇంత ప్రజాసేవ అంటే పడి చచ్చిపోయే వారికి ఎందుకు ఇవ్వడం లేదు ఆలోచించండి? ఎవరో మొక్కలు నాటిన వాడికి... గో సేవ చేసిన వారికి... అన్నదానం చేసిన వారికి వీళ్ళకి ఇచ్చిన ఈ అవార్డులు మన రాజకీయ నాయకులు ఎందుకు రాలేదు? సరే వీళ్ళందరిని మనం ఏమిచేయలేం? మనకోసం మన బాగుకోసం ఓటు వేసేటప్పుడు 5 వందలకో 5 వేలకో అమ్ముడు పోకుండా ఆలోచించి నిర్ణయం తీసుకోండి. ఎవరు మీకు నచ్చలేదా.. నోటా ఉందిగా.. నొక్కండి.

## చెక్ పోస్ట్ ఎన్నికల పరిశీలకులు ఆకస్మిక తనిఖీ

**- పరిశీలకులు మోహన్ మిశ్రా వెంట కలెక్టర్, ఎస్పీ**



**కోరుకొండ, ఏప్రిల్ 11 (ఆంధ్రపత్రిక):**సార్వత్రిక ఎన్నికల సాధారణ పరిశీలకులు రామ్ మోహన్ మిశ్రా తూర్పు గోదావరి జిల్లా పర్యటనలో భాగంగా రాజానగరం మండలం ఈస్ట్ గొనగూడెం చెక్ పోస్ట్ ను గురువారం ఉదయం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈసందర్భంగా రామ్ మోహన్ మిశ్రా రికార్డులను పరిశీలించి, సూచనలు చెస్తూ, తరచుగా తిరిగే వాహనాలపై నిఘా పెట్టాలని ఆదేశించడం జరిగింది. కలెక్టరు డా కే.మాధవీలత వివరాలు తెలియచేస్తూ, జిల్లా కలెక్టరేట్లో ఏర్పాటు చేసిన జిల్లా స్థాయి కంట్రోల్ రూమ్ ద్వారా వివిధ చెక్ పోస్టలపై నిఘా పెట్టడం జరిగిందని వివరించారు. అదే విధంగా వివిధ వాహనాల రాకపోకలపై గట్టి నిఘా పెట్టడం జరుగుతున్నట్లు తెలిపారు. అటువంటి వాహనాల రాకపోకలు సంబందించి వివరాలు సేకరించడం జరుగుతుందని తెలిపారు. జిల్లాలో కేవలం అంతర రాష్ట్ర చెక్ పోస్టులు మాత్రమే ఉన్నాయని, బయట రాష్ట్రాల నుంచీ ఎటువంటి అనుసంధానం లేదని వివరించడం జరిగింది. చెక్ పోస్ట్ వద్ద నిర్వహిస్తున్న రిజిస్టర్లను పరిశీలించడం జరిగింది. చెక్ పోస్ట్లో వద్ద ఎక్సైజ్, పోలిస్, అటవీ శాఖ, రెవిన్యూ తదితర శాఖల ఉద్యోగులు ఆధ్వర్యంలో విస్తృత తనిఖీలు నిర్వహిస్తున్నట్లు ఆర్డీవో చైత్ర వర్షిణి వివరిచడం, సంభందిత రిజిస్టర్లలో నమోదు చేస్తున్న వాటి వివరాలు అందచేశారు. కలెక్టర్ జిల్లా ఎన్నికల అధికారి డా కే.మాధవీలత, జిల్లా సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ పి. జగదీష్, ఆర్డీవో ఏ.చైత్ర వర్షిణి, డిటీ సునీత, పోలీస్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

### తెలుగుదేశం పార్లమెంట్ కార్యాలయంలో
## జ్యోతిరావు పూలే 197వ జయంతి వేడుకలు



**అనకాపల్లి, ఏప్రిల్ 12 (ఆంధ్రపత్రిక):**జ్యోతిరావు పూలే 197వ జయంతి పురస్కరించుకొని తెలుగుదేశం పార్టీ అనకాపల్లి పార్లమెంటు కార్యాలయంలో తెలుగుదేశం పార్టీ అనకాపల్లి జిల్లా అధ్యక్షులు మాజీ శాసన మండలి సభ్యులు బుద్ధ నాగ జగదీశ్వరరావు ఆధ్వర్యంలో పూలే చిత్రపటానికి పూలమాలవేసి ఘనమైన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా నాగ జగదీష్ మాట్లాడుతూ సామాజిక సంస్కర్త సమాజం లోని అసమానతలు పోగొట్టడానికి అలాగే స్త్రీ పురుషుల మధ్య లింగ వివక్షతను విశేషమైన కృషి చేశారని నాగ జగదీష్ అన్నారు. పట్టణ శాఖ అధ్యక్షులు డాక్టర్ కేకేవిఏ నారాయణరావు మాట్లాడుతూ పూలే బడుగు బలహీన వర్గాల అభ్యున్నతిగాను, బాల బాలికలకు పాఠశాల లలో చదువుకోడానికి పాఠశాలలను ప్రారంభించారని, సామాజిక సేవా కార్యక్రమాల ద్వారా ప్రజల్లో అక్షర చైతన్యాన్ని నింపడానికి విశేషమైన కృషి చేశారని, దానికి ప్రజలు మహాత్మా అని బిరుదుని ఇచ్చారని నారాయణ రావు అన్నారు. ఈ కార్యక్రమంలో కొణతాల వెంకటరావు బొలిశెట్టి శ్రీనివాసరావు కోట్ని రామకృష్ణ బోడి వెంకటరావు కుప్పిలి జగన్ గుడాల సత్యనారాయణ విల్లూరి రమణబాబు సబ్బిశెట్టి శ్రీనివాస్ యాదవ్ కాండ్రేగుల రవీంద్ర బొడ్డేడ భాస్కరరావు విల్లూరి సత్తిబాబు కొణతాల బాబురావు సూరిశెట్టి శివ అప్పారావు కల్లూరి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## ఉదయం 9 లోపే పూలే కార్యక్రమాలు నిర్వహించాలి

**- 93 బీసీ కులాల ఐక్యవేదిక డిమాండ్**

**కాకినాడ, ఏప్రిల్ 11(ఆంధ్రపత్రిక):**దేశవ్యాప్తంగా వెనుకబడిన వర్గాల వారి జీవితాల్లో వెలుగులు నింపిన మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి, వర్ధంతి వేడుకలను ఆరోజున ఉదయం 9 గంటలలోపే నిర్వహించే విధంగా ఆయా జిల్లాలకు చెందిన ఉన్నతాధికారులు సర్క్యులర్లు జారీ చేయాలని 93 బీసీ కులాల ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షుడు మాకిరెడ్డి భాస్కర్ గణేష్ బాబు డిమాండ్ చేశారు. బలహీన వర్గాలు ఎంతగానో ఆరాధించే పూలే జయంతి, వర్ధంతి కార్యక్రమాలకు ప్రజాప్రతినిధులతో పాటు అధికారులు కూడా తమ ఇష్టం వచ్చిన సమయంలో వస్తున్నారని దీనివల్ల తమ నాయకుడి పట్ల గౌరవం లేదనే భావన వస్తోందన్నారు. అలాగే తాము ముందుగా వచ్చి వారి కోసం వేచి చూడాల్సిన పరిస్థితి వస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. అందువల్ల తగు సమయంలోగా వేడుకలు నిర్వహించే విధంగా తక్షణ చర్యలు చేపట్టాలని ఆయన డిమాండ్ చేశారు. కాకినాడలోని గర్ల్స్ పోలిటెక్నిక్ వద్ద ఉన్న పూలే విగ్రహం దగ్గర 198వ జయంతి వేడుకలను 93 బీసీ కులాల ఐక్యవేదిక, బీసీ జేఏసీ ఆధ్వర్యంలో గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ విగ్రహాన్ని కొందరు గుర్తు తెలియని వ్యక్తులు ధ్వంసం చేయగా తాము తిరిగి పున: ప్రారంభించి పాలాభిషేకం నిర్వహించి వేడుకలు నిర్వహిస్తున్నామన్నారు. బీసీలను గుర్తించి వారికి తగు ప్రాధాన్యత కల్పించి చట్టసభల్లో పంపించే విధంగా ఆయా రాజకీయ పక్షాలు చర్యలు చేపట్టాలని లేని పక్షంలో వారికి ఓటు ద్వారా బుద్ధి చెప్తామని భాస్కర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ యునైటెడ్ ఫ్రంట్ రాష్ట్ర అధ్యక్షుడు చొల్లంగి వేణుగోపాల్, బీసీ నాయకులు ఏవిడి మెంటారావు, చొల్లంగి వీరబాబు, మల్లాడి రాజు, ముగ్గుల బాబురావు, ఇసంశెట్టి బాబ్జి, వనమాడి రాజా, ఉమా, సురేష్, కే.రమేష్ కుమార్. సిగంపల్లి భాస్కర్, రాజకుమార్, రామారావు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ పుంతలో ముసలమ్మ వారికి సారే సమర్పణ



**నరసాపురం/మొగల్తూరు,ఏప్రిల్ 11 (ఆంధ్రపత్రిక):**పట్టణంలోని రాయపేటలో వేంచేసియున్న శ్రీ చక్ర సహిత శ్రీ పుంతలో ముసలమ్మ (శీతల మాత) అమ్మవారి జాతర మహోత్సవంలో భాగంగా గురువారం భక్తులు అమ్మవారికి భక్తిశ్రద్ధలతో సారే సమర్పించారు. ముందుగా మంగళ వాయిద్యాలు, కోలాట ప్రదర్శన మధ్య సారెను రాయిపేట వీధుల్లో ఊరేగించారు. అనంతరం అమ్మవారికి చీరలు, కుంకుమ, పసుపు, పువ్వులు, పళ్ళు, మిఠాయిలు సమర్పించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు తమ్మిశెట్టి బాబ్జి, ఉపాధ్యక్షులు పోలిశెట్టి వెంకట తాతారావు, కావలి వెంకటరత్నం నాయుడు, తాడి రామసత్యం, కార్యదర్శి దేవరపు సుబ్బారావు, దవళ వీర వెంకట సత్యనారాయణ, లింగం రాంబాబు, వలవల సూర్య వెంకట రామ హనుమాన్, తాడి రాధాకృష్ణ, దవళ శ్రీనివాసరావు, వేగి నాగేశ్వరరావు, వలవల రవీంద్రనాథ్ ఠాగూర్, దవల పట్టాభి రామారావు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీ మత్స్య నారాయణ స్వామి జయంతి




**నరసాపురం/మొగల్తూరు ఏప్రిల్ 11 (ఆంధ్రపత్రిక):** మొగల్తూరు మండలం మోలపర్రు బీచ్లో ఏంచేసియున్న శ్రీమత్యానారాయణ స్వామి వారి ఆలయం నందు గురువారం స్వామివారికి అభిషేకము ఘనంగా హెూమములు నిర్వహించారు. అనంతరము శ్రీ కమలానంద భారతి స్వామీజీ ఆశీర్వచనము ప్రసంగము జరిపారు. ఈ కార్యక్రమంలో సహప్రాంత శ్రీ జనార్దన్ కోలంగారి పొలయ్య మంతెన రామచంద్ర రాజు ఉమ్మడి మహేష్ అర్జున్ కుమార్, పొన్నమంట సాంబశివరావు, సర్పంచ్ తిరుమని విజయలక్ష్మి తిరుమణి మహాలక్ష్మి మనరావు పాల్గొన్నారు. సుమారు 2 వేల మందికి అన్న ప్రసాదం వితరణ జరిగినది.

### మొగల్తూరులో "చారిటబుల్ ట్రస్ట్"
## ఆధ్వర్యంలో మెగా రక్తదాన శిబిరం



**నరసాపురం/మొగల్తూరు,ఏప్రిల్ 11 (ఆంధ్రపత్రిక):**భారత రాజ్యాంగ నిర్మాత, డాక్టర్ బాబాసాహెబ్ బిఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా ఈనెల 14వ తేదీన ఉచిత మెగా రక్తదాన శిబిరం ఏర్పాటు చేసినట్లు మొగల్తూరు రామకృష్ణ చారిటబుల్ ట్రస్ట్ ఆర్గనైజర్ తణుకుల రామకృష్ణ అన్నారు. గురువారం మొగల్తూరు టిఆర్కె కార్ బజార్ కార్యాలయం నందు ఆయన మా "ఆంధ్ర పత్రిక ప్రతినిధి"తో మాట్లాడారు. గత ఏడాది మెగా రక్తదాన శిబిరం నిర్వహించగా సుమారుగా 30 మంది యువకులు పాల్గొని రక్తం దానం చేశారని అదే తరహాలో ఈ ఏడాది ఏర్పాటు చేసే మెగా రక్తదాన శిబిరంలో సుమారుగా 60 మంది యువకులు పాల్గొంటున్నారని ఆయన తెలిపారు. రామకృష్ణ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా నిరుపేదలకు విశిష్టమైన సేవలు అందించిన సభ్యులకు టిఆర్కె కార్యాలయం నందు ఘనంగా సత్కరించి ఫీల్డ్ మెమొంటో అందజేయునున్నట్లు రామకృష్ణ వెల్లడించారు. అన్ని దానాలలో కన్నా ప్రాణదానం మిన్న అని ప్రాణాలు కాపాడేందుకు అవసరమయ్యే రక్తాన్ని రామకృష్ణ చారిటబుల్ ట్రస్ట్ సభ్యులు సహ కారంతో అందించేందుకు తమ శక్తివంతున లేకుండా ముందుకు సాగుతున్నామని ఆయన తెలిపారు. ఆపదలో ఉన్న వ్యక్తుల రణాలు కాపాడేందుకు అవసరమయ్యే రక్తాన్ని సకాలంలో అందించి ప్రాణాలు కాపాడేందుకు తమ రామకృష్ణ చారిటబుల్ ట్రస్ట్ శక్తి వంచన లేకుండా పనిచేస్తుందని దానికి సభ్యుల నుండి అందిస్తున్న సహకారం మరవలేనిదిగా ఆయన తెలిపారు.

## మహాత్మా జ్యోతిరావు పూలె ఆదర్శనీయుడు

**- దేవ వరప్రసాద్**

**రాజోలు,ఏప్రిల్ 11 (ఆంధ్రపత్రిక):** మహాత్మా జ్యోతిరావు పూలె ఆదర్శనీయుడని టీడీపి, జనసేన, బిజెపిల ఉమ్మడి అభ్యర్థి దేవ వరప్రసాద్ అన్నారు. రాజోలులో ఎన్టీఆర్ విగ్రహం వద్ద తెలుగుదేశం, జనసేన, బిజెపిల ఆధ్వర్యంలో జరిగిన జ్యోతిరావు పూలె 197వ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా దేవ వరప్రసాద్ మాట్లాడుతూ అంటరానితనాన్ని నిర్మూలించి సమసమాజ స్థాపన కొరకు కృషి చేసిన మహా నాయకుడు పూలె అని అన్నారు. స్త్రీ జాతి ఉద్దరణ కోసం కృషి చేసి ప్రతీ స్త్రీ చదువుకోవాలని తన భార్య సావిత్రి బాయ్ పూలెకు విద్యను విద్యను నేర్పి ఆమెను ఉపాధ్యాయురాలుగా మార్చి మహిళలందరిని విద్యావంతులుగా తాయారు చేసిన గొప్ప వ్యక్తి పూలె అని ఆయన బడుగు బలహీన వర్గాలకు ఆరాధ్య దైవం అని దేవ వరప్రసాద్ అన్నారు.

ఈ కార్యక్రమంలో ఎంపీపీ కేతా శ్రీనివాస్, గుండుబోగుల పెద్దకాపు, గుబ్బల శ్రీనివాస్, ముప్పర్తి నాని, పామర్తి రమణ, దిరిశాల బాలాజీ, చాగంటి స్వామి, చెల్లింగి సత్యనారాయణ, చెల్లుబోయిన శ్రీనివాస్, పినిశెట్టి బుజ్జి, గుండాబత్తుల తాతాజీ, బందెల పద్మ, మోకా పార్వతి, మట్టపర్తి లక్ష్మి, దార్ల కుమార లక్ష్మి, అడబాల విజయ్, కాట్న రాజు, రావి మురళీకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

### నంబూరు వారి మెరక శ్రీ కోదండ రామాలయంలో
## ఘనంగా ఆలయ పునర్ధరణ పూజలు



**నరసాపురం/మొగల్తూరు,ఏప్రిల్ 11 (ఆంధ్రపత్రిక):** పశ్చిమ గోదావరి జిల్లా మొగల్తూరు మండలం కేపీ పాలెం నార్త్ గ్రామం నంబూరు వారి మేరకు నందు వేంచేసియున్న శ్రీ కోదండ రామాలయం నందు ఆలయ పునర్ధరణ కార్యక్రమం గురువారం అత్యంత వైభవముగా ప్రారంభించారు.ప్రముఖ సిద్ధాంతి పెద్దింటి అనిల్ కుమార్ ఆచార్యులు ఆధ్వర్యంలో శిష్యులు ఘనంగా నిర్వహించారు. కే.పీ.పాలెం నార్త్ గ్రామానికి చెందిన ప్రముఖ కాంట్రాక్టర్ ముక్కు రత్తయ్య కుమారులు ముక్కు వెంకట జల దుర్గారావు-సీతామహాలక్ష్మి ముక్కు నాగ వెంకట సత్యనారాయణ-గీత నాగలక్ష్మి మరియు ముక్కు రత్తయ్య మనుమలు వల్లి, పవన్, కార్తీక్, దన్విక మరియు కుటుంబ సభ్యులు శ్రీ కోదండ రామాలయంలో శ్రీ సీతారామ ఆంజనేయ లక్ష్మణ స్వామి విగ్రహాలను ఏర్పాటు చేశారు. ఆలయ పునరుద్ధరణ ప్రారంభం కార్యక్రమంలో గురువారం ఉదయం లక్ష్మీ గణపతి హెూమం గ్రామానికి చెందిన ఐదుగురు దంపతులు కూర్చుని ఘనంగా నిర్వహించారు. పునర్ధరణ కార్యక్రమంలో భాగంగా శుక్రవారం ఉదయం ఏడు గంటల 21 నిమిషాలకు విగ్రహ ప్రతిష్ట మహోత్సవం అత్యంత వైభవముగా జరిపేందుకు ఆలయం నిర్వహణ కమిటీ సభ్యులు మరియు గ్రామ పెద్దలు తగిన ఏర్పాట్లు చేశారు. అనంతరం ఆలయ ఆవరణలో భక్తులకు భారీ అన్నసంతర్పణ కార్యక్రమం ఏర్పాటు చేసినట్లు నిర్వాహకులు తెలిపారు.

### టాటా చక్ర గోల్డ్ టీ
## కొనుగోలు ద్వారా బహుమతులు

**విశాఖపట్నం, ఏప్రిల్ 11 (ఆంధ్రపత్రిక):**దక్షిణ భారతదేశంలో రెండవ అతి పెద్ద టీ బ్రాండ్, టాటా చక్ర గోల్డ్ టీ తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, కర్ణాటకలో గత 90 రోజులుగా ఎంతో ఆసక్తిగా నిర్వహిస్తున్న సువర్ణ అవకాశం పోటీ బ్రాండ్ అంబాసిడర్ రష్మిక మందన్న సమక్షంలో ముగించింది. "సువర్ణ అవకాశం" కార్యక్రమం, ఇంగ్లీషులో "గోల్డెన్ ఆపర్చునిటీ"గా అనువదించే ఈ పోటీ, కేవలం టీ వేడుక మాత్రమే కాదుబీ ఇది అద్వితీయమైన క్షణాలు, ఆహ్లాదకరమైన రుచులు, ఊహించని రివార్డ్ల యొక్క సంపూర్ణ సమ్మేళనంగా ఆనందాన్ని అందిస్తుందని టాటా కన్స్యూమర్ ప్రోడక్ట్స్ ప్యాకేజ్డ్ బెవరేజెస్, ఇండియా సౌత్ ఏషియా, టాటా కన్స్యూమర్ ప్రోడక్ట్స్ అధ్యక్షుడు పునీత్ దాస్ తెలిపారు. వినియోగదారులు టాటా చక్ర గోల్డ్ టీ యొక్క ఏదైనా ఆఫర్ ప్యాక్ని కొనుగోలు చేయడం ద్వారా మిస్డ్ కాల్ ఇవ్వడం ద్వారా ప్యాక్లో ఉన్న ప్రత్యేకమైన కోడ్ను చెప్పటం లేదా ప్యాక్లోని క్యూఆర్ కోడ్ను స్కాన్ చేయడం ద్వారా పోటీలో పాల్గొనవచ్చని తెలిపారు. రష్మికతో నిర్వహించిన ఆకర్షణీయమైన మీట్ గ్రీట్ సెషన్తో పాటు, టాటా చక్ర గోల్డ్ టీ 500 మంది అదృష్టవంతులైన విజేతలకు అద్భుతమైన బంగారు నాణెములను కూడా అందించిందని చెప్పారు.

### అన్న సమారాధనతో ముగిసిన శ్రీ గంట్లమ్మ
## అమ్మవారి జాతర



**మొగల్తూరు.ఏప్రిల్ 11 (ఆంధ్రపత్రిక):**పశ్చిమగోదావరి జిల్లా మొగల్తూరు మండలం కాళీపట్నం తూర్పు గ్రామంలో వేంచేసియున్న శ్రీ గంట్లమ్మ అమ్మవారి ఆలయమునందు శ్రీ గంటలమ్మ అమ్మవారి జాతర (33వ వార్షికోత్సవం) మహోత్సవములు ఏప్రిల్ ఆరో తేదీని ప్రారంభమై తొమ్మిదో తేదీ మంగళవారంతో ఘనంగా ముగిశాయి. ముగింపు సందర్భంగా గురువారం రాత్రి కాళీపట్నం శ్రీ గంట్ల అమ్మవారి ఆలయం నందు అన్న సంతర్పణ కార్యక్రమం నిర్వహణ కమిటీ సభ్యులు నిర్వహించారు. కాళీపట్నం పరిసర ప్రాంతాల నుండి సుమారుగా 2000 మంది భక్తులు పాల్గొని అమ్మవారి ప్రసాదములను స్వీకరించారు.

### అన్ని గ్రామాలకు
## విద్యుత్ సరఫరా నిలిపివేత

**ఐ,పోలవరం.ఏప్రిల్ 11 (ఆంధ్రపత్రిక):**ఐ.పోలవరం మండలంలోని అన్ని గ్రామాలకు నిలిపివేస్తున్నట్లు విద్యుత్ అధికారులు ప్రకటనలో తెలిపారు. శుక్రవారం 33/కేవీ లైన్ మరమ్మత్తులు, ట్రీ కటింగ్ మరియు నిమిత్తం మండలంలో ఉన్న అన్ని గ్రామాలకు ఉదయం 07 గంటల నుండి మధ్యాహ్నం 02 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయబడునని అమలాపురం ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ మోకారవికుమార్ ఒక పాటలో తెలిపారు. మండలంలోని విద్యుత్ అంతరాయానికి వినియోగదారులు సహకరించవలసిందిగా ఆయన కోరారు.

### కోరుకొండలో ఘనంగా
## రంజాన్ వేడుకలు



**కోరుకొండ, ఏప్రిల్ 11 (ఆంధ్రపత్రిక):**కోరుకొండ కేంద్రమైన కోరుకొండలో మూతి మస్జీద్ నందు గురువారం రంజాన్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. రంజాన్ మాసం ముగియడంతో రంజాన్ పర్వదినం పురస్కరించుకుని మూతి మసీద్ కమిటీ ఆధ్వర్యంలో స్వీట్లు పంచారు. ఈకార్యక్రమంలో మసీద్ గురువులు సయ్యద్ ఇస్మాయిల్ ఈదుల్-ఫితర్ నమాజ్ ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈకార్యక్రమంలో మోతీ మసీద్ కమిటీ అధ్యక్షులు షేక్ బాషా, జిల్లా వక్ఫ్ బోర్డ్ సభ్యులు షేక్ బిజిలాని, షేక్ ఇబ్రహీం, షేక్ నవీన్, షేక్ సుభాన్ సాహెబ్,ఇర్ఫాన్, సిలార్, మాజీ ఎంపీటీసీ బాషా, సత్తార్ సాహెబ్ తదితర పెద్దలతో పాటు పెద్ద సంఖ్యలో సభ్యులు పాల్గొన్నారు.

## ముంపు నిర్వాసితులకు పూర్తి న్యాయం!

**ఎన్.డి.ఏ కూటమి**



**వి.ఆర్.పురం.ఏప్రిల్ 11 (ఆంధ్రపత్రిక):**వీలీన మండలాల్లో ఉన్న పోలవరం నిర్వాసితులకు వైసీపీ ప్రభుత్వం పూర్తిగా అన్యాయం చేసిందని. రాబోయే ఎన్నికలలో ఎన్. డి.ఏ అభ్యర్థులైన కొత్తపల్లి గీత ఎంపీ - మిరియాల శిరీష దేవి ఎమ్మెల్యే అభ్యర్థులను గెలిపిస్తే పోలవరం బాధితులకు పూర్తి న్యాయం జరిపిస్తామని టీడీప్నీ జె.ఎస్.ప్నీ బీజేపీ నాయకులు ఈరోజు విఆర్ పురంలో మూడు పార్టీల ముఖ్యనాయకులు సమావేశంలో ప్రకటించారు. రాబోయే ఎన్నికలలో పార్టీ గెలుపు కోసం అనుసరించాల్సిన వ్యూహంపై వి ఆర్ పురంలో ఆచంట శ్రీనివాస్ ఇంటి వద్ద జరిగిన మూడు పార్టీల ముఖ్య నాయకుల సమావేశంలో "ముత్యాల రామారావు అధ్యక్షతన జరిగింది. వాలంటీర్లకు చంద్రబాబు నాయుడు అధికారం లో వచ్చిన వెంటనే 10 వేల రూపాయలు ఇస్తామని, వికలాంగులకు 6000 వేల రూపాయలు, వృద్ధులకు 4000 వేల రూపాయలు, బి.సిలకు 50సం "లకే పెన్షన్ ప్రకటించారని .ఎన్.డి.ఏ కూటమి నాయకులు హర్షం ప్రకటించారు. వైసిపి ప్రభుత్వం మళ్లీ గెలిస్తే అనంత బాబు ఎస్టీలతోపాటు ఇతరులను చంపి డోర్ డెలివరీ చేస్తాడని నాయకులు విమర్శించారు. ఎన్.డి.ఏ కూటమి అభ్యర్థులైన ఆడబిడ్డలుకొత్తపల్లి గీత ఎంపీ అభ్యర్థి మరియు రంపచోడవరం నియోజకవర్గ ఎమ్మెల్యే మిరియాల శిరీష దేవి అభ్యర్థులను పార్లమెంట్ ప్రజలు మరియు నియోజకవర్గ ప్రజలందరూ కూడా భారీ మెజార్టీతో గెలిపిస్తారని ఆశిస్తున్నామని వారు ఆశాభావం వ్యక్తం చేశారు. అంతకుడైన అనంతబాబుకి, కండిషన్ బెయిల్ పై ఉన్న వ్యక్తికి పర్మిషన్ ఎలా ఇచ్చారని కూటమి నాయకులు ప్రశ్నిస్తున్నారు. ఎన్.డి.ఏ గెలుపుకు ఎవరు ఆపలేరని భారీ మెజార్టీతో గెలిచి తీరుతామని తెలిపారు. ఈ సమావేశంలో టిడిపి నాయకులు జడ్పీటీసీ వాళ్ళ రంగారెడ్డి, అధ్యక్షులు ఆచంట శ్రీనివాస్, కూనవరం అధ్యక్షులు బరపాటి ప్రకాష్ రావు, కార్యదర్శి బురక కన్నా రావు, రాష్ట్ర తెలుగు యువత ఆర్గనైజింగ్ కార్యదర్శి బొర్రా నరేష్, నియోజక వర్గ వాణిజ్య విభాగ అధ్యక్షులు బీరక సూర్య ప్రకాష్ రావు, జనసేన నాయకులు మూలకాల సాయి క్రిష్ణ,మండల కార్యదర్శి కెచ్చెల పోసి రెడ్డి, యూత్ నాయకులు ముంజాపు సాయి, బీజేపీ నాయకులు పాయం వెంకయ్య, కథుపు రమణ,ముత్యాల రాంబాబు, కారం దరయ్య, కడుపు రాజు తదితరులు పాల్గొన్నారు.

## 33 వార్డులో "వాసుపల్లి"

# ప్రచార జోష్



- టిడిపి, జనసేనలకు ఆరోజే పతనం మొదలైంది...
- వైసిపికి కసితో ప్రజాసేవ చేసే నాయకత్వం ఉంది...
- అందుకే ప్రజలు ఆదరిస్తున్నారు

**విశాఖపట్నం, ఏప్రిల్ 11 (ఆంధ్రపత్రిక):** తెలుగు ఆత్మగౌరవాన్ని తాకట్టు పెట్టి బీజేపీతో జతకట్టిన రోజే టిడిపి జనసేన లకు పతనం మొదలైందని, దక్షిణ నియోజకవర్గం వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి వాసుపల్లి గణేష్ కుమార్ అన్నారు. 33వ వార్డు అల్లిపురం నుండి పలు ప్రాంతాలలో ప్రచార కార్యక్రమం రెండో రోజు జోష్‌గా సాగింది. వెంకటేశ్వర స్వామి మెట్ట, ఎరుకల వీధి, గోవింద్ రోడ్డు, రామ మందిరం రోడ్డు, మూడు గుళ్ళు ఏరియా, బంగారమ్మ మెట్ట, కంఠం వారి వీధి, బంగారం మెట్ట 2, బంగారం మెట్ట 3 డౌన్, అస్సాం గార్డెన్స్ కుమ్మర వీధి, తెలుగు వీధి అల్లిపురం మెయిన్ రోడ్డు వరకు వాసుపల్లి గణేష్ కుమార్ గడపగడపకు వెళ్లి ఓటర్లను అభ్యర్థించారు. పేదల పక్షాన ఉండే వైసిపి ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి విశాఖ ఎంపీ బొత్స ఝాన్సీని, తనని గెలిపించాలని కోరారు. సందర్భంగా ఎమ్మెల్యే వాసుపల్లి మాట్లాడుతూ సెంట్రల్ ఇంటెలిజెన్స్ సర్వే రిపోర్ట్ లో 128 సీట్లు వైసీపీకి వస్తాయని చెప్పారు. ఇంకో 30రోజుల్లో ఇంకా అధికంగా సీట్లు వస్తాయన్నారు. అన్ని కులాలు నేడు జగన్ వెంట ఉన్నారన్నారు. ఎందుకంటే ప్రజల గుండెల్లో ఉండే నేతగా ప్రజల ఆశలు తీరుస్తున్న ఒకే ఒక్క సీఎం జగనన్న అన్నారు. దక్షిణ పరిశీలకులు శ్రీ వాత్సవ్ మాట్లాడుతూ మన విశాఖ నుండి పోటీ చేస్తున్న ఎంపీ అభ్యర్థి బొత్స ఝాన్సీ, ఎమ్మెల్యే అభ్యర్థి వాసుపల్లి గణేష్ కుమార్ గెలిపించి జగన్మోహన్ రెడ్డి మళ్ళీ ముఖ్యమంత్రిని చేసుకోవాలని కోరారు. రంజాన్ పర్వదినాన ఎమ్మెల్యే వాసుపల్లి తో కలిసి వన్ టౌన్ ప్రాంతంలో ముస్లిం నమాజ్ కు వెళ్లడం జరిగిందన్నారు. అల్లా అనుగ్రహంతో అసాధ్యాన్ని సుసాధ్యంచేసే జగన్ నాయకత్వంలో విశాఖలో 7 సీట్లు కైవసం చేసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు వైసిపి నేతలు పచ్చిరపల్లి రాము, రమేష్, మండల అధ్యక్షులు నీలకంఠం, బొడ్డేటి ప్రసాద్, శ్రీ హరి రెడ్డి, బోర శ్రీనివాస్ రెడ్డి, బాను, కొడమంచిలి శీను, బ్రహ్మం వలిసెట్టి, అనురాధ, ప్రసాద్, చంద్రకళ, భారతి, సత్యవతి, శివ, 29వ వెంకట్, పులి రాజు, అల్లి పిల్లి యల్లాజీ తదితరులు పాల్గొన్నారు.

## "పైలా" సమక్షంలో

# టీడీపీలో చేరిన వైసీపీ శ్రేణులు



**క.కోటపాడు,ఏప్రిల్ 11(ఆంధ్రపత్రిక):**టీడీపీ-జనసేన-బీజేపీల మాడుగుల అసెంబ్లీ నియోజకవర్గం ఉమ్మడి అభ్యర్థి పైలా ప్రసాదరావు సమక్షంలో గురువారం మండలంలోని చౌడువాడ గ్రామానికి చెందిన వైసీపీ శ్రేణులు టిడిపిలోకి చేరారు. ఈ విషయాన్ని ప్రసాదరావు ప్రతినిధి తెలిపారు. గ్రామంలో ఎస్.సి. కాలనీ నుంచి పలు కుటుంబాల దళితులు భవిష్యత్ ఉమ్మడి పార్టీల ద్వారా మాత్రమే ఉంటుందన్న విశ్వాసంతో సర్పంచ్ దాడి ఎరుకునాయుడు, టీడీపీ గ్రామకమిటీ అధ్యక్షుడు చల్లపల్లి శ్రీను ఆధ్వర్యంలో చేరారని తెలిపారు. వారిని పైలా ప్రసాదరావు కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానించారు. ఈకార్యక్రమంలో తెలుగుదేశంపార్టీ మండల అధ్యక్షుడు రొంగలి మహేష్, సింగందొరపాలెం సర్పంచ్ ప్రతినిధి వెలగల పైడంనాయుడు, మండల జనసేనపార్టీ నాయకులు ఉగ్గిన త్రినాధ్, ఎన్.రమణ, ఎం.నాగరాజు, ఎం.శివ, కె.మణికంఠ, జిల్లా దళిత నాయకులు దొమ్మేటి బోస్, రాయి రామారావు, బత్తుల సింహాచలం, అనిత, పారుపల్లి సోమేశ్వరరావు, మల్లారపు నాగరత్నం తదితరులు పాల్గొన్నారు.



## ఎన్టీఆర్ బెల్లం మార్కెట్ వర్తకులు కార్మికులతో

# కొణతాల ఆత్మీయ సమావేశం

**అనకాపల్లి, ఏప్రిల్ 12 (ఆంధ్రపత్రిక):**స్థానిక ఎన్టీఆర్ బెల్లం మార్కెట్లో గురువారం బెల్లం వర్తకులు , కొలగార్ల సంఘాలతో తెలుగుదేశం జనసేన బిజెపి కూటమి ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి కొణతాల రామకృష్ణ ,ఎంపీ అభ్యర్థి సీఎం.రమేష్ భేటీ అయ్యారు. ఈ సందర్భంగా కొణతాల రామకృష్ణ మాట్లాడుతూ అనకాపల్లి బెల్లం వ్యాపారంలో ప్రపంచ స్థాయిలో గుర్తింపు కలిగినటువంటి పరిస్థితి నుంచి ఈరోజు మన అనకాపల్లి లోనే బెల్లం అమ్ముకోలేని పరిస్థితికి ఈ ఐదేళ్లలో జగన్మోహన్ రెడ్డి నిర్వీర్యం చేశాడని. మన అనకాపల్లి బెల్లం తిరుపతి వెంకటేశ్వర స్వామి దేవస్థానం కి సప్లయ్ అయ్యేదని అటువంటి దానిని కూడా పూర్తిగా నిర్వీర్యం చేసి చెరుకు పంట పండించి బెల్లం తయారు చేయాలంటేనే భయపడే స్థాయికి జగన్మోహన్ రెడ్డి తీసుకువచ్చాడని అన్నారు. ఒకప్పుడు బెల్లం మార్కెట్లో పనిచేసే కార్మికులంటే ఎంతో గౌరవం ఉండేదని ఈరోజు వ్యాపారాలు లేక బెల్లం మార్కెట్ కే విలువ లేకుండా పోయిందని కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఏ విధంగా బెల్లం మార్కెట్ అభివృద్ధి దిశలో తీసుకెళ్లాలో మరొకసారి వ్యాపారస్తులు అందరితో కూర్చుని చర్చించుకుందాం అని మళ్లీ బెల్లం కార్మికులందరికీ పాత రోజులు వచ్చే విధంగా ముందుకెళ్లేందుకు ప్రణాళిక చేద్దామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా జరగబోయే ఎన్నికలలో కూటమి ఎమ్మెల్యే అభ్యర్థిగా జనసేన గుర్తు గాజు గ్లాస్‌పై వేసి అలాగే ఎంపీ అభ్యర్థిగా కమలం పువ్వు గుర్తుపై వేసి గెలిపించాలని అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో మాజీ శాసనసభ్యులు పీలా గోవింద సత్యనారాయణ, కొణతాల లక్ష్మీనారాయణ (పెదబాబు), ఎస్.ఎల్.జి.టి సన్యాసిరావు, పొలిమేర మని, కోటేశ్వరరావు, పెద్ద ఎత్తున కార్మికులు పాల్గొన్నారు.

# అభివృద్ధి కొనసాగాలంటే వైసిపికి పట్టం కట్టండి



- 46 వార్డు ఎన్నికల ప్రచారంలో కెకె రాజు

**విశాఖపట్నం, ఏప్రిల్ 11 (ఆంధ్రపత్రిక):** అభివృద్ధి కొనసాగాలంటే రానున్న సార్వత్రిక ఎన్నికల్లో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ గెలుపునకు ఫ్యాను గుర్తుపై ఓటు వేసి తన గెలుపుకి సహకరించాలని, వైయ స్సార్ కాంగ్రెస్ పార్టీ విశాఖ ఉత్తర నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి కెకె.రాజు కోరారు. జీవీఎంసీ 46వ వార్డు పరిధి కైలాసపురం జంక్షన్ సూరిబాబు నగర్ తదితర ప్రాంతాల్లో వార్డ్ కార్పొరేటర్ డిప్యూటీ మేయర్ కట్టు మూరి సతీష్‌తో కలిసి గురువారం కెకె రాజు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ హయంలో దీర్ఘకాలిక సమస్య లను గుర్తించి నియోజకవర్గంలో వార్డుల వారీగా పలు అభివృద్ధి పను లు చేపట్టడంతో పాటుగా ఆయా ప్రాంతాల్లో పూర్తిస్థాయిలో మౌలిక వసతులు కల్పించామన్నారు.సంక్షేమ పాలన కొనసాగాలంటే ముఖ్య మంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డిని మళ్లీ ముఖ్యమంత్రిని చేసుకునే బాధ్య త మనందరిపై ఉందన్నారు.ఈ కార్యక్రమంలో కో -ఆప్షన్ మెంబెర్ సేనాపతి అప్పారావు, బి.గోవింద్, కె.చిన్నా, జి.అప్పారావు, ఎన్ కృష్ణ, దూది నర్సింగ్ రావు, కె.ఈశ్వరరావు, కె.లావణ్య ,కె.రామరావు, యస్.రామారావు, ఎన్. వి.రమణ,కె శ్రీను,ఆటో సాయి, బొట్ట రాజు, వెంకటరావు, అన్నపూర్ణ, దేవి, వరలక్ష్మి,విజయలక్ష్మి,సీనియర్ నాయకు లు ఏం.సునీల్, అంబటి శైలేష్ బి.గోవింద్ కార్యకర్తలు పార్టీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

## మహాత్మా జ్యోతిరావు పూలే

# సామాజిక అసమానతలు చేదించిన గొప్ప వ్యక్తి

- జయంతి వేడుకల్లో వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి కేకే రాజు



**విశాఖపట్నం, ఏప్రిల్ 11 (ఆంధ్రపత్రిక):**మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి వేడుకలు విశాఖ ఉత్తర నియోజకవర్గ పార్టీ కార్యాలయంలో విశాఖ ఉత్తర నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి కె.కె రాజు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ముందుగా మహాత్మా జ్యోతిరావు పూలే చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈసందర్భంగా కె.కెరాజు మాట్లాడుతూ, మహాత్మ జ్యోతిరావు పూలే సామాజిక అసమానతలను చేదించిన మహా మనిషి అని కొనియాడారు. ఆ మహనీయుల స్ఫూర్తితో వారి ఆశయాలు కనుగుణంగా మన గౌరవ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీలకు వెనుకబడిన తరగతులకు వారికి అన్ని రకాల పదవులలో, ఉద్యోగాలలో ప్రాధాన్యత కల్పిస్తున్నారని అన్నారు. ఉత్తర నియోజకవర్గం ఎన్నికల పరిశీలకులు చొక్కాకుల వెంకటరావు ,జీవీఎంసీ ఫ్లోర్ లీడర్ ఉత్తర నియోజకవర్గం ఎన్నికల పరిశీలకులు బాణాల శ్రీనివాసరావు,కార్పొరేటర్లు సాడి పద్మారెడ్డి,ఆళ్ళ లీలావతి శ్రీనివాస్, రెయ్యి వెంకటరమణ, జోగి నాయుడు, మరియు వార్డ్ అధ్యక్షులు, డైరెక్టర్లు, సీనియర్ నాయకులు, పార్టీ శ్రేణులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## అమలాపురం నుంచి

# భద్రాచలానికి ప్రత్యేక బస్సులు



**అమలాపురం, ఏప్రిల్ 11 (ఆంధ్రపత్రిక):** ఈనెల 17వ తేదీ శ్రీరామనవమి సందర్భంగా అమలాపురం ఆర్టీసీ డిపో నుంచి ప్రముఖ పుణ్యక్షేత్రమైన భద్రాచలానికి ప్రత్యేక బస్సులు నడుపుతున్నట్లు అమలాపురం ఆర్టిసి డిపో మేనేజర్ సిహెచ్ సత్యనారాయణ మూర్తి తెలిపారు. సీతారామ కళ్యాణం పురస్కరించుకుని 16వ తేదీ ఉదయం 8 గంటల నుండి రాత్రి 7 గంటల వరకు ప్రత్యేక బస్సులు భద్రాచ భద్రాచలంకి నడుపుతున్నట్లు ఆయన చెప్పారు. తిరిగి కళ్యాణం అనంతరం 17వ తేదీ మధ్యాహ్నం 1. 30 నిమిషాల నుండి రాత్రి 7 గంటల వరకు ప్రతి 30 నిమిషాలకు సాధారణ చార్జీలతో ప్రత్యేక బస్సులు నడుపుతు న్నట్లు ఆయన తెలిపారు. వీటికి ఆన్లైన్‌లో అడ్వాన్స్ రిజర్వేషన్ సౌకర్యం కలదని భక్తులు ఈ అవకాశాన్ని ఉపయోగించుకోవాలని డిపో మేనేజర్ సత్యనారాయణ మూర్తి కోరారు.

## జీవీఎంసీ 84 వార్డులో

# గడపగడపకు ప్రచారం



**అనకాపల్లి, ఏప్రిల్ 12 (ఆంధ్రపత్రిక):**జీవీఎంసీ 84వ వార్డు కోట్ని వీధిలో గురువారం ఉదయం తెలుగుదేశం జనసేన బిజెపి ఉమ్మడి అభ్యర్థి కొణతాల రామకృష్ణ, ఉమ్మడి బిజెపి ఎంపీ అభ్యర్థి తనయుడు రిత్విక్ గడపగడపకు ప్రచారంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కొణతాల రామకృష్ణకు ప్రజలు పూల వర్షం కురిపిస్తూ అడుగడుగునా హారతులు ఇస్తూ ఘన స్వాగతం పలికారు. టిడిపి మాజీ ఎమ్మెల్యే గోవింద సత్యనారాయణ మాజీ ఎమ్మెల్సీ బుద్ధ నాగు జగదీష్ బిజెపి నాయకులు పొన్నగంటి అప్పారావు పాల్గొని రామకృష్ణ రిత్విక్‌లతో పాటుగా వచ్చే ఎన్నికలలో కూట మీ ప్రభుత్వం ఏర్పడితే మనకు జరిగే అభివృద్ధి కార్యక్రమాల కోసం ప్రజలకు వచ్చే సంక్షేమ పథకాలు కోసం వివరిస్తూ సూపర్ సిక్స్ పథకాల కరపత్రాలను పంపిణీ చేస్తూ ఎమ్మెల్యే అభ్యర్థి గ్లాస్ గుర్తుపై ఓటు వేయాలని అలాగే ఎంపీ అభ్యర్థిగా కమలం పువ్వు గుర్తుపై ఓటు వేయాలని ఇంటింటి ప్రచారం నిర్వహిస్తూ ఓటర్లను అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో ముందుగా గాంధీ బొమ్మ సెంటర్ వద్ద గల గాంధీ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించి సెంటర్లో ఉన్నటువంటి మోద కొండ అమ్మవారిని దర్శిం చుకొని పూజలు నిర్వహించారు. అనంతరం కోట్ని వీధి కార్యకర్తలు గజమాలతో సత్కరించారు. గడపగడపకు కార్యక్రమంలో కోట్ని రామకృష్ణ, కోట్ని కొండల రావు, తలారి లక్ష్మీప్రసాద్, కోట్ని సూరిబాబు, దొడ్డి నాగు, కోట్ని అయ్యన్న దొర, గేదెల స్వరూప్ పెద్ద ఎత్తున కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు.

# వైపిపిని గెలిపించుకోకపోతే నష్టపోయేది ప్రజలే

వాడ్రపల్లి సర్పంచ్ కాండ్రేగుల నూకరాజు



**మునగపాక, ఏప్రిల్ 11 (ఆంధ్రపత్రిక):** ప్రతి ఇంటికి లక్షలాది రూపాయల మేలు చేకూర్చి ప్రతి రైతు వద్దకు వచ్చి వ్యవసాయ సలహాలు అందజేసి, విత్తనాలు అందజేసి, ధాన్యం కొనుగోలు చేసి ఆదర్శంగా నిలిచిన ఈ ప్రభుత్వాన్ని గెలిపించు కోవాల్సిన బాధ్యత ప్రజల అందరి పైన ఉందని వాడ్రాపల్లి సర్పంచ్ కాండ్రేగుల నూకరాజు అన్నారు. ఇంటింటికి వచ్చి వైద్య సేవలు ఉచితంగా అందించడమే కాకుండా కార్పొరేట్ స్థాయి వైద్యాన్ని పేద ప్రజలకు అందించిన ఘనత ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికే దక్కుతుంద న్నారు. అభివృద్ధి చేయడంలో ఎమ్మెల్యే కన్నబాబురాజు తనదైన స్టైల్‌లో ముందుకు నడిపిస్తున్నారని ఈ ప్రభుత్వాన్ని ఈ ఎమ్మెల్యేని గెలిపించుకోవాల్సిన బాధ్యత ప్రజలందరి పైన ఉందని అన్నారు. మిగతా నాయకుల మాయ మాటలు విని మోసపోతే ప్రజలందరూ నష్టపోతారని ఆయన గుర్తు చేశారు వచ్చే ఎన్నికల్లో ఎమ్మెల్యే ఎంపీ అభ్యర్థులుగా ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి వైసిపి అభ్యర్థులను గెలిపించాలని ఆయన కోరారు. వాడ్రాపల్లిలో గురువారం జరిగిన ఇంటింటి ప్రచారానికి మంచి ఆదరణ లభించింది ప్రతి ఇంటి నుండి మహిళలు స్వచ్ఛందంగా వచ్చి ఈ ప్రచారంలో పాల్గొనడం విశేషం.



## బీసీల అభ్యున్నతే

# టిడిపి లక్ష్యం

టిడిపి ఎంపీ అభ్యర్థి ఎమ్.శ్రీభరత్

**విశాఖపట్నం, ఏప్రిల్ 11 (ఆంధ్రపత్రిక):** బీసీల అభ్యున్నతే టిడిపి లక్ష్యమని, విశాఖ పార్లమెంట్ నియోజకవర్గం టీడీపీ అభ్యర్థి ఎం శ్రీభరత్ పేర్కొన్నారు. మహత్మ జ్యోతీరావు పూలే జయంతి సందర్భంగా ఎస్.కోట నియోజక వర్గంలో గురువారం నిర్వహించిన సభలో ఆయన పాల్గొన్నారు. ముందుగా పూలే చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, మహాత్మా జ్యోతి రావు పూలే ఎంతో కృషి చేశారన్నారు. బలహీన వర్గాలను ఆర్థికంగా, సామాజికంగా, రాజకీయంగా బలవంతుల్ని చేయటమే తెలుగుదేశం లక్ష్యమని ఆయన తెలిపారు. తమ సమస్యలపై బీసీలే డిక్లరేషన్ రూపొందించారని, గ్రామ స్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకూ బలహీన వర్గాల ఇళ్లకు వెళ్లి అభిప్రాయాలు సేకరించి డిక్లరేషన్ రూపొందించిన్నట్లు వివరించారు. క్షేత్ర స్థాయిలో దాదాపు 850 సమావేశాలు నిర్వహించి అభిప్రాయ సేకరణ చేశామన్నారు. పది పాయింట్లతో రూపొందించిన బీసీ డిక్లరేషన్ ద్వారా 50 ఏళ్ల నిండిన బీసీలకు పింఛన్ అందిస్తామని, పింఛన్ మొత్తాన్ని రూ 4 వేలకు పెంచుతామన్నారు. పెళ్లికానుక, చంద్రన్న బీమా మొత్తాన్ని పెంచి ఆ పథకాలను పునరుద్ధరిస్తామని ప్రకటించారు. బీసీల అభివృద్ధి కోసం ఐదేళ్లలో బీసీ సబ్ ప్లాన్ కింద రూ.1.50 లక్షల కోట్లు ఖర్చు చేస్తామన్న హామీతో పాటు స్థానిక సంస్థల్లో బీసీలకు 34 శాతం రిజర్వేషన్లు పునరుద్ధరిస్తామని, చట్టసభల్లో బీసీలకు 33 శాతం రిజర్వేషన్లు కల్పిస్తామని తెలిపారు. ఎస్.కోట నియోజక వర్గం నుంచి పోటీ చేస్తున్న కోళ్ళ లలిత కుమారి మాట్లాడుతూ, నందమూరి తారక రామారావు, చంద్రబాబు నాయుడుల హయాంలో బి.సి.లకు సముచిత స్థానం కల్పించారని, వై.సి.పి. ప్రభుత్వంలో బి.సి.లకు మొండి చెయ్యేమిగిలిందన్నారు. కూటమి అభ్యర్థులను భారీ మెజారిటీతో గెలిపించాల్సిందిగా కోరారు.



## చందు రాకతో

# ఊరంతా వైసీపీ వైపు

- నాగులపల్లిలో రోజురోజుకు పెరుగుతున్న వైసిపికి ఆదరణ

**మునగపాక,మార్చి 11 (ఆంధ్రపత్రిక):**ఎలమంచిలి అసెంబ్లీ నియోజకవర్గంలో వైసిపి అభ్యర్థి యువి.రమణ మూర్తి రాజు కన్నబాబు రాజుకు రోజురోజుకు ఆదరణ పెరుగుతోంది. నాగులపల్లి గ్రామంలో వెనుకబడిన వర్గాల రాష్ట్ర నాయకుడు కాండ్రేగుల చందు, ఎంపీటీసీ మల్ల కాశి సురేష్, వైస్ ఎంపీపీ చిన్నాడ శివ దేవి, సర్పంచ్ జామి చిన్నమ్మలు, సింగర్ రాజు, పిఏసిఎస్ ఉమామహేశ్వరరావు నాయకత్వంలో గ్రామంలోని అన్ని వర్గాల వారిని, కులాల వారీగా కలుపుకొని వైసీపీ వైపు మళ్లించడంలో సఫలీకృతం అవుతున్నారు. గత ఎన్నికల్లోనే నియోజకవర్గంలో నాగులపల్లి గ్రామం వైసిపికి పూర్తి ఆదరణ ఇచ్చి వెన్ను దన్నుగా నిలిచిందని ఈసారి మరింత ఆదరణతో వైసీపీకి ఓటు వేసి గ్రామం అంతా ఐక్యంగా జగన్ ప్రభుత్వానికి అండగా నిలబడాలని నిర్ణయం తీసుకున్నారు. దీంతో గ్రామంలో చేస్తున్న ప్రచారానికి విశేషమైన ఆదరణ లభిస్తుంది. నియోజకవర్గంలోనే అత్యధిక మెజారిటీ ఇచ్చే గ్రామంగా నాగు లాపల్లి నిలబడాలని యువకులు, గ్రామ పెద్దలు సమిష్టి నిర్ణయంతో పని చేస్తున్నారు. గ్రామంలో నాయకులంతా ఐక్యంగా కలిసి పనిచేయడంతో వీరు చేస్తున్న ప్రజా ప్రచారానికి విశేషమైన ఆదరణ లభిస్తుంది. ప్రతి ఇంటిలో కనీసం లక్ష రూపాయలైనా లబ్ధి పొందా మని ఈ ప్రభుత్వాన్ని తిరిగి బలపరచకుండా ఎలా ఉంటామని తిరిగి మహిళలే ప్రశ్నించడం విశేషం. గ్రామంలో రెండు సచివాలయాలు రైతు భరోసా కేంద్రాలు వెల్నెస్ సెంటర్లు గ్రామంలో పూర్తిస్థాయిలో అభివృద్ధి ముదిరాజ్ కాలనీకి వెళ్లే రోడ్డు పనులు పూర్తి దేవాలయం నిర్మాణం పూర్తి వంటి పనులు చేసుకుని గ్రామాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దిన ప్రభుత్వానికి మద్దతివ్వాలని గ్రామంలో నిర్ణయించుకున్నారు.

## ఆనంద్ కుమార్ గెలుపు పశ్చిమ నియోజకవర్గం

# అభివృద్ధికి మలుపు

**విశాఖపట్నం, ఏప్రిల్ 11 (ఆంధ్రపత్రిక):** విశాఖ పశ్చిమ నియోజకవర్గం వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి ఆడారి ఆనంద్ కుమార్ గెలుపు ఆ నియోజకవర్గ అభివృద్ధికి మలుపు అని పిల్ల రమాకుమారి అన్నారు. ఆయనకు మద్దతుగా ఆయన సోదరి ఎలమంచిలి మున్సిపల్ చైర్మన్ పిల్ల రమా కుమారీ గురువారం 61వ వార్డులో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. వార్డ్ కార్పొరేటర్ కొణతాల సుధా, వార్డు అధ్యక్షులు జీవీఎస్ఎన్ రాజు ఆధ్వర్యంలో ప్రకాష్ నగర్‌లో గడపగడపకు వెళ్లి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె ప్రతి ఇంటికి వెళ్లి ఆడారి ఆనంద్ కుమార్కిఒక అవకాశం ఇచ్చి పశ్చిమంలో ఎమ్మెల్యేగా గెలిపించుకోవాలని కోరారు. ఆనంద్ ఎమ్మెల్యేగా గెలిపి స్తే పశ్చిమ నియోజకవర్గం ఆనందమయంగా ఉంటుందని తెలియజేశారు. ప్రతి గడపకి వెళ్లి వారితో మాట్లాడి వారి కష్టాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కరపత్రాలు పంచిపెట్టి జగన్మోహన్ రెడ్డి మరోసారి ముఖ్యమంత్రి కావాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ పరిధిలోని



కార్పొరేటర్లు, వార్డు అధ్యక్షులు, ఇన్చార్జులు, మండల పార్టీ అధ్యక్షులు, జెసిఎస్ కన్వీనర్లు, సచివాలయ కన్వీనర్లు పార్టీ సీనియర్ నాయకులు,ఆర్పీలు, వైఎస్ఆర్సిపి కార్యకర్తలు, వైఎస్ఆర్సిపి కుటుంబ సభ్యులు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. గురువారం 62వ వార్డు యూత్ లీడర్, బూత్ కన్వీనర్ పొలమరశెట్టి సంతోష్ పుట్టినరోజు వేడుకలు మద్రిపాలెం ఉడా లేఔట్‌లోని వైఎస్ఆర్సిపి పార్టీ కార్యాలయంలో ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా వైఎస్ఆర్సిపి పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి ఆడారి ఆనంద్ కుమార్ కేక్ కట్ చేసి ఆయనకు శుభాకాంక్షలు తెలియజేశారు. నిండు నూరేళ్ల అష్టైశ్వర్యాలతో, ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని మీ రాజకీయ జీవితంలో ఉన్నత పదవులు అధిష్టించాలని కోరుకుంటున్నానన్నారు. ఈ కార్యక్రమంలో 60 వార్డు ఇంచార్జ నరేష్, కనకమహాలక్ష్మి ఆలయం బోర్డు మెంబర్ మల్ల ధన లత, వైఎస్ఆర్టియుసి రాష్ట్ర కార్యదర్శి సంతోష్ గారు, బిల్డర్ శీను, పత్నీ రావు, అంగ వర్మ గారు, మనోహర్ భీమ్ జి వైఎస్ఆర్సిపి కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు. ఆనంద్ కుమార్ తోనే పశ్చ ఆడారి ఆనంద్ కుమార్ గారికి మద్దతుగా ఆయన సతీమణి శ్రీమతి మాలతి, ఆయన బావ మోహన్ గురువారం ఉదయం 91వ వార్డులో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ మేరకు జీవీఎంసీ కోఆప్షన్ సభ్యులు బెహర భాస్కరరావు, వైఎస్ఆర్సిపి పశ్చిమ నియోజకవర్గం కో అబ్జర్వర్ పేడాడ రమణ కుమారీ, వార్డ్ అధ్యక్షులు గుని శెట్టి శ్రీనివాసరావు తో కలిసి గడపగడపకు వెళ్లి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె ప్రతి ఇంటికి వెళ్లి ఆడారి ఆనంద్ కుమార్‌కి ఒక అవకాశం ఇచ్చి పశ్చిమంలో ఎమ్మెల్యేగా గెలిపించుకోవాలని కోరారు. ఆనంద్ ఎమ్మెల్యేకి గెలిస్తే పశ్చిమ నియోజకవర్గం ఆనందమయంగా ఉంటుందని తెలియజేశారు. ప్రతి గడపకి వెళ్లి వారితో మాట్లాడి వారి కష్టాలు అడిగి తెలుసుకున్నారు.

ఈ సందర్భంగా కరపత్రాలు పంచిపెట్టి జగన్మోహన్ రెడ్డిని మరల మనం ముఖ్యమంత్రి చేసుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ పరిధిలోని కార్పొరేటర్లు, వార్డు అధ్యక్షులు, ఇన్చార్జులు, మండల పార్టీ అధ్యక్షులు, జెసిఎస్ కన్వీనర్లు, సచివాలయ కన్వీనర్లు పార్టీ సీనియర్ నాయకులు, ఆర్పీలు, వైఎస్ఆర్సిపి కార్యకర్తలు, వైఎస్ఆర్సిపి కుటుంబ సభ్యులు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# వ్యక్తిత్వ వికాసంతో సంతోషకరమైన జీవితం

**- ప్రముఖ వ్యక్తిత్వ వికాస నిపుణులు సత్య నగేష్**



**తిరుమల,ఏప్రిల్ 11, ఆంధ్రపత్రిక :** ప్రతి ఒక్కరూ వ్యక్తిత్వ వికాసంతో సంతోషకరమైన జీవితం గడపవచ్చని ప్రముఖ వ్యక్తిత్వ వికాస నిపుణులు సత్య నగేష్ తెలిపారు. తిరుపతి శ్వేత భవనంలో రెండు రోజులపాటు టీటీడీ ఉద్యోగులకు నిర్వహించనున్న వ్యక్తిత్వ వికాస శిక్షణా కార్యక్రమం గురువారం ప్రారంభమైంది. ఈ సందర్భంగా సత్య నగేష్ మాట్లాడుతూ టీటీడీలో ఉద్యోగ విధులు నిర్వహించే ఉద్యోగులు ఆయా ప్రాంతాల్లో వివిధ సందర్భాల్లో, వివిధ సమయాలలో పని ఒత్తిడికి గురి అవుతుంటారని, ఆ ఒత్తిడిని తగ్గించేందుకు ఈ శిక్షణా కార్యక్రమం ఎంతగానో ఉపయోగపడుతుందని వివరించారు. అనంతరం పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా టీటీడీ ఉద్యోగులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. శ్వేత సంచాలకులు భూమన సుబ్రమణ్యం రెడ్డి మాట్లాడుతూ రాబోయే రోజుల్లో సైబర్ నేరాలు, సోషల్ మీడియా దుష్ప్రచారాలు, వంటి వాటిపై కూడా శిక్షణ కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు చెప్పారు. ముఖ్యంగా అర్చకులు, డ్రైవర్ల ఆరోగ్య సమస్యలపై అధ్యయనం చేసి వారికి అవగాహన కార్యక్రమాలు నిర్వహించ నున్నట్లు తెలిపారు. టీటీడీ ఉద్యోగులకు ఇలాంటి శిక్షణ కార్యక్రమాలు ఎంతగానో ఉపయోగపడు తుందన్నారు. రాబోవు రోజుల్లో మరిన్ని శిక్షణ కార్యక్రమాలు నిర్వహించ నున్నట్లు వివరించారు. ఈ శిక్షణా కార్యక్రమంలో టీటీడీ అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

## పూలే ఆశయాల సాధనే కూటమి ప్రభుత్వ లక్ష్యం



**అనకాపల్లి,ఏప్రిల్ 12 (ఆంధ్రపత్రిక):** సామాజిక సంఘ సంస్కర్త మహాత్మ జ్యోతిరావు పూలే 139వ జయంతి సందర్భంగా అనకాపల్లి పట్టణం, నాలుగు రోడ్ల జంక్షన్‌లో వారి చిత్రపటానికి మాజీ మంత్రి వర్యులు ఉమ్మడి అభ్యర్థి కొణతాల రామకృష్ణ, మాజీ శాసనసభ్యులు నియోజకవర్గ టీడీపీ ఇంఛార్జి పీలా గోవింద సత్యనారాయణ, ఉమ్మడి పార్లమెంటు అభ్యర్థి సీఎం రమేష్ మాజీ ఎమ్మెల్సీ మాధవ్, జిల్లా బీజేపీ అద్యక్షుడు ద్వారపురెడ్డీ జగదీష్ పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సంధర్బంగా వారి ఆశయాల సాధనే కూటమి ప్రభుత్వ లక్ష్యం అని అన్నారు.

## రంజాన్ విందులో పాల్గొన్న టిడిపి నాయకులు



**బంగారుపాళ్యం-ఏప్రిల్ 11(ఆంధ్రపత్రిక):** చిత్తూరు జిల్లా పూతలపట్టు నియోజకవర్గం బంగారుపాళ్యం మండలంలో గురువారం రంజాన్ పండుగను ముస్లింలు ఘనంగా జరుపుకున్నారు.పండుగ సందర్భంగా టిడిపి యువనాకుడు విందు ఏర్పాటు చేశారు.ఈ విందులో నియోజకవర్గంలోని టిడిపి నాయకులు పాల్గొని అరిఫ్ కుటుంబ సభ్యులకు రంజాన్ శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో నియోజక వర్గ కూటమి అభ్యర్థి డాక్టరు మురళీమోహన్,మండల కన్వీనర్ లు ఎన్ పి జయప్రకాష్ నాయుడు, మొరార్జీ యాదవ్,ఎన్ పి జయచంద్ర నాయుడు,బుసా నాగరాజ గౌడ్,బుసా జనార్దన్ గౌడ్,వల్లేరు అమర నాథ్ నాయుడు,మాజీ జెడ్పిటిసి మహేంద్ర,ఎగ్గిడి భాస్కర్,ఎన్ పి ధరణి,కల్లూరుపల్లి వేణు, టి.కె. హరిప్రసాద్,రమేష్, గిరిబాబు,మణి, చిరంజీవి తదితరులు పాల్గొన్నారు.

### బడుగు బలహీన వర్గాల ఆశా జ్యోతి

# మహాత్మా జ్యోతిబాపూలే

**టిడిపి మండల అధ్యక్షుడు మొరార్జీ యాదవ్..**



**యాదమరి,ఏప్రిల్ 11 (ఆంధ్రపత్రిక) :** బడుగు బలహీన వర్గాల మహిళలకు చదువు ఎంతో అవసరమని గుర్తించిన గొప్ప వ్యక్తి మహాత్మా జ్యోతిబా పూలే అని మండల టిడిపి మండల అధ్యక్షుడు మొరార్జీ యాదవ్ తెలిపారు. గురువారం ఉదయం మండల పార్టీ కార్యలయంలో మహాత్మా జ్యోతిబా పూలే 198 వ జయంతి సందర్భంగా మహాత్మా జ్యోతిబా పూలే విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. బడుగు బలహీన వర్గాల మహిళలకు చదువు ఎంతో అవసరమని గుర్తించిన గొప్ప వ్యక్తి మహాత్మా జ్యోతిబా పూలేని తెలిపారు. మహాత్మ జ్యోతి బా పూలే 21 సంవత్సరాల వయసులో అట్టడుగు వర్గాల బాలికల చదువు కోసం 1848 సంవత్సరంలో మొదటి సారిగా బాలికలకు పాఠశాలను ప్రారంభించడం జరిగిందన్నారు. చదువుతో నే మహిళలు ఆర్థికంగాను అన్ని రకాలుగా అభివృద్ధి చెందుతారని,ఆ రోజుల్లో బాలికలకు చదువు నేర్పడానికి ఉపాద్యాయులు దొరకడం చాలా కష్టమయ్యింది.అందువల్ల ముందుగా భార్యకు చదువు నేర్పించారు. సావిత్రిభాయ్‌ని ఉపాధ్యాయురాలుగా నియమించడం జరిగిందన్నారు. ఆయన ఆలోచనల ప్రభావంతో విద్య, వ్యవసాయం, కులవ్యవస్థ, వితంతువులకు చేయూత మహిళల కు విద్య అస్పృశ్యత నివారణ వాటిపై ఎక్కువ ప్రభావం చూపిందన్నారు. దేశం ప్రగతి పథంలో పురోగమిం చాలంటే అన్నింటికంటే ముఖ్యం చదువుని ఒక నిర్ణయించారు. తన కోసం జీవించడం కంటే సమాజం కోసం,దేశం కోసం జీవితాన్ని అంకితం చేసుకోవాలని ఆయన నిర్ణయించుకున్నారు. బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ బడుగు బలహీన వర్గాల అభివృద్ధికి ఆయన చేసిన సేవలను స్ఫూర్తిగా తీసుకొని బడుగు బలహీన వర్గాల ప్రజల అభివృద్ధికి పని చేయడం జరుగుతుందన్నారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రచించిన భారత రాజ్యాంగంలో బీసీలు కూడా సమాన హక్కులు కల్పించిన నాయకుడు జ్యోతిబా పూలేని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి వెంకటేష్ రబ్బీ,నాయకులు హిమగిరి,అమర్నాధ్ నాయుడు, నిత్యా నందం, చిత్రానాయుడు, గోపి గౌడ్,మురుగేష్ యాదవ్,మహబూబ్ బాషా, రాజ మాణిక్యం,పట్టాభి,శ్రీరాములు మందడి,మహేష్ యాదవ్,విజయా రెడ్డి,శివాజి, దాము,మోహన్ తదితరులు పాల్గోన్నారు.

## గొప్ప సంఘసంస్కర్త జ్యోతిరావు పూలే



**చౌడేపల్లి, ఏప్రిల్ 11(ఆంధ్రపత్రిక):** మహాత్మ జ్యోతిరావు పూలే 198వ జయంతి వేడుకలను మండలంలోని న్యాయ సేవా ప్రజా పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించి, పూలే చిత్రపటా నికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా న్యాయ సేవా ప్రజా పరిరక్షణ సమితి జాతీయ ప్రధాన కార్యదర్శి ఉత్తరాది హరిప్రసాద్ మాట్లాడారు. మహాత్మ జ్యోతిరావు పూలే 19వ శతాబ్దంలో గొప్ప సంఘసంస్కర్తలో ఆగ్రా గాన్యుడన్నారు. బీసీ ఎస్సీ ఎస్టీల విద్యకు కృషి చేసిన గొప్పవ్యక్తిని కొనియాడారు. మూడు నమ్మకాలకు వ్యతిరేకంగా బలమైన ఉద్యమం చేసి, జనాభా ప్రతిపాదన ఉద్యోగాలు ఇవ్వాలని బ్రిటిష్ ప్రభుత్వానికి చూయించిన మహనీయుడు పూలేన్నారు. ఈ కార్యక్రమంలో గుండ్లూరు కృష్ణమూర్తి,బస్టాండ్ శేఖర్,వాసు మొబైల్స్ అధినేత వాసు, వి.ఆర్.ఓ కేశవులు, అంబేద్కర్ భవనం అధ్యక్షులు బ్యాంకు రెడ్డెప్ప,కూరపర్తి శ్రీనివా సులు తదితరులు పాల్గొన్నారు.

## భక్తిశ్రద్ధలతో రంజాన్ వేడుకలు



**నందికొట్కూర్, ఏప్రిల్ 11, ఆంధ్ర పత్రిక:** రంజాన్ పండుగ వేడుకలను, ముస్లిం సోదరులు గురువారం ఎంతో భక్తి శ్రద్ధలతో నిర్వహించుకున్నారు, కురాన్ అవతరించిన మాసం రంజాన్ సందర్భంగా, నియమ నిష్టలతో నెలరోజులపాటు కఠిన ఉపవాస దీక్షలు చేపట్టి, రోజా ఉపవాసాలు ముగియడంతో ముస్లింలు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు, మార్గ నిర్దేశం చేసే పవిత్రమైన కురాన్ గంధం గురించి, అందులో పేర్కొన్న మానవులను సన్మార్గంలో నడిపించే, మార్గదర్శకాలు గురించి, ముస్లిం మత పెద్దలు ఈ సందర్భంగా వివరించారు, ప్రార్థన అనంతరం హిందూ ముస్లింలు ఒకరినొకరు అలింగణం చేసుకుంటూ రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు, టిడిపి ఇన్చార్జ్ మాండ్ర శివానందరెడ్డి, టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి జయ సూర్య, మాజీ ఎంపీపీ వీరం ప్రసాదరెడ్డిలు ముస్లిం సోదరులకు రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు, అదేవిధంగా వైయస్సార్ సిపి నాయకులు, మున్సిపల్ చైర్మన్ సుధాకర్ రెడ్డి, ముస్లింలకు శుభాకాంక్షలు తెలిపారు, నందికొట్కూరు నియోజకవర్గంలోని అన్ని గ్రామాలలో రంజాన్ వేడుకలను ముస్లిం సోదరులు ఘనంగా నిర్వహించారు.

## ఘనంగా జ్యోతిరావు పూలే జయంతి వేడుకలు



**పత్తికొండ, ఏప్రిల్ 11, (ఆంధ్ర పత్రిక):** నియోజకవర్గ కేంద్రమైన పత్తికొండలోని స్వగృహంలో ఎమ్మెల్యే శ్రీదేవి గురువారం జ్యోతిరావు పూలే 197వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. జ్యోతిరావు పూలే చిత్రపటానికి. పూలమాలలు, వేసిన అనంతరం ఎంపీపీ. నారాయణదాసు మాట్లాడుతూ మహారాష్ట్ర రాష్ట్రము, సతారా, జిల్లాలో. జన్మించిన జ్యోతిరావు పూలే, సావిత్రిబాయిని చిన్నతనంలోనే వివాహం చేసుకున్నారని తెలిపారు. ఆనాటి సమాజంలో మహిళలు ఎదుర్కొంటున్న అంటరానితనం, వివక్షతను రూపుమాపేందుకు విద్య ద్వారానే సాధ్యమౌతుందిని గమనించారు. దీంతో సావిత్రిబాయి పూలేని చదివించి దేశంలోనే మొట్టమొదటి ప్రధాన ఉపాధ్యాయురాలు గా చేసిన ఘనత జ్యోతిరావు పూలేకే దక్కిందని చెప్పారు. సమాజంలో మహిళలు ఎదుర్కొంటున్న సమస్యలకు విద్య ద్వారానే పరిష్కారం లభిస్తుందని. భావించారని నారాయణదాసు. చెప్పారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ పార్టీ జిల్లా బిసి నాయకులు మాజీ సర్పంచ్ సోమశేఖర్, టి.యం.డి. హుస్సేన్, నాగరాజు, వెంకటేశు, తలారి సంజన్న,తోగర్చేడు రామచంద్రుడు తదితరులు పాల్గొన్నారు.

### మండల వ్యాప్తంగా

## ఘనంగా ఈద్ ఉల్ ఫితర్ వేడుకలు



**యాదమరి,ఏప్రిల్11 (ఆంధ్రపత్రిక):** ముస్లింలు అత్యంత పవిత్రంగా పాటించిన రంజాన్ మాసం ఉపావాస దీక్షలు బుధవారం రాత్రి ఆకాశంలో నెలవంక కనిపించడంతో ముగిశాయి. గురువారం మండల వ్యాప్తంగా ఘనంగా ఈద్ ఉల్ ఫితర్ రంజాన్ వేడుకలు చాంద్ ముబారక్ అంటు ఒకరికొకరు శుభాకాంక్షలు తెలుపుకొని సంబరాలు చేసుకున్నారు. ముస్లింల సాంప్రదాయకం ప్రకారం షవ్వాల్ నెల చాంద్రమానం ప్రకారం వారికి ఖురాన్ లో నూతన సంవత్సరం ప్రారంభం శుభసూచికం,శుభకార్యాలు మొదలు పెట్టడానికి అనువైనదిగా భావిస్తారు.అత్యంత పవిత్రంగా మండు వేసవిలో కఠిన ఉపవాస దీక్షలు అనంతరం రంజాన్ పండుగను మండల వ్యాప్తంగా ఈద్గా ల్లో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించి ఖురాన్‌లో లిఖించిబడిన మానవ సూత్రాలూ మహమ్మద్ ప్రవక్త ఆదేశించిన నియమాలు పాటించి ఒకరి కొకరు సహృదయులుగా ఉండాలని మత పెద్దలు బోధించి రంజాన్ శుభాకాంక్షలు తెలుపుకొన్నారు.

### మాజీ ఐపీఎస్ అధికారి,మాజీ వక్ఫ్ బోర్డ్ చైర్మన్

# ఇలియాజ్ సెట్ మృతి



**హిందూపురం, ఏప్రిల్ 11 (ఆంధ్ర పత్రిక) :** మాజీ ఐపీఎస్ అధికారి,మాజీ వక్ఫ్ బోర్డ్ చైర్మన్ ఇలియాజ్ సెట్ అనారోగ్యంతో మృతి చెందాడు. ఈ సందర్భంగా వైస్సార్సీపీ నాయకులు గుడ్డంపల్లి వేణురెడ్డి వారి స్వగృహం నందు భౌతిక కాయానికి నివాళులర్పించి వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.వేణురెడ్డి వెంట సిద్దిక్ సెట్, లతీఫ్ సెట్, ఫైరోజ్, అబ్దుల్ సలాం, కౌన్సి లర్లు ఆసిఫ్, పార్వతి నాగరాజు, నాయకులు నక్కల పల్లి శ్రీరామ్ రెడ్డి, మార్కెట్ చాంద్ బాషా, తదితర వైఎస్ఆర్సిపి నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

## బీజేపీ పార్టీ ఆధ్వర్యంలో

## సంఘ సంస్కర్త శ్రీ జ్యోతిరావు పూలే జయంతి



**హిందూపురం, ఏప్రిల్ 11 (ఆంధ్ర పత్రిక) :** భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో సంఘ సంస్కర్త శ్రీ జ్యోతిరావు పూలే జయంతి సందర్భంగా పట్టణంలోని సూగురు సర్కిల్ లో జ్యోతిరావు పూలే విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ అంటరానితనం, కులవ్యవస్థ నిర్మూలనతో పాటు మహిళోద్ధరణకు కృషి చేసిన వ్యక్తి జ్యోతిరావు పూలేనని తెలియజేశారు. 1873 సెప్టెంబరు 24న ఫులే తన అనుచరులతో కలిసి, దిగువ కులాల ప్రజలకు సమాన హక్కులను పొందటానికి సత్యశోధక్ సమాజ్ (సొసైటీ ఆఫ్ సీకర్స్ ఆఫ్ ట్రూత్) ను ఏర్పాటు చేశారన్నారు. అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం పనిచేసిన ఈ సంఘంలో అన్ని మతాలు, కులాల ప్రజలు కూడా చేరవచ్చు. లాగ్రేంజ్‌లోని సామాజిక సంస్కరణ ఉద్యమంలో ఫులే ఒక ముఖ్యమైన వ్యక్తిగా పరిగణించబడ్డారు అన్నారు. అతను, అతని భార్య సావిత్రిబాయి ఫులే భారతదేశంలో మహిళా విద్యకు మార్గదర్శకులన్నారు. అతను మహిళలకు, తక్కువ కుల ప్రజలకు విద్యను అందించే ప్రయత్నాలకు ప్రసిద్ధి చెందాడన్నారు. ఫులే బాలికల కోసం మొదటి పాఠశాలను 1848లో పూణేలో ప్రారంభించారన్నారు. అతను వితంతువుల కోసం ఒక గృహాన్ని కూడా స్థాపించారు. భారతదేశ బాలికల కోసం ఒక పాఠశాల ప్రారంభించిన మొట్టమొదటి స్థానిక భారతీయులలో ఈ జంట ఉన్నారు అన్నారు. విద్య యొక్క విశ్వీకరణను సమర్థించిన మొదటి సంస్కర్త కూడా ఆయనే అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అసెంబ్లీ కన్వీనర్ ఆదర్శ కుమార్, స్టేట్ కౌన్సిల్ సభ్యులు టి కే బాబు, జిల్లా కార్యదర్శి తిరుమలేష్, విశ్వకర్మ యోజన జిల్లా కో కన్వీనర్ బద్రి, కిషన్ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు కృష్ణప్ప, ఓబీసీ మోర్చా జిల్లా కార్యదర్శి శ్రీనివాసులు, యువ మోర్చా నాయకులు ఉదయ్, మణికంత, నాయకులు గోవిందు, శేఖర్, మోహన్ తదితరులు పాల్గొన్నారు.

# వింటే నవ్విపోతారు...

**అన్ని స్కూల్స్‌కి ప్రభుత్వ గుర్తింపు ఉన్నాయట...**

**స.హ.చట్టానికీ తూట్లు పొడుస్తున్న విద్యాశాఖ అధికారులు...**

**అడిగిన సమాచారానికి అడ్డగోలు సమాధానాలు..**

**మామూళ్ల మత్తులో విద్యాశాఖ అధికారులు...**

**ఆన్‌లైన్‌ల్లో దరఖాస్తులు... ఆఫ్‌లైన్‌ల్లో మామూళ్లు...**




**రాజమహేంద్రవరం, ఏప్రిల్ 11 (ఆంధ్రపత్రిక):** విద్యాశాఖ అధికారులు తీరు చూస్తుంటే ....వింటే నవ్విపోతారు. అనే సామెత గుర్తుకొస్తుంది....నగరంలోనూ, నగరం చుట్టుప్రక్కల గ్రామాల్లోనూ నిబంధనలకు విరుద్ధంగా, కనీసం ప్రభుత్వ గుర్తింపు లేకుండా అనేక ప్రయివేట్ స్కూల్స్ యధేచ్ఛగా కొనసాగు తున్నాయనేది జగమెరిగిన సత్యం. అయితే ఇదే విషయాన్ని విద్యాశాఖ అధికారులను సమాచార హక్కుచట్టంలో ప్రశ్నిస్తే మాత్రం పొంతన లేని సమాధానాలు ఇస్తారు. రాజమండ్రి రూరల్, అర్బన్ ప్రాంతాల్లో అన్ని స్కూల్స్‌కి ప్రభుత్వ అనుమతులు (గుర్తింపు) ఉన్నాయని, అస్సలు, ఒకటంటే ఒక్కటి కూడా ప్రభుత్వ గుర్తింపు లేకుండా నడవడం లేదంటూ సమాధానం ఇస్తున్నారు. అయితే ఈ అడ్డగోలు సమాధానాలు మాత్రం ప్రయివేట్ స్కూల్స్ యాజయాన్యం మెప్పుకోసమే నంటూ పలు ఆరోపణలు వినిపిస్తున్నాయి. సమాచార హక్కుచట్టంలో ని ప్రశ్నలకు సరైన సమాధానలు, సరైన సమయానికి ఇవ్వాలని, అరకొర సమాధానాలు కాకుండా పూర్తి సమాచారంతో తప్పుడు సమాచారం లేకుండా సమాధానాలు ఇవ్వాల్సి ఉంది. ఎందుకంటే సమాచార హక్కు చట్టం అంటేనే చట్టానికి లోబడిందనే అర్థం...అలాంటి సహ చట్టానికే విద్యాశాఖ అధికారులు తూట్లు పొడుస్తున్నారనే ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయి. సహ చట్టం దరఖాస్తుదారుని అడిగిన ప్రశ్నలకు సకాలంలో సరైన సమాధానాలు ఇవ్వకపోతే ఆపై అప్పీలు, రివిజన్ పిటీషన్ల వేయడం, తరువాత సహ చట్టం కమీషనర్ ఎదుట హాజరవడం, ఆపై అధికారులు శ్రీముఖాలు అందుకోవడం వంటి అనేక సంఘటనలు మనం చూస్తూనే ఉన్నాం...అయితే విద్యాశాఖ అధికారులకు పంపించిన సహ చట్టం దరఖాస్తుపై అధికారులు ఇచ్చిన సమాధానం వింటే అవాక్కవక మానరు.దీనికి ఒక ఉదాహరణే అద్దంపడుతుంది. అదేంటంటే..గత నెల 14వ తేదీన 10 ప్రశ్నలతో సమాచార హక్కుచట్టంపై విద్యాశాఖకు ఒక దరఖాస్తు పంపించాడు. అయితే వీటిలో ఒక ప్రశ్న ఏంటంటే....రాజమండ్రి డివిజన్ పరిధిలో ప్రభుత్వ అనుమతి లేని ప్రయివేట్, కార్పొరేట్ విద్యా సంస్థలు ఎన్ని ఉన్నాయి అనే ప్రశ్నకు విద్యాశాఖ అధికారులు ఇచ్చిన సమాధానం ఏంటంటే రాజమండ్రి డివిజన్ పరిధిలో ప్రభుత్వ అనుమతి లేని స్కూళ్లు ఏమియును లేవనే సమాధానంగా ఇచ్చారు. అలాగే మరొక ప్రశ్నగా... రాజమండ్రి డివిజన్ పరిధిలో ఒక అడ్రస్‌లో అనుమతులు తీసుకుని వేరొక అడ్రస్‌లో నిర్వహించే విద్యా సంస్థలు ఉన్నాయనే ప్రశ్నకు సమాధానంగా ఏమీ లేవని ఇచ్చారు. అలాగే రాజమండ్రి డివిజన్ పరిధిలో సిబిఎస్ఈ, ఐసిఎస్ఈ విద్యాసంస్థలు ఎన్ని ఉన్నాయి. అనే ప్రశ్నకు కూడా సమాధానంగా సిబిఎస్ఈ, ఐసిఎస్ఈ విద్యా సంస్థలు మా పరిధిలోవి కావని చెప్పడం కూడా విడ్డూరంగా ఉండటమే కాకుండా విద్యాశాఖ అధికారులు ఉదాశీనతకు అద్దంపడుతుంది. ఒక క్రీడా మైదానాలు ఎన్ని విద్యా సంస్థలకు ఉన్నాయనే ప్రశ్నకు సమాధానం ఇస్తూ నిబంధనలు ప్రకారం క్రీడామైదానాలు ఉన్నాయని, అయితే వివరాలు నిర్ధిష్టంగా తెలియజేసినచో సమాచారం తెలియజేస్తామని సమాధానం ఇవ్వడంపైనా విద్యా శాఖ అధికారులు ప్రయివేట్ యాజమాన్యానికి ఏ స్థాయిలో కొమ్ముకాస్తున్నారో స్పష్టమౌతుంది. అలాగే రాజమండ్రి డివిజన్ పరిధిలో ప్రయివేట్, కార్పొరేట్ విద్యా సంస్థలు ఎంత మొత్తంలో ఫీజులు వసూళ్లు చేయాల్సి ఉంది. ఎంత సొమ్ము వసూళ్లు చేస్తున్నారు అనే ప్రశ్నకు సమాధానం ఇస్తూ ఆంధ్రప్రదేశ్ ఫీజు రెగ్యులేటరీ మానిటరింగ్ కమిటీ నిర్ణయిస్తారంటూ సమాధానం ఇచ్చి చేతులు దులుపుకున్నారు కాని ఎంత వసూళ్లు చేయాల్సి ఉంది అనే ప్రశ్నకు సమాధానం ఇవ్వకుండానే దాటవేశారంటే విద్యాశాఖ అధికారులు వ్యవహారశైలి ఏ స్థాయిలో ఉందో తేటతెల్లమవుతుంది. విద్యాశాఖ అధికారులు అడ్డగోలుగా వ్యవహారం, ప్రయివేట్ యాజామాన్యం ఇచ్చే మామూళ్ళ మత్తులో విద్యాశాఖ అధికారులు ఎలా జోగుతున్నారో వీటిని బట్టి అర్థం అవుతుంది. దీనిపై సమాచర హక్కుచట్టం యాక్టవిస్ట్ అప్పీల్‌కి, రివిజన్‌కి వెళితే అధికారులు ఏ విధమైన సమాధానాలు ఇస్తారో వేచిచూడాల్సి ఉంది. సమాచార హక్కు చట్టంలో విద్యాశాఖ అధికారులను ఏదైనా ప్రశ్న అడిగితే మాత్రం సమాచార హక్కు చట్టానికి విద్యాశాఖ అధికారులు తూట్లు పొడుస్తున్నారు. సహ, చట్టంలో అడిన ప్రశ్నలకు సమాధానం ఇవాల్సింది పోయి, అడిగిన ప్రశ్ననే సమాధానంగా తిరిగి చెబుతున్నారంటే అధికారుల నిర్లక్ష్యవైఖరి, ఉదాశీనత ఏ స్థాయిలో ఉందో స్పష్టమౌతుంది. ప్రభ్వుత శాఖల్లో అన్ని శాఖల కన్నా విభిన్నమైనది విద్యాశాఖ. ఎందుకంటే ఏ విషయాన్నైనా క్షుణ్ణంగా పరిశీలించి, అవగాహన చేసుకుని సమాధానం చెప్పడం విద్యాశాఖకు ఉన్న ప్రత్యేకమైన లక్షణం అయితే అదే విద్యాశాఖలో కొందరు అధికారులు మాత్రం సహ చట్టంపై నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. దీనికి నిదర్శనంగా నిలుస్తుంది తూర్పు గోదావరి జిల్లాలోని డిప్యూటీ ఎడ్యుకేషన్‌ల్ అధికారి ( డివైఈవో...ఉప విద్యాశాఖాధికారి) వైఖరి. ప్రయివేట్, కార్పొరేట్ విద్యా సంస్థల్లో ఫీజులు నియంత్రంచేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఫీజు రెగ్యులేటింగ్ మరియు మోనటరింగ్ కమీషన్ (ఫీజు రెగ్యులేటింగ్ కమిటీ) నిర్ధారించిన ఫీజుల వివరాలను సహ,చట్టంలో ఒక ప్రశ్నగా అడగ్గా, ఏదైదే ప్రశ్నించామో అదే సమాధానంగా ఇచ్చారంటే విద్యాశాఖ అధికారులు ప్రయివేట్, కార్పొరేట్ విద్యా సంస్థల యాజమాన్యాలకు ఎంత సహకరిస్తున్నారో అనేది తేటతెల్లమవుతుంది. ఫీజు మోనటరింగ్ కమిటీ నిర్ధారించిన ఫీజులు బహిర్గతమైతే కార్పొరేట్ విద్యా సంస్థలు యాజమాన్యం అసలు భాగోతం బయటపడుతుందనే ఉద్ధేశ్యంతో సహచట్టంలో అడిగిన ప్రశ్నలకు అధికారులు దాటవేసే ప్రయత్నం చేస్తున్నారంటే సహచట్టంపై అధికారులు ఎలా తూట్లు పొడుస్తున్నారో స్పష్టమౌతుంది.ప్రతీ అధికార యంత్రాంగంలో పారదర్శకత, జబాబుదారీతనం తీసుకురావడం కోసం అధికార యంత్రాంగాల అదుపులో ఉన్న సమాచారాన్ని ప్రజలకు అందుబాటులోకి తెచ్చేందుకు పౌరులకున్న సమాచార హక్కును చట్టబద్ధత చేయడం కోసం ఇటు కేంద్ర సమాచార కమీషన్‌ను, అటు రాష్ట్ర సమాచార కమీషనర్లకు ఆదేశాలిచ్చేందుకు సమాచార హక్కు చట్టం, 2005వ సంవత్సరం మే 11న లోక్‌సభలో ఆమోదించిన విషయం విదితమే. ఈ చట్టంలో నిబంధనలకు లోబడి పౌరులందరికీ సమాచారాన్ని పొందే హక్కు ఉంటుంది. అందుకే ప్రతీ అధికార యంత్రాంగం కూడా ఈ చట్టం ప్రకారం సమాచార హక్కు అమలయ్యేందుకు వీలైన నిర్ణీత రీతిలో తమ దగ్గరున్న అన్ని రికార్డులను అడిగిన వారికి అందజేయాల్సి ఉంటుంఇ. అయితే అధికారులు మాత్రం సమాధానం ఇచ్చేందుకు ఉదాశీన వైఖరి అవలండిస్తున్నారు. దీనిలో భాగంగానే సహచట్టంలో అడిగిన ప్రశ్నలకు ఏదో విధంగా సమాధానం ఇచ్చేసి చేతులు దులిపేసుకుందామనే భావనలో కొందరు అధికారులు వ్యవహరిస్తున్నారు.

అందుకే సహచట్టంలో స్పష్టంగా అడిగిన ఫీజు రెగ్యుకేటింగ్ కమిటీ నిర్ధారించిన ఫీజుల వివరాల గురించి అడిగితే సమాధానం ఇవ్వకుండా దాటవేసే ప్రయత్నం చేస్తూ తూర్పు గోదావరి జిల్లాలోని ఉపవిద్యాశాఖాధిరి అయిన పౌర సమాచార అధికారి అయిన ఈవివి.ఎన్.ఎస్ఎస్.బి.ఎల్.నారాయణ ఇచ్చిన సమాధానం చూస్తే ఎవరైనా నోరెళ్ళబెట్టాల్సిందే... అడిగిన ప్రశ్ననే సమాధానంగా రాస్తూ సహచట్టం సమాధానంగా ఇచ్చారు.

ఇదే అంశంపై సదరు డివైఈవో నారాయణను వివరణ కోరగా నీళ్లు నమిలారు. దీన్ని బట్టి సహచట్టానికి అధికారులు ఏస్థాయిలో తూట్లు పొడుస్తున్నారో స్పష్టమౌతుంది.

### ఆన్‌లైన్‌ల్లో దరఖాస్తులు....ఆఫ్‌లైన్లో మామూళ్లు:

ఇక నగరంలోనూ, రూరల్లోనూ ప్రభుత్వ నిబంధనలు పాటించకుండా, పూర్తిస్థాయి రికగ్నైజేషన్‌ల్లు లేకుండా కొనసాగుతున్నా స్కూల్స్‌కి ఇక నుండి అడ్డుకట్ట పడే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఇప్పటివరకూ ఎటువంటి మౌలిక వసతులు లేకపోయినా విద్యాశాఖ అధికారులు మామూళ్ళ మత్తులో అనుమతులు జారీచేసేవారు. అయితే ఇక నుండి అన్నీ ఆన్‌లైన్లోనే దరఖాస్తు చేయాల్సి ఉంది. విద్యాశాఖ అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించిన తరువాత ఆయా విద్యాసంస్థల ఫొటోలతో అనుమతులు కోసం దరఖాస్తులు పంపించాల్సి ఉంది. అయితే ఇలాంటి సమయంలో విద్యాశాఖ అధికారులు ఎలా వ్యవహరిస్తారో స్పష్టమౌతుంది. విద్యా సంస్థలకు మౌలిక వసతులు లేకపోయినా, క్రీడామైదానాలు లేకపోయినా, ఫైర్ లైసెన్సు లేకపోయినా ఇప్పటివరకూ ఏదో వంకతో అనుమతులు ఇచ్చేసేవారు. అయితే ఆన్‌లైన్ విధానం వచ్చిన తరువాత అధికారులు ఎలా వ్యవహరిస్తారో వేచిచూడాల్సి ఉంది. గతంలో మాదిరిగానే మామూళ్ల మత్తులో అనుమతులు జారీచేస్తారా, లేక ఆన్‌లైన్ ఉన్నా నిబంధనలు అతిక్రమిస్తారా అనేది కూడా వేచిచూడాల్సిందే.... రాజమండ్రి డివిజన్ పరిధిలోనే కాకుండా తూర్పు గోదావరి జిల్లా స్థాయిలో అనేక స్కూళ్లు నిబంధనలకు విరుద్ధంగానే కొనసాగుతున్నాయి. ఈవిషయం విద్యాశాఖ అధికారులు కూడా తెలిసిన విషయమే. అయి తే వార్షికంగా ఒక్కొ స్కూల్‌కి కొంత మొత్తంలో మామూళ్లు ఇస్తుండటంతో విద్యాశాఖ అధికారులు కూడా చూసిచూడనీట్లు వ్యవహరించారు. ఇప్పటివరకూ రికగ్నైజేషన్ కావాలటే పెద్ద స్కూల్ అయితే లక్ష రూపా యలు, మధ్యస్థంగా ఉంటే 50వేలు, చిన్న స్కూల్ అయితే 25వేల రూపాయలు వసూళ్లు చేసేవారనే ఆరోపణలు ఉన్నాయి. డిఈవో కార్యాలయంలో ఒక గుమ్మస్తా ద్వారా వసూళ్లు చేస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయి. వసూళ్లు చేసిన మొత్తాన్ని కార్యాలయంలో కొందరికీ వాటాలు కూడా వెళుతున్నాయనే ఆరోపణలు ఉన్నాయి.

# ఎన్ డి ఏ కూటమి ఆత్మీయ సమ్మేళన సమావేశం



**అరకులోయ,ఏప్రిల్ 11 (ఆంధ్రపత్రిక):** ఎన్డీఏ కూటమి ఆత్మీయ సమ్మేళన సమావేశం గురువారం పద్మాపురం లో గల ఓ ప్రైవేటు అతిథి గృహం ఉషోదయ లాడ్జిలో జరిగింది. ఈ ఆత్మీయ సమ్మేళన సమావేశంలో బిజెపి అరకులోయ అసెంబ్లీ పరిశీలకులు శ్రీనివాస్, తెలుగుదేశం పార్టీ అరకు పార్లమెంట్ ఇన్చార్జి కిడారి శ్రావణ్ కుమార్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ముఖ్యఅతిథిగా ఎన్డీఏ కూటమి ఆత్మీయ సమ్మేళన సమావేశాన్ని ఉద్దేశించి బిజెపి అరకులోయ అసెంబ్లీ పరిశీలకులు శ్రీనివాస్ మాట్లాడుతూ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాక్షస పాలనను నుండి కాపాడాలని ఉద్దేశంతో బిజెపి తెలుగుదేశం జనసేన పార్టీ పొత్తు కుదుర్చుకొని జరగబోయే ఎన్నికల్లో భారీ మెజారిటీతో గెలిచి ఎన్డీఏ కూటమి సుస్థిరత పాలన అందించడానికి బిజెపి తెలుగుదేశం జనసేన పార్టీ ఉమ్మడిగా పోటీ చేయడానికి నిర్ణయించడం జరిగిందన్నారు. మాజీ మంత్రి కిడారి శ్రావణ్ కుమార్ మాట్లాడుతూ సూపర్ సిక్స్ పథకాలతో బడుగు బలహీన వర్గాలకు సంక్షేమ పథకాలు అందించాలని సంకల్పముతో ఎన్డీఏ కూటమిని ఏర్పాటు అయి న్నట్లు ఆయన పిలుపునిచ్చారు. అంతేకాకుండా ఎన్డీఏ బిజెపి భాగస్వామి కూటమి అరకులోయ అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలోని ఆరు మండలాలకు చెందిన యూనిట్ క్లస్టర్ బూత్ లెవెల్ కమిటీలను ఏర్పాటు చేసుకొని సాగినట్లయితే అరకులోయ అసెంబ్లీ ఎన్డీఏ కూటమి బలపరిచిన అభ్యర్థి పాంగిరాజారావు కు కమలం గుర్తుపై ఓటు వేసే విధంగా ప్రజలకుఅవగాహన చేయవలసిన అవసరం ఉందని శ్రావణ్ కుమార్ అన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం రాజధాని ఏదని చెప్పలేని దుస్థితి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఐదు సంవత్సరాలు కాలయాపన చేసిందన్నారు. అరకులోయ అసెంబ్లీ ఎన్ డి ఏ భాగస్వామ్య కూటమి అభ్యర్థి పాంగి. రాజారావుమాట్లాడుతూ కేంద్రంలో ఎన్డీఏ బిజెపి ప్రభుత్వం, రాష్ట్రంలో ఎన్డీఏ భాగస్వామి కూటమి జరగబోయే ఎన్నికల్లో భారీ మెజారిటీతో గెలుస్తుందన్న ధీమను పాంగి.రాజరావు వెలిబుచ్చారు. అంతేకాకుండా ఉపాధ్యాయుడుగా పని చేస్తూ ప్రజా సేవ చేయాలని సంకల్పముతో ఉద్యోగానికి రాజీనామా చేసి రాజకీయాల్లోకి వచ్చానన్నారు. అయితే జరగబోయే సార్వత్రిక ఎన్నికల్లో అరకులోయ అసెంబ్లీ ఎన్డీఏ కూటమి అభ్యర్థిగా ఎంపిక చేసిన బిజెపి పార్టీ అధిష్ఠానానికి అలాగే తెలుగుదేశం పార్టీ జాతీయ నాయకత్వానికి కృతజ్ఞుతుడు గాఉంటానని పాంగి రాజారావు పేర్కొన్నారు. అలాగే 76 సంవత్సరాల స్వతంత్ర భారతదేశచరిత్రలో ఎన్నడు లేని విధంగా ఆంధ్రప్రదేశ్ అల్లూరి సీతారామరాజు జిల్లా ఆదివాసి ప్రాంతమైన అందాల అరకులోయ ఎన్ డి ఏ భాగసత్వామ్య కూటమి భారీ మెజారిటీతో గెలిచి కేంద్ర బిజెపి నాయకత్వానికి ఎన్డీఏ కూటమికి కానుకగా ఇవ్వడానికి సైనికుల పనిచేయాలని కార్యకర్తలకుపాంగి రాజారావు కోరారు. ఈ సమావేశంలో తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు ఎంపీటీసీలు, సర్పంచులతోపాటుబిజెపి పార్టీకి చెందిన అధ్యక్షులు ఎంపీటీసీలు సర్పంచులు మరియు జనసేన పార్టీనాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## శరవేగంగా జరుగుతున్న వెంప పెద్దగరువు రహదారి మరమత్తు పనులు



**నరసాపురం/మొగల్తూరు ఏప్రిల్ 11 (ఆంధ్రపత్రిక):** పశ్చిమగోదావరి జిల్లా నరసాపురం నియోజకవర్గం మొగల్తూరు మండలం కొత్తపాలెం, వెంప-భీమవరం మండలం పెద్దగరువు గ్రామాల మధ్య ఆర్ అండ్ బి రహదారి రిపేరు నిర్మాణ పనులు శరవేగముగా జరుగుతున్నాయి. సుమారుగా రూ 8 లక్షలు నిధులతో వెంప గ్రామం ఐదో కిలోమీటర్ నుండి 8వ కిలోమీటర్ వరకు గల మధ్యలో సుమారుగా మూడు కిలోమీటర్లు పొడవునా ఆర్ అండ్ బి రహదారి మరమత్తు నిర్మాణ పనులు సుమారుగా 10 రోజుల క్రితం అధికారులు పర్యవేక్షణలో ప్రారంభించారు. మరో ఐదు రోజులలో ఈ రహదారి రిపేరు నిర్మాణ పనులు పూర్తి చేసేందుకు సంబంధిత అధికారులు తగిన పర్యవేక్షణ చేపట్టారు. మొగల్తూరు మండలం నుండి ప్రయాణికులు వయా వెంప పెద్దగరువు గ్రామాల నుండి భీమవరం పట్టణమునకు వెళ్లేందుకు ఈ రహదారి ఎంతగానో ప్రయోజనం కలుగుతుందని ఆయా గ్రామాలకు చెందిన ప్రజలు అంటున్నారు. ఆర్ అండ్ బి రహదారులు తరచుగా మరమత్తు పనులు చేపట్టడం వల్ల రహదారిపై వాహనాలు వేగంగా ఇబ్బంది లేకుండా వెళ్లేందుకు ఎంతగానో సులభంగా ఉంటుందని ఆయా గ్రామాలకు చెందిన ప్రయాణికులు మా "ఆంధ్ర పత్రిక ప్రతినిధి" వద్ద అభిప్రాయం వ్యక్తం చేశారు.

## 15 కేజీల గంజాయి స్వాధీనం

**ఇద్దరు వ్యక్తులు పై కేసు నమోదు- రిమాండ్ కు తరలింపు**

**కొత్తకోట సిఐ అప్పలనాయుడు**



**రావికమతం ,ఏప్రిల్ 11 (ఆంధ్రపత్రిక):** ద్విచక్ర వాహనంపై గంజాయి తరలిస్తున్న ఇద్దరు వ్యక్తులను అదుపులోకి తీసుకుని వారి వద్ద నుంచి 15 కేజీల గంజాయి స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేసి రిమాండ్ కు తరలించామని కొత్తకోట సిఐ అప్పలనాయుడు తెలిపారు.ఈ సందర్భంగా ఆయన విలేకరులతో గురువారం మాట్లాడుతూ మండల కేంద్రం ఆర్టీసీ కాంప్లెక్స్ వద్ద రావికమతం ఎస్సై ధనుంజయ నాయుడు సిబ్బందితో కలిపి వాహనాలు తనిఖీ చేస్తుండగా ముందస్తు సమాచారం మేరకు అటుగా వస్తున్న ద్విచక్ర వాహనాన్ని ఆపి తనిఖీలు చేయగా ఒడిస్సా నుంచి గంజాయిని కొనుగోలు చేసుకుని రావికమతం మీదుగా నంద్యాలకు తరలి స్తున్నట్టుగా తెలిపారు.వీరు వద్ద నుంచి ఒక ద్విచక్ర వాహనం 15 కేజీల గంజాయి చేసుకున్నామని తెలిపారు.పట్టుబడ్డ వ్యక్తులు నం ద్యాలకు చెందిన వారిగా గుర్తించమన్నారు.అలాగే విద్యార్థుల తల్లిదండ్రులు పిల్లల నడవడికలను ఎప్పటికప్పుడు గుర్తించాలని కోరారు.ఎవరైనా మత్తు పదార్థాలకు బానిసైన, సేవించిన వెంటనే తమకు సమాచారం అందించాలని కోరారు.

**ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరిగేలా**

## ప్రజలు సహకరించాలి

**సీఐ అప్పలనాయుడు**



**రావికమతం ఏప్రిల్ 11 (ఆంధ్రపత్రిక ):**ప్రశాంతమైన వాతావరణంలో ఎన్నికలు జరిగేందుకు ప్రజలు సహకరించాలని కొత్తకోట సిఐ అప్పలనాయుడు తెలిపారు. రావికమతం పోలీస్ స్టేషన్ వద్ద గురువారం ఏర్పాటు చేసిన పత్రిక విలేఖర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రశాంతమైన వాతావరణంలో ఎన్నికలు జరిగేందుకు ముందేస్తూ చర్యల్లో భాగంగా 4000 మంది పై బైండోవర్ కేసులు నమోదు చేస్తామని తెలిపారు. ఇందులో పాత నేరస్తులతో పాటు కొత్త వాళ్ళపై కూడా బైండోవర్ కేసులు నమోదు చేశామని తెలి పారు.ఈ దృశ్య ఎన్నికల సమయంలో గొడవలు తేవటం, అల్లర్లకు పాల్పడడం చేయకుండా ప్రశాంత్ వాతావరణం లో ఎన్నికలు జరిగేందుకు రాజకీయ నాయకులు,ప్రజా ప్రతినిధులు, ప్రజలు సహకరించాలని కోరారు.

## ఆంధ్రశబరిమలైలో అద్భుతంగా నూతన వినాయకుని ఆలయం ప్రారంభం

**కుసుమంచు సత్య శ్రీనివాసరావు వ్యవస్థాపక ధర్మకర్త ఆధ్వర్యంలో వినాయకుని ఆలయం ప్రారంభోత్సవం**



**రౌతులపూడి ,ఏప్రిల్ 11 (ఆంధ్రపత్రిక ):** అన్నవరం సమీపంలో 20 కిలోమీటర్ల దూరంలో ఆంధ్ర శబరిమలలో నూతన ఆలయం కట్టడం జరిగింది. వినాయకుని ఆలయం అంటే ఇడుముడులు ఇచ్చేవారు తొలిత గణపతి దర్శించి కొబ్బరికాయ కొట్టి 18 మెట్లు ఎక్కుతారు అందుకని ఆంధ్ర శబరిమలై ప్రాంగణంలో 18 మెట్ల సమీపాన ఎంతో అద్భుతంగా పడవ ఆకారంలో కానీపాక వినాయకుడిని నీటిలో పెట్టి అంగరంగ వైభవంగా ప్రతిష్ట జరిగింది. అంతేకాకుండా కనుల నిండుగా భక్తులు పూజలు, యజ్ఞలు, హెూమాలు చేసి ఎంతో వైభవంగా ప్రారంభోత్సవం చేశారు.

భక్తులకి ఆంధ్ర శబరిమలలో అన్ని విధాల సౌకర్యాలు కలిగి ఉన్నాయని కేరళ నుంచి కూడా భక్తులు తరలివచ్చి అయ్యప్ప స్వామిని దర్శించు కుంటున్నారని ఆలయ వ్యవస్థాపక ధర్మకర్త కుసుమంచు సత్య శ్రీనివాసరావు గురు స్వామి తెలిపారు.

## అరకులోయ నియోజకవర్గం రెబల్ అభ్యర్థిగా బరిలో ఉంటాను

**సివేరి దొన్ను దొర**



**అరకులోయ,ఏప్రిల్ 11 (ఆంధ్రపత్రిక):** నియోజవర్గంమండల కేంద్రంలో టిడిపి కార్యకర్తలు నాయకుల కోరిక మేరకు త్వరలో జరగనున్న సార్వత్రిక ఎన్నికల్లో అరకులోయ అసెంబ్లీ టిడిపి పార్టీ నుంచి రెబల్ అభ్యర్థిగా బరిలో ఉంటానని సివేరి దొన్నుదొర స్పష్టం చేశారు. స్థానిక మండల కేంద్రంలో ఆయన నివాసం వద్ద ఆ పార్టీ నాయకులు కార్యకర్తలతో గురువారం సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆ పార్టీ నాయకులతో చర్చించిన ఆయన అనంతరం స్థానిక విలేకరులతో మాట్లాడుతూ అరకులోయ అసెంబ్లీ నియోజకవర్గంలో టిడిపి నుంచి మొట్టమొదటి ఎమ్మెల్యే అభ్యర్థిగా చంద్రబాబు నాయుడు ప్రకటించారన్నారు. అయితే ఆ తర్వాత కూటమి ఏర్పడడం వల్ల బిజెపికి కేటాయించడంతో టిడిపి నాయకులు కార్యకర్తలు నిరాశకు గురవుతున్నారు. అరకులోయ అసెంబ్లీ ఎమ్మెల్యే అభ్యర్థిగా గెలుపొందే అభ్యర్థిగా నేను బరిలో ఉన్నానని అటు వంటిది తనకు తప్పించి బిజెపికి టికెట్ కేటాయి ంచడం వల్ల టిడిపి నష్టపోవాల్సి ఉంటుందన్నారు. రెబల్ అభ్యర్థిగా పోటీ చేసి గెలుపొంది చంద్రబాబు నాయుడుకు గిఫ్టగా ఇస్తానని ఆయన స్పష్టం చేశారు. ఈ పెద్దలబుడు పంచాయతీ సర్పంచ్ దాస్ బాబు కార్యక్రమంలో ఆ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

### టీడీపీ రెబల్ అభ్యర్థిగా రాబోయే ఎన్నికలకు

# సర్వం సిద్ధం

**అరకు నియోజకవర్గ రెబల్ అభ్యర్థి సివేరి అబ్రహం**



**అరకులోయ,ఏప్రిల్ 11 (ఆంధ్రపత్రిక):** మండల కేంద్రంలో ఉన్న అక్షయ ఇన్ వద్ద టీడీపీ రెబల్ ముఖ్య నాయకులు, కార్యకర్తలతో ఆత్మీయ సమావేశం అబ్రహం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా అబ్రహం మాట్లాడుతూ ఈ ఎన్నికలు ప్రతి నాయకుడు, కార్యకర్త ప్రతిష్టాత్మకంగా తీసుకుని సమిష్టిగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. మండల, పంచాయతీ, బుత్ స్థాయిలో సమన్వయంతో మరింత ప్రచారాన్ని ముమ్మరం చేయాలని కార్యకర్తలు, నాయకులకు దీశ నిర్దేశం చేశారు.మనకు ప్రజల నుండి వస్తున్న జనాదరణ చూసి ఓర్వలేక పోటీ నుండి తప్పు కుంటారని కొన్ని దుష్టశక్తులు ప్రజలకు తప్పుదోవ పెడుతున్నారు అలాంటి మాటలను ఎవరు కూడా నమ్మవద్దని తాను ఖచ్చితంగా పోటీలో ఉండి మీ ఆశీస్సులతో గెలిచి తీరుతానని తెలిపారు అదేవిధంగా త్వరలో జరగబోయే నామినేషన్ ప్రక్రియకు ప్రజలంతా తరలి రావాలని పిలుపు నిచ్చారు. అనంతరం కార్యకర్తలు, నాయ కులతో కలిసి అక్షయ ఇన్ నుండి ఆయన నివాసం వరకు ర్యాలీ గా వెళ్ళారు.ఈ కార్యక్రమంలో దివంగత నేత మాజీ ఎమ్మెల్యే సివేరి సోమ బార్య ఇచ్చావతి, దివంగత నేత మాజీ ఎమ్మెల్యే సివేరి సోమ తనయుడు సివేరి సురేష్,జెడ్పీ మాజీ ఉపాధ్యక్షుడు కోట్యాడ అప్పారావు, అరకు పార్లమెంట్ ఆర్గనైజింగ్ సెక్రటరీ శాస్త్రిబాబు, ఆనంతగిరి మండల ఉపాధ్యక్షుడు సమర్థి దొన్ను, హుకుంపేట తెలుగు యువత అధ్యక్షుడు కామేశ్వరరావు, రైతు సంఘం ఉపాధ్యక్షుడు కూడా బుషణ్, పెదబయలు మండల ప్రధాన కార్యదర్శి నాగేశ్వరరావు,వైస్ ఎంపిపి పాంగి దొన్ను, మాజీ మండల అధ్యక్షుడు నీలకంఠం పాత్రో,డుంబ్రిగుడ మండల ప్రధాన కార్యదర్శి పొత్తి,పట్టం సర్పంచ్ కించెయి కృష్ణ, బింపోలు సర్పంచ్ జన్ని రామయ్య, ఎంపిటిసిలు సొమెలి బాలు,కృష్ణ,సార దొన్ను, డుంబరి నాగేశ్వర రావు,రెబల్ నేతలు కిల్లో కృష్ణ, చందర్ రావు, ధయానిధి,సివేరి ప్రశాంత్,చిన్నరావు, బాక నాగేశ్, శెట్టి జగన్నాథ్,సుందర్ రావు, దొయిత్రి,సింహాద్రి,నన్నరావు, 6 మండలాల నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## శంకరం- రేబాకలో జనసేన కొణతాల రిత్విక జోష్



**అనకాపల్లి,ఏప్రిల్ 11 (ఆంధ్రపత్రిక):** శంకరం రేబాక గ్రామాలలో తెలుగుదేశం బిజెపి జనసేన కూటమి అభ్యర్థి అనకాపల్లి ఎమ్మెల్యే అభ్యర్థి కొణతాల రామకృష్ణ , ఎంపీ తనయుడు రుత్విక్ , మాజీ ఎమ్మెల్యే గోవింద సత్యనారా యణ , బుద్ధ నాగ జగదీష్ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. వీరికి ప్రజలు ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన కరణం పవన్ కుమార్ పలువురు వక్తలు మాట్లాడుతూ కొణతాల రామకృష్ణ గతంలో చేసిన అభివృద్ధి పనులను గుర్తు చేస్తూ రామకృష్ణ లాంటి మంచి వ్యక్తిని మనం ఎన్నుకోవడం మనకి మన గ్రామానికి ప్రస్తుత పరిస్థితులు బట్టి చాలా అవసరమని మనమందరం గడిచిన ఐదేళ్లలో వైసిపి నాయకుల వల్ల ఎన్ని ఇబ్బందులు పడ్డాము అందరూ చూశారని ఇక మీదట మనకి మన గ్రామానికి పాత రోజులు రావాలంటే రామకృష్ణని గెలిపించుకునే ఆవశ్యకత ఎంతైనా ఉందని తెలిపారు.గత టీడీపి ప్రభుత్వ పాలనలో మన గ్రామ అభివృద్ధి కార్యక్రమాల్లో అప్పట్లో పీలా గోవింద సత్యనారాయణ ఎన్నో కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారని వాటిలో కొన్ని పనులు ప్రభుత్వం మారిన తర్వాత నిలిచిపోయాయని వాటికి మా గ్రామ అభివృద్ధికి మీరు గెలిచిన తర్వాత మాకు అండగా నిలబడతారని రామకృష్ణని రిత్విక్ ని గ్రామ ప్రజలు అందరి తరపున కోరుతున్నామని అన్నారు. ఈ సందర్భంగా రిత్విక్ మాట్లాడుతూ ఆంధ్ర రాష్ట్రానికి సీఎం ఒక్కడే ఉంటే మీ అనకాపల్లికి ఇద్దరు సీఎంలు ఉంటారని ఒకటి చంద్రబాబు నాయుడు అని రెండు సీఎం రమేష్ అని కనుక మీ గ్రామ నిరుద్యోగ యువత ఉద్యోగాల కోసం ఎదురుచూడాల్సిన పనిలేద అన్నారు.ఉమ్మడి అభ్యర్థి కొణతాల రామకృష్ణ మాట్లాడుతూ జనసేన పేరుతో నేను గెలిచిన సరే తెలుగుదేశానికే ముఖ్య ప్రాధాన్యత ఉంటుందని అన్నారు. ఒక్క ఛాన్స్ అని అడిగి రాష్ట్రాన్ని సర్వనాశనం చేసిన ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి యువతకు ఉపాధి అవకాశాలు లేకుండా చేశారు అలాగే మన ప్రాంతంలో పారిశ్రామికంగా ఎంతో అభివృద్ధి చేయాల్సి ఉన్నప్పటికీ వైసీపీ ఎమ్మెల్యే అమర్నాథ్ పారిశ్రామిక మంత్రిగా ఉన్నప్పటికీ ఒక పరిశ్రమను కూడా తీసుకురాలేని పరిస్థితి ఏర్పడిందని అలాగే చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా ప్రభుత్వం ఏర్పడిన వెంటనే వృద్ధాప్య పెన్షన్ 4000 రూపాయలు ఇస్తూ మార్చి ఏప్రిల్ మే నెలలో బ్యాలెన్స్ వెయ్యి రూపాయలు ఏదైతే ఉందో అది కలుపుకొని 7000 రూపాయలు జులై నెలలో మీకు అందజేయడం జరుగుతుందని మన దగ్గర రూపాయిలు టాక్సు మద్యం రూపంలో వసూలు చేసి మనకు పైసలు రూపం లో సంక్షేమ పథకాలు ఇస్తున్నాడని ఆడపడుచులు అందరూ ఇది గ్రహించాలని తెలిపారు.

మీ పిల్లల భవిష్యత్తు బాగుండాలంటే విజన్ ఉన్న నాయకుడు చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి అవ్వాలని వారికి తోడుగా పవన్ కళ్యాణ్ ఆశయాలు సిద్ధాంతాలు ఆలోచనలు తోడైతే కేంద్రం నుంచి పరిశ్రమలను తీసుకొచ్చి మీ పిల్లలకు మంచి భవిష్యత్తును ఇచ్చే ఉద్యోగ భద్రత కలుగుతుందని తెలిపారు. అనంతరం గాజు గ్లాస్ గుర్తుపై ఓటు వేసి ఎమ్మెల్యే అభ్యర్థిగా నన్ను ఎంపీ అభ్యర్థిగా కమలం పువ్వు గుర్తుపై ఓటు వేసి సీఎం రమేష్ ని గెలిపించాలని అభ్యర్థించారు.

ఈ కార్యక్రమంలో టిడిపి జనసేన నాయకులు శంకరం కరణం పవన్ కుమార్ , బొండా లక్ష్మీనారాయణ , కుర్రు లక్ష్మణ్ , కరణం సన్యాసిరావు , జీకే రాజు , మునస గోవిందరాజు , దేవర అప్పలనాయుడు , మాట్రు లోకేష్ , పెద్ద ఎత్తున మహిళలు , నాయకులు , కార్యకర్తలు పాల్గొన్నారు.

## నాయకులలకు పూలే ఆదర్శం

**జిల్లా కలెక్టర్ నివాస్**



**కాకినాడ, ఏప్రిల్ 11(ఆంధ్రపత్రిక):** దేశంలో ఉన్న నాయకులందరికీ ఆదర్శంగా నిలిచిన గొప్ప వ్యక్తి మహత్మ జ్యోతీరావ్ పూలే అని, ఆయన కాంక్షించిన సామాజిక న్యాయ సాధనకు ప్రతీ ఒక్కరూ కృషి చేయాలని కలెక్టర్ జేనివాస్ కోరారు. మహాత్మ జ్యోతిరావ్ పూలే 198వ జయంతిని పురస్కరించుకుని గురువారం స్థానిక జీజీహెచ్ సెంటర్లోని ఆయన విగ్రహానికి జిల్లా కలెక్టర్ జే నివాస్, జాయింట్ కలెక్టర్ ఎస్ రామ్ సుందర్ రెడ్డి, హౌసింగ్ పీడీ ఎన్వీవీ సత్య నారాయణ, కాకినాడ ఆర్డీవో ఇట్ల కిషోర్, పలువురు ప్రముఖులు పూలమాలలు వేసి, ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ నివాస్ మాట్లాడుతూ మహాత్మా జ్యోతిరావు పూలే 198వ జయంతి వేడుకలు జిల్లాలో ఘనంగా జరుపుకుంటున్నట్లు చెప్పారు. సుమారుగా రెండు వందల సంవత్సరాల తర్వాత కూడా ఒక వ్యక్తిని గుర్తు చేసుకుంటూ జయంతి వేడుకలు జరుపుకుటున్నామంటే ఆయన ఎంత గొప్ప వ్యక్తో మనం తెలుసుకోవచ్చనన్నారు. దేశంలో మహాత్మా అని గాంధీజీ, పూలేలను మాత్రమే మనం గౌరవంగా పిలుస్తామని కలెక్టర్ చెప్పారు.మహిళలకు విద్య ఎంతో అవసరమని అందరూ మాట్లాడుకుంటున్నా సమయంలో తన భార్యకు ముందుగా విద్యనందించి ఆమె ద్వారా మహిళల విద్య వ్యాప్తికి ఎన్నో సంస్థలు ఆయన స్థాపించారన్నారు. రెండు వందల సంవత్సరాల క్రితమే బడుగు బలహీనల వర్గాల అభ్యున్నతికి సామాజిక న్యాయం అనే కొత్త ఆలోచన విధానాన్ని పూలే రూపకల్పన చేశారని కలెక్టర్ నివాస్ కొనియాడారు. ఈ కార్యక్రమంలో జిల్లా బీసీ సంక్షేమాధికారి ఎం లల్లి, బీసీ కార్పొరేషన్ ఈడీ అద్దంకి శ్రీనివాసరావు, డ్వామా పీడీ ఎ వెంకటలక్ష్మి, సాంఘిక సంక్షేమ శాఖ జేడీ డివి రమణమూర్తిబీ జౌళి శాఖ ఏడీ పెద్దిరాజు, అసిస్టెంట్ బీసీ సంక్షేమ అధికారులు టీవీబీ ప్రసాద్, ఎన్ రాజేశ్వరి, ప్రజా, బీసీ సంఘాల నేతలు కోనేటి రాజు, చొల్లంగి వేణుగోపాల్, వాసంశెట్టి రాజేశ్వరరావు, మాకిరెడ్డి భాస్కర్ గణేష్ బాబు, కండిపల్లి వెంకటరమణ, కుండల సాయికుమార్, అయినవిల్లి నారాయణ, బొబ్బిలి రాజేశ్వరరావు, సుందరపల్లి గోపాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## అచ్యుతాపురంలో సూర్యదేవుని శాంతికల్యాణం



**గోకవరం, ఏప్రిల్ 11 (ఆంధ్రపత్రిక) :** గోకవరం మండలం అచ్యుతాపురం గ్రామంలో సనాతన ధర్మ ప్రబోధనా స్వచ్ఛంద సమితి ఆధ్వర్యంలో సమితి ప్రధాన కార్యదర్శి అక్షింతల రాజా ప్రోద్బలంతో ఉష పద్మిని ఛాయా సమేత శ్రీ సూర్యనారాయణ మూర్తి స్వామి శాంతి కళ్యాణం వేద పండితులు ఆనిమళ్ళ రామకృష్ణశర్మ, నేతి ఫణికుమార్ శర్మ బ్రహ్మత్వంలో అత్యంత వైభవోపేతంగా నిర్వహించారు. ఈకళ్యాణంలో పీటలపై కూర్చున్నటువంటి దంపతులు దేశాల స్వామి యమునా, దేశాల శ్రీనివాసు దేవీ దంపతులు. ఈసందర్భముగా సమితి వ్యవస్థాపక అధ్యక్షులు తోట సాయిబాబా ఉపాధ్యక్షుడు దోసపాటి సుబ్బారావు మాట్లాడుతూ, ఈనాటి మానవ సమాజం అనారోగ్యము, అల్పాయుష్,ఆర్థిక లేమి చేత ఇబ్బంది పడుతుందని ఇటువంటి దుఃఖములను పూర్తిగా నశింపజేసి ఆరోగ్యాన్ని ఆయుష్షును ఐశ్వర్యాన్ని అనంతంగా ప్రసాదించే ప్రత్యక్ష సర్వేశ్వర సాకార స్వరూపం సూర్యభగవానుడని, సూర్య కళ్యాణము ద్వారా సూర్య తత్వాన్ని సూర్య ప్రభావాన్ని ప్రజలకు దగ్గర చేసి తత్ ఫలితంగా ప్రజలను సూర్యోపాసనకు దగ్గర చేసి ఆరోగ్యకర ఆనందకర మానవ సమాజాన్ని నిర్మించాలనే సంకల్పంతో సూర్యనారాయణమూర్తి శాంతి కళ్యాణానికి శ్రీకారం చుట్టడం జరిగిందన్నారు. ఈకార్యక్రమంలో అక్షింతల రాజా రాణి దంపతులు, ధర్మ ప్రబోధన స్వచ్ఛంద సంస్థ సభ్యులు, గ్రామానికి చెందిన పలువురు నాయకులు గ్రామస్తులు పాల్గొన్నారు.

### ప్రత్తిపాడు అభివృద్ధి

## వరుపుల సుబ్బారావు తోనే సాధ్యం

**గడపగడపకు కార్యక్రమంలో దూసుకుపోతున్న వరుపుల సుబ్బారావు.**

**టిడిపిని విడిచి వైఎస్ఆర్సీపీలో భారీ చేరిక.**



**రౌతులపూడి,ఏప్రిల్ 11 (ఆంధ్రపత్రిక) :**రౌతులపూడి మండలం లచ్చిరెడ్డిపాలెం గ్రామంలో గడపగడపకు కార్యక్రమంలో ప్రతి ఇంటికి వెళ్లి జగన్మోహన్ రెడ్డి చేసిన సంక్షేమ కార్యక్రమాల గురించి వివరించి మళ్లీ ప్రతి ఒక్కరూ ఫ్యాన్ గుర్తుకే ఓటు వేసి కాకినాడ ఎంపీ అభ్యర్థిగా చలమలశెట్టి సునీల్ నీ మరియు ప్రతిపాడు ఎమ్మెల్యే అభ్యర్థిగా వరుపులు సుబ్బారావు గెలిపించాలని ఆయన మాటల్లో తెలియజేశారు. వరురుల సుబ్బారావు సమక్షంలో ఆధ్వర్యంలో రౌతులపూడి మండలం లచ్చిరెడ్డిపాలెం గ్రామం నుంచి గుర్రం వెంకటరమణ ,గుర్రం తాతబాబు, గుర్రం గోవిందు ,గుర్రం రంగబాబు, గుర్రం భద్ర రావు, చిట్రా గోవిందు , గొర్లె వీరబాబు, గొర్లె బాబులు, గొర్లె ముసలి ,పంపన బోయిన సింహాద్రి, గింజల దేవుడు ,బత్తుల రమణ, గొర్లే సత్తిబాబు, గింజల పోతురాజు మరియు సుమారు 50 కుటుంబాలు టీడీపీనీ వీడి వైఎస్ఆర్సీపీలో చేరారు.వీరందరికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన ప్రత్తిపాడు నియోజకవర్గ వైఎస్ఆర్సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి వరుపుల సుబ్బారావు ఈ కార్యక్రమంలో జడ్పిటిసి గొల్లు చిన్న దివానం, పోలిపత్తి తాతాజీ, రాపర్తి రామకృష్ణ, వాసిరెడ్డి జేమీలు, ఎంపీటీసీలు, సర్పంచ్ లు, సీనియర్ వైఎస్ఆర్సిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# నేడు ఏపిలో ఇంటర్ ఫలితాలు..

(మొదటిపేజీ తరువాయి)

ప్రకటించనుంది.మార్చి ఒకటి నుంచి 20వ తేదీ వరకు ఇంటర్ పరీక్షలు జరగ్గా, పరీక్షలకు 10,53,435 మంది విద్యార్థులు హాజరయ్యారు. ఇంటర్ ఫస్టియర్‌కి 5,17,570 మంది విద్యార్థులు, ఇంటర్ సెకండియర్ 5,35,865 మంది విద్యార్థులు హాజరయ్యారు. సరికొత్త టెక్నాలజీతో లీకేజ్‌కి ఇంటర్ బోర్డు అడ్డుకట్ట వేసింది. ప్రత్యేక బార్ కోడ్‌తో పాటు ప్రశ్నాపత్రంలోని ప్రతీ పేజీపై సీరియల్ నంబర్లతో లీకేజ్ జరగకుండా పకడ్బందీగా పరీక్షలను నిర్వహించింది.

# మళ్లీ వైసిపిదే విజయం

(మొదటిపేజీ తరువాయి)

ఏపీ ప్రభుత్వ సలహాదారుడు, వైసీపీ నేత సజ్జల రామకృష్ణారెడ్డి తీవ్ర వ్యాఖ్యలు చేశారు. గురువారం ఆయన మీడియాతో మాట్లాడుతూ టిడిపి నేతల తీరుపై ధ్వజమెత్తారు. వాలంటర్లను తొలగిస్తామని ఒక సారి, వారికి రూ. 10 వేలు గౌరవ వేతనం చెల్లిస్తామని ఇంకోసారి ఇలా పూటకో మాట మాట్లాడుతున్నారని ఆరోపించారు. ఓట్ల కోసం అబద్ధపు హామీలు ఇస్తున్నారని మండిపడ్డారు. పింఛన్ల ఆపేందుకు అనేక కుట్రలు పన్నారని విమర్శించారు. చంద్రబాబు పవన్‌కల్యాణ్ వాలంటీర్ల వ్యవస్థపై చేసిన అనుచిత వ్యాఖ్యలు ప్రజలు మరిచిపోలేదని వ్యాఖ్యానించారు. 1995 నుంచి ఇప్పటి వరకు చంద్రబాబు మారలేదని పేర్కొన్నారు. కూటమి అధికారంలోకి వస్తే వాలంటీర్ల వ్యవస్థను తొలగించి జన్మ భూమి కమిటీ సభ్యులకు బాధ్యత అప్పగించడం ఖాయమని అన్నారు. ప్రభుత్వ పథకాలతో లబ్ధిపొందుతున్న ప్రజలు జగన్ ప్రభుత్వాన్ని గుండెల్లో పెట్టుకుంటారని వెల్లడించారు. రాబోయే ఎన్నికల్లో తిరిగి వైసీపీ అధికారంలోకి వస్తుందని ధీమాను వ్యక్తం చేశారు. ఓటమి భయంతో టీడీపీ నాయకులు వైసీపీ కార్యకర్తలపై దాడులకు పాల్పడుతూ కేసులు నమోదు చేయడం సిగ్గుచేటని ఆరోపించారు. ఎన్నికల కోడ్ వచ్చిన తరువాత వైసీపీ నిష్పక్షపాతంగా వ్యవహరిస్తుందని అన్నారు. ఎన్నికలు నిష్పక్షపాతంగా జరిగితే జగన్ అమోఘ విజయం సాధించబోతున్నారని పేర్కొన్నారు.

# శాంతికి భంగం కలిగిస్తే..ఊరుకోం

(మొదటిపేజీ తరువాయి)

పాక్‌ను హెచ్చరించారు. ఈ మేరకు జరాజ్‌నాథ్ సింగ్ గురువారం జాతీయ మీడియా ఇంటర్వ్యూలో మాట్లాడారు.'పాకిస్తాన్ అసమర్థంగా ఉందని భావిస్తే.. ఉగ్రవాదాన్ని అంతం చేయటంలో సహకరించడానికి భారత్ సిద్ధంగా ఉంది. భారత్‌లోకి ప్రవేశించి సరిహద్దులు దాటి తప్పించుకునే ఉగ్రవాదులను హతమార్చటంలో భారత్ వెనకడుగు వేయ బోదు. ఉగ్రవాదులు భారత దేశంలోని శాంతికి భంగం కలిగిస్తే.. మేము పాకిస్తాన్‌లోకి ప్రవేశించి మరీ ఉగ్రమూకలను మట్టుపెడతాం. భారత్ ఎట్టి పరిస్థితుల్లో ఏ ఇతర దేశంపై దాడి చేయదు. పొరుగు దేశంలోని భూభాగాన్ని అక్రమించుకోదు. కానీ, ఎవరైనా భారత్‌లోని శాంతికి భంగం కలిగిస్తే.. ఏమాత్రం ఊరుకోం' అని రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ అన్నారు.ఇక.. ఇటీవల పాక్‌లో చోటుచేసుకుంటున్న ఉగ్రవాదుల మిస్టరీ హత్యల వెనక భారత్ హస్తం ఉన్నట్లు యూకేకు చెందిన 'దీ గార్డియన్' పత్రిక ఓ నివేదికను వెల్లడించిన విషయం తెలిసిందే. 2019 పుల్వామా దాడుల అనంతరం పాక్‌లోని ఉగ్రవాదులపై భారత్ దృష్టి పెట్టిందని.. ఈ విషయాన్ని ఇరుదేశాల ఇంటెలిజెన్స్ అధికారుల నుంచి సేకరించిన సమాచారం మేరకే ఈ నివేదిక విడుదల చేసినట్లు..? గార్డియన్ పత్రిక వెల్లడించింది. గార్డియన్ పత్రిక ఆరోపణలపై భారత్ స్పం దిస్తూ.. 'పూర్తిగా తప్పుడు సమాచారమని, భారత వ్యతిరేక ప్రచారమని పేర్కొంది. టార్గెట్ హత్యలు చేయటం భారత విధానం కాదు' అని విదేశాంగ శాఖ స్పష్టం చేసింది.ఈ నేపథ్యంలో రాజ్‌నాథ్ సింగ్ తాజాగా చేసిన వ్యాఖ్యలు ఆసక్తికరంగా మారాయి. అయితే రాజ్‌నాథ్ సింగ్ వ్యాఖ్యలపై పాక్ విదేశాంగ శాఖ స్పందించింది. 'భారత్ వ్యాఖ్యలు రెచ్చగొట్టేలా ఉన్నాయి. పాకిస్తాన్ దృఢమైన సంకల్పం, తమను తాము రక్షిం చుకునే సామర్థాన్ని చరిత్ర ధృవీకరిస్తుంది' అని ఓ ప్రకటనలో పేర్కొంది.

# సైనిక్ స్కూళ్ల ప్రైవేటీకరణ..

(మొదటిపేజీ తరువాయి)

తాజాగా ఈ విషయంపై కేంద్ర రక్షణ మంత్రిత్వ శాఖ స్పందిస్తూ.. ఖర్గే చేసిన ఆరోపణలను ఖండించింది.'సైనిక స్కూళ్లలోని ఎంపిక విధానంలో రాజకీయ, సిద్ధాంతపరంగా దరఖాస్తు దారులపై ఎటువంటి ప్రభావం చూపించదు. ఈ పథకం లక్ష్యాలు, అమలును రాజకీయం చేయడానికి ప్రయత్నాలు చేస్తున్నారు. సైనిక్ స్కూల్స్‌పై చేస్తున్నవి వక్రీకరించే, తప్పుదారి పట్టించే ఆరోపణలు' అని రక్షణ మంత్రిత్వ శాఖ వివరణ ఇచ్చింది.కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే.. సైనిక స్కూళ్ల ప్రైవేటీకరణ విధానాన్ని వెనక్కి తీసుకోవాలని, ఇందుకు సంబంధించి చేసుకున్న ఎంఓయులను రద్దు చేయాలని కోరుతూ రాష్ట్రపతి రాసిన లేఖలో కోరారు. సైనిక్ స్కూల్స్‌ను కూడా రాజకీయం చేయడానికి ప్రభుత్వం కఠోర ప్రయత్నం చేస్తోందని ఆరోపించారు. ఇక.. ఆర్టీఐ రిపోర్టు ఆధారంగా.. సుమారు 62 శాతం సైనిక్ స్కూల్స్ బీజేపీ, బీజేపీ అనుబంధ సంస్థ ఆర్ఎస్ఎస్ నేతలకు చెందినవిగా తెలిపారు.పక్షపాత రాజకీయాలకు దూరంగా సాయుధ బలగాలను వేరుగా ఉంచడం భారత ప్రజాస్వామ్యంలో అనుసరిస్తున్న సంప్రదాయమని, దానిని కేంద్ర ప్రభుత్వం ఉల్లంఘించిందని అన్నారు. ఆర్ఎస్ఎస్ వ్యూహంలో భాగంగా సాయుధ బలగాల సహజ స్వభావాన్ని, నైతికతను దెబ్బతీసే ప్రయత్నం చేస్తోందని అన్నారు. జాతీయ ప్రయోజనాలను పరిగణనలోకి తీసుకుని సైనిక్ స్కూల్స్ ప్రైవేటీకరణ విధానాన్ని తక్షణం వెనక్కి తీసుకోవాలని కోరారు. వాటిపై చేసుకున్న ఎంఓయూలు కూడా చెల్లనివిగా ప్రకటించాలని కాంగ్రెస్ పార్టీ కోరుతోందని ఖర్గేలో రాష్ట్రపతికి రాసిన లేఖలో పేర్కొన్నారు.

# ఆర్‌టిఐ ద్వారా వివరాలివ్వలేం..

(మొదటిపేజీ తరువాయి)

కింద దాఖలైన దరఖాస్తును తిరస్కరించింది.ఎలక్టోరల్ బాండ్స్ స్కీమ్ రాజ్యాంగ విరుద్ధమని సుప్రీం కోర్టు తీర్పు వెలువరించిన సంగతి తెలిసిందే. బాండ్ల వివరాలను ఎన్నికల సంఘం వెబ్సైట్లో అందుబాటులో ఉంచాలని ఎస్బీఐని ఆదేశించింది. దీంతో బ్యాంక్ సమర్పించిన వివరాలను ఈసీ మార్చి 14న తన వెబ్సైట్లో ప్రచురించింది. ఈనేపథ్యంలో ఆర్టీఐ కార్యకర్త కమోడోర్ (రిటైర్డ్) లోకేశ్ బాత్రా ఎస్బీఐకి సమాచార హక్కు చట్టం కింద దరఖాస్తు చేసు కున్నారు. సుప్రీం ఆదేశాల ప్రకారం ఈసీకి సమర్పించిన ఎన్నికల బాండ్ల సమాచారాన్ని అందివ్వాలని మార్చి 13న ఆర్టీఐ కింద దరఖాస్తు చేసుకున్నారు.బాత్రా దరఖాస్తును ఎస్బీఐ తిరస్కరించింది. సమాచారహక్కు చట్టంలోని రెండు క్లాజులను ప్రస్తావిస్తూ విశ్వసనీయ సమాచారం, వ్యక్తిగత వివరాలు ఉన్న కారణంగా తాము దరఖాస్తును తిరస్కరిస్తున్నట్లు ఎస్బీఐ పేర్కొంది. ఎన్నికల బాండ్ల విషయంలో ఎస్ బీఐ తరపున సుప్రీంకోర్టులో వాదించిన సీనియర్ న్యాయవాది హరీశ్ సాల్వేకు ఫీజు రూపంలో ఎంత చెల్లించారన్న వివరాలనూ బాత్రా కోరాగా.. ఆ వివరాలనూ సమర్పించేందుకు ఎస్బీఐ నిరాకరించింది. ఈసీ వెబ్సైట్లో ఉన్న వివరాలను ఇవ్వడానికి ఎస్బీఐ తిరస్కరించడం విచిత్రంగా ఉందంటూ బాత్రా పేర్కొన్నారు. ప్రజల పన్నులతో ఫీజు చెల్లించి.. దానికి సంబంధించిన సమాచారం నిరాకరించడాన్ని తప్పుబట్టారు.

# అక్రమాలను ప్రశ్నిస్తే దాడులా

**అమరావతి, ఏప్రిల్ 11 (ఆంధ్రపత్రిక):** వైకాపాను దారుణ పరాజయ భయం వెంటాడుతోందని తెదేపా జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ ఎక్స్(ట్విటర్) వేదికగా విమర్శించారు. ఆ పార్టీ మూక ఓ వైపు ఫేక్ ప్రచారాలు, మరోవైపు దాడులకు తెగబడుతోందని ఆరోపించారు. ఒంగోలులో తెదేపా అబిమానులపై దాడి దుర్మార్గపు చర్య అన్నారు. సమతానగర్ కాలనీవాసులపై మాజీ మంత్రి, వైకాపా ఎమ్మెల్యే బాలినేని శ్రీనివాసరెడ్డి గ్యాంగ్ దాడిని ఖండిస్తున్నట్లుపేర్కొన్నారు. అక్రమాలను ప్రశ్నిస్తే.. సమాధానం చెప్పే ధైర్యం లేకే పిరికిపంద చర్యలకు పాల్పడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. మహిళలని కూడా చూడకుండా దాడులకు తెగబడుతున్నారన్నారు. బాలినేని గ్యాంగ్‌పై ఎన్నికల అధికారులు కేసు నమోదు చేయాలని నారా లోకేశ్ డిమాండ్ చేశారు.

# బీటెక్ రవికి ప్రాణహాని

(మొదటిపేజీ తరువాయి)

మేరకు పలుమార్లు ఏపీ ఎన్నికల సంఘం దృషికి తీసుకెళ్లింది. ఈ విషయంపై ఏపీ ఎన్నికల అధికారులకు పలుమార్లు టీడీపీ నేతలు ఫిర్యాదు చేసినా గట్టి చర్యలను తీసుకోలేదు. ప్రతిపక్షాలపై అధికార వైసీపీ దాడులకు ఉసిగోల్పుతోందని.. ఇలాంటి దాడులు ఏపీలో రోజురోజుకూ పెరిగి పోతున్నాయని టీడీపీ నేతలు మరోసారి కేంద్ర ఎన్నికల సంఘానికి గురువారం నాడు ఫిర్యాదు చేశారు. పులివెందుల అసెంబ్లీపై ప్రత్యేక దృష్టిసారించాలని కేంద్ర ఎన్నికల సంఘానికి తెలుగుదేశం మాజీ రాజ్యసభ సభ్యులు కనకమేడల రవీంద్ర లేఖ రాశారు. శాంతియుత ఎన్నికల నిర్వహణకు తగు చర్యలు తీసుకోవాలని ఈసీఐ ఆదేశించినా కొంతమంది అధికారులు మాత్రం అధికార పార్టీ ఒత్తిడితో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. పులివెందులలో జగన్ రెడ్డిపై పోటీ చేస్తున్న టీడీపీ అభ్యర్థి బీటెక్ రవికి భద్రత లేదని అన్నారు. ఈ నియోజకవర్గంలో తగు చర్యలు తీసుకోవాలని కోరుతూ గతంలోనే ఈసీఐకి తాము లేఖ రాశామని గుర్తు చేశారు. పులివెందుల చినచౌక్, రూరల్ ఇన్‌స్పెక్టర్ అశోక్ రెడ్డి గత ఐదేళ్లుగా ఒకే స్థానంలో పనిచేస్తున్నారని చెప్పారు. కానీ జిల్లా ఎస్పీ ఈ విషయంలో అధికార పార్టీకి సహకరిస్తున్నారన్నారు. వెంటనే సదరు ఎస్పీపై చర్యలు తీసుకోవాలని కోరారు. అధికార పార్టీకి కొంతమంది నేతలు అనుకూలంగా వ్యవహారిస్తున్నారని చెప్పారు. ప్రతిపక్షాలపై అక్రమ కేసులు బనాయించిన అశోక్ రెడ్డిని వెంటనే బదిలీ చేసి, సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలను పెంచాలని లేఖలో కనకమేడల కోరారు. జగన్ రెడ్డిపై పోటీ చేస్తున్న బీటెక్ రవికి ఎలాంటి ప్రాణహాని లేదని స్థానిక ఎస్పీ చెప్పడం అబ్బద్ధమని అన్నారు. రవికి భద్రత కల్పించే విష యంలో ఎన్నికల అధికారులైన డీఈఓ, సీఈఓలు ఎలాంటి చర్యలు తీసుకోవట్లేదని చెప్పారు.

# ఎపిని మనమే కాపాడాలి





(మొదటిపేజీ తరువాయి)

పిలుపునిచ్చారు. వైసీపీ పాలనలో నిత్యావసర వస్తువుల ధరలు, పన్నులు పెంచారని మండిపడ్డారు. చెత్త మీద కూడా పన్ను వేసిన చెత్త ముఖ్యమంత్రి జగన్ అని ఎద్దేవా చేశారు.గురువారం నాడు అంబాజీపేటలో చంద్రబాబు, జనసేన అధినేత పవన్ కళ్యాణ్ భారీ బహిరంగ సభ నిర్వహించారు. ఈ సభలో వైసీపీ ప్రభుత్వం, సీఎం జగన్ పై చంద్రబాబు తీవ్ర విమర్శలు గుప్పించారు. కూటమి అధికారంలోకి వచ్చిన తర్వాత బీసీలను ఆర్థికంగా బలోపేతం చేస్తామని హామీ ఇచ్చారు. మంచి నీళ్లు అడిగితే కోనసీమ వాసులు కొబ్బరి నీళ్లు ఇచ్చే మంచి సంస్కరం ఇక్కడ ఉందని కానీ కోనసీమ జిల్లాలో ప్రజల మధ్య విద్వేషం రెచ్చగొట్టేలా జగన్ కుట్రలు పన్నారని ధ్వజమెత్తారు. గన్ ఒక్క డీఎస్సీ ఇవ్వలేదని , ఉద్యోగాలు ఊసేలేదని ఆవేదన వ్యక్తం చేశారు. జగన్ అన్ని రంగాలను కోలుకోలేని దెబ్బ తీశారని ఆందోళన వ్యక్తం చేశారు. పోలీసులకు ఇవ్వాల్సిన నిధులను ఎందుకు ఇవ్వలేదని ప్రశ్నించారు. దళితులకు సంబంధించిన 27 సంక్షేమ పథకాలు జగన్ రద్దు చేశారని విరుచుకుపడ్డారు. దళితులకు విదేశీ విద్య రద్దు చేశారన్నారు. 6 వేల మంది దళితులపై కేసులు పెట్టారని వాపోయారు. మోసానికే బ్రాండ్ అంబాసిడర్ జగన్.. ఎన్ని ఉద్యోగాలు ఇచ్చారో చెప్పగలరా?అని ప్రశ్నించారు. 186 మంది దళితులను హత్య చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. మాదిగలకు ఎమ్మెల్సీ ఇచ్చి సామాజిక న్యాయం చేస్తామని భరోసా ఇచ్చారు. కాపులకు న్యాయం చేస్తామని మాటిచ్చారు. అంబేద్కర్ కోనసీమ జిల్లాలో వరదల సమయంలో ప్రజలకు ఇబ్బంది లేకుండా చర్యలు చేపడతామని చెప్పారు. కొబ్బరి పరిశ్రమలు ఏర్పాటుచేసి పూర్వ వైభవం తీసుకువస్తామని చంద్రబాబు హామీ ఇచ్చారు. ఈ ఎన్నికలు లాంఛనమే.. కూటమే గెలుస్తుందని తెదేపా అధినేత చంద్రబాబు అన్నారు. కూటమి అధికారంలోకి రాగానే తొలి సంతకం మెగా డీఎస్సీపైనే అని స్పష్టం చేశారు. రాష్ట్రానికి ఇది చాలా కీలక సమయం.. ఐదేళ్ల నరకానికి, సంక్షోభానికి, సమస్యలకు చెక్ పెట్టే సమయం వచ్చిందన్నారు. చట్టబద్ధంగా కులగణన చేపడతాం. బీసీలకు న్యాయం చేసే బాధ్యత తీసుకుంటా. సబ్ ప్లాన్ ద్వారా బీసీలను ఆర్థికంగా పైకి తీసుకొస్తాం. స్థానిక సంస్థల్లో బీసీలకు 34శాతం రిజర్వేషన్లు తీసుకొస్తాం. ఆదరణ పథకం కింద రూ.5వేల కోట్లు ఖర్చు చేస్తాం. చట్టసభల్లో బీసీ రిజర్వేషన్ల కోసం పోరాడుతాం. వరికి గిట్టుబాటు ధర కల్పిస్తాం, కొబ్బరి ఆధారిత పరిశ్రమలను అభివృద్ధి చేస్తాం. వైకాపా పాలనలో ఏ ఒక్క కుటుంబానికి న్యాయం జరగలేదు. సిద్ధం.. సిద్ధం అంటున్న వారికి యద్ధం ఇద్దామని పవన్ చెప్పారు. మూడు జెండాలు వేరైనా లక్ష్యం ఒక్కటే. రాష్ట్రాన్ని నిలబెట్టేందుకు ప్రజలు సహకరించాలని చంద్రబాబు విజ్ఞప్తి చేశారు

**కోనసీమను క్రోధసీమగా మార్చిన జగన్**

జగన్ మాఫియాను ఏపీ నుంచి తన్ని తరిమేస్తామని జనసేన అధినేత పవన్ కళ్యాణ్ అన్నారు. గురువారం నాడు అంబాజీపేటలో టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు చంద్రబాబు, పవన్ కళ్యాణ్ భారీ బహిరంగ సభ నిర్వహించారు. ఈ సభలో వైసీపీ ప్రభుత్వం, సీఎం జగన్‌పై పవన్ తీవ్ర విమర్శలు గుప్పించారు. డొక్కా సీతమ్మ పుట్టిన నేల ఇదని చెప్పారు. పూలే జయంతి, ముస్లింలకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. ప్రేమ సీమగా ఉన్న కోనసీమను జగన్ కలహాల, కొట్లాట సీమగా చేశారని మండిపడ్డారు. రాజకీయ దురందురుడు చంద్రబాబు అని కొనియాడారు. కోనసీమలో క్రాప్ హాలిడే రాకుండా చూసుకుంటామని చెప్పారు. జగన్ కోనసీమకు ఇచ్చిన హామీలు ఎందుకు అమలు చేయలేదని ప్రశ్నించారు. 2022 జూలైలో జగన్ పర్యటించి రూ. 30 కోట్లు హామీ ఇచ్చి ఒక్క రూపాయి కూడా ఎందుకు విడుదల చేయలేదని నిలదీశారు. ఆడబిడ్డలకు రక్షణ కల్పించలేని వైసీపీ ప్రభుత్వం మనకు అవసరం లేదని పవన్ కళ్యాణ్ అన్నారు.

# కవితకు మరో షాక్..

(మొదటిపేజీ తరువాయి)

లాండరింగ్ కు సంబంధించి ఈడీ కేసులో ఇప్పటికే ఆమె తీహార్ జైలులో జ్యుడీషియల్ కస్టడీలో ఉన్నారు. తాజాగా, కవితను గురువారం ఈ కేసులో సీబీఐ అరెస్ట్ చేసింది. లిక్కర్ కేసుకు సంబంధించి కవితను ప్రశ్నించేందుకు సీబీఐ అధికారులు కోర్టును ఆశ్రయించగా.. న్యాయస్థానం అందుకు అనుమతి ఇచ్చింది. దీంతో ఈ నెల 6న కేంద్ర దర్యాప్తు సంస్థ ఆమెను ప్రశ్నించింది. ఇదే కేసులో గతంలో ఆమెను సీబీఐ ప్రశ్నించింది. తాజాగా, కవితను కస్టడీలోకి తీసుకుంటున్నట్లు ప్రకటించింది. లిక్కర్ స్కాం కేసులో ఢిల్లీ సీఎం కేజ్రీవాల్‌తో కలిసి ఆమె కుట్రలు పన్నారని సీబీఐ ఆరోపించింది. ఈ క్రమంలో కవితను జ్యుడీషియల్ కస్టడీ నుంచి సీబీఐ హెడ్ క్వార్టర్స్‌కు తరలించనున్నారు. మరోవైపు, కవిత రెగ్యులర్ పిటిషన్‌పై ఈ నెల 16న విచారణ జరగనుండగా.. తాజాగా సీబీఐ కస్టడీలోకి తీసుకోవడం సంచలనంగా మారింది. లిక్కర్ స్కాంకు సంబం ధించి మనీ లాండరింగ్ కేసులో బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవితన మార్చి 15న ఈడీ అధికారులు అరెస్ట్ చేశారు. ఆ తర్వాత ఆమెను ఢిల్లీ రౌస్ అవెన్యూ కోర్టులో హాజరుపరచగా.. కోర్టు మార్చి 26 వరకూ ఈడీ కస్టడీకి అప్పగించింది. అనంతరం కస్టడీ గడువు ముగియడంతో కోర్టు కవితకు జ్యుడీషియల్ కస్టడీ విధించింది. దీంతో ఆమెను తీహార్ జైలుకు తరలించారు. రెండు రోజుల క్రితం మళ్లీ కోర్టులో హాజరు పరచగా.. ఆమె జ్యుడీషియల్ కస్టడీని మరో 14 రోజులు పొడిగించింది. దీంతో ఆమె ఈ నెల 23 వరకూ తీహార్ జైలులోనే ఉండనున్నారు. మరోవైపు, కవిత రెగ్యులర్ బెయిల్ పిటిషన్ పై ఈ నెల 16న విచారణ జరగనుంది. ఢిల్లీ లిక్కర్ స్కాం కేసులో రోజుకో కీలక పరిణామం చోటు చేసుకుంటోంది. తనకు మధ్యంతర బెయిల్ ఇవ్వాలని కవిత దాఖలు చేసిన పిటిషన్ ను రౌస్ అవెన్యూ కోర్టు ఈ నెల 8న కొట్టేసింది. చిన్న కుమారుడికి పరీక్షలు ఉన్నందున ఈ నెల 16 వరకూ మధ్యంతర బెయిల్ ఇవ్వాలని కవిత పిటిషన్ దాఖలు చేశారు.

ఈ పిటిషన్ పై విచారణ జరిపిన న్యాయస్థానం.. ఏప్రిల్ 4న తీర్పును రిజర్వ్ చేసింది. అనంతరం ఈ నెల 8న దీనిపై తీర్పు వెలువరించింది. ఇక, ఈ కేసుకు సంబంధించి సీబీఐ అధి కారులు కవితను గతంలోనే హైదరాబాద్ లో విచారించారు. ఈడీ కేసులో తీహార్ జైలులో ఉన్న అనంతరం ఆమెను కోర్టు అనుమతితో ఈ నెల 6న ప్రశ్నించారు. తాజాగా, ఆమెను తీహార్ జైలు నుంచి తమ కస్టడీలోకి తీసుకున్నారు.

# ఘనంగా రంజాన్ వేడుకలు..

(మొదటిపేజీ తరువాయి)

తెలియజేసుకున్నారు. హైదరాబాద్లోని మీర్ ఆలం ఈద్గా, చార్మినార్, మక్కా మసీదులో ముస్లింలు ప్రత్యేక ప్రార్థనలు చేశారు. పవిత్ర రంజాన్ పర్వదినాన్ని దేశవ్యాప్తంగా ముస్లిం సోదరులు ఎంతో భక్తిశ్రద్ధలతో ఘనంగా జరుపుకున్నారు. ఢిల్లీ, హైదరాబాద్,ఎపి తమిళనాడు, కర్ణాటక, ఉత్తరప్రదేశ్, గుజరాత్ సహా పలు రాష్ట్రాల్లో ఉదయం నుంచే రంజాన్ సందడి కనిపించింది. ముస్లిం సోదరులు ఉదయం నుంచి ఈద్గాల వద్ద ప్రత్యేక ప్రార్థనలు చేపట్టారు. చిన్నా పెద్దా తేడాలేకుండా ఒకరికొకరు ఆలింగనం చేసుకొని రంజాన్ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ముస్లింల ప్రార్థనలకు ఎటువంటి ఇబ్బందీ లేకుండా స్థానిక పోలీసులు పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేశారు. పలు చోట్ల ట్రాఫిక్ ఆంక్షలు విధించారు.మత సామరస్యానికి ప్రతీకగా నిలిచే రంజాన్ పండుగ వేడుకలు భాగ్యనగరంలో ఘనంగా నిర్వహించుకున్నారు. రంజాన్‌ను పురస్కరించుకుని చార్మినార్ మక్కా మసీదు వద్ద ముస్లిం సోదరులు ప్రార్థనల్లో పాల్గొన్నారు. పండుగ నేపథ్యంలో ఎలాంటి ఆటంకాలు జరుగకుండా చార్మినార్ పరిసర ప్రాంతాల్లో పోలీసులు పటిష్ట భద్రతా చర్యలు ఏర్పాటు చేశారు. చార్మినార్ వద్ద 200 మంది లా అండ్ ఆర్డర్, టాస్క్ ఫోర్స్ పోలీసులు భద్రతా విధుల్లో ఉన్నారు. చార్మినార్ పరిసరాలో ట్రాఫిక్ ఆంక్షలు, పలు ప్రాంతాల్లో ప్రత్యేక పార్కింగ్ స్థలాలు ఏర్పాటు చేశారు. అటు మిరాలం ఈద్గాలో సామూహిక ప్రార్థనలు చేపట్టారు. పెద్ద సంఖ్యలో ముస్లిం సోదరులు ప్రార్థనల్లో పాల్గొన్నారు. అంతకు ముందు ఉదయం హైదరాబాద్ సీపీ కొత్తకోట శ్రీనివాస్‌రెడ్డి మిరాలం ఈద్గా కు చేరుకుని.. అక్కడి భద్రతా ఏర్పాట్లను పర్యవేక్షించారు. 10:30 గంటలకు ప్రార్థనలు ముగియ నున్నాయి. బాంబ్ అండ్ డాగ్ స్క్వాడ్‌తో ముమ్మర తనిఖీలు నిర్వహించారు. మరోవైపు రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకుని హైదరాబాద్‌లో పలు చోట్ల ట్రాఫిక్ ఆంక్షలు విధించారు. ముస్లిం సోదరుల ప్రార్థనల నేపథ్యంలో మీరాలంమండి ఈద్గా, మాసబ్‌ట్యాంక్ హాకీ గ్రౌండ్ పరిసరాల్లో ఉదయం 8 గంటల నుంచి 11:30 ట్రాఫిక్ ఆంక్షలు అమలులో ఉండనున్నాయి. పురానాపూల్, కామాటిపురా, కిషన్‌బాగ్ వైపు నుంచి ఈద్గా వైపునకు వచ్చే వాహనాలను బహదూర్‌పురా క్రాస్‌రోడ్స్ వరకే అనుమతి ఇచ్చారు. ప్రార్థనలకు వచ్చే వారి వాహనాలను జూపార్క్ ఓపెన్ ప్లేస్‌లో పార్కింగ్ చేసుకోవాలని పోలీసులు సూచించారు. శివరాంపల్లి, దానమ్మహట్స్ వైపునకు వచ్చే వాహనాలను దానమ్మహట్స్ క్రాస్‌రోడ్స్ వైపు వరకే వాహనాలకు అనుమతి ఇచ్చారు. వీరికి మోడరన్ సా మిల్, మీరాలం ఫిల్టర్ బెడ్, సూఫీ కార్స్ వద్ద పార్కింగ్ స్థలం కేటాయించారు. కాలాపత్తర్ వైపు నుంచి వచ్చే వాహనాలను మోచీ కాలనీ, బహదూర్‌పురా, శంషీర్‌గంజ్, నవాబ్ సాహెబ్‌కుంట వైపుకు మళ్లించనున్నారు. ప్రార్థనలకు వచ్చే వారికి భయ్యా పార్కింగ్, ఇండియన్ ఆయిల్ పెట్రోల్ బంకులో స్థలం కేటాయించారు.

# ఇండియాలో ఉగ్రవాదం అంతం..

(మొదటిపేజీ తరువాయి)

తలాక్ చట్టాన్ని రద్దు చేశామని పేర్కొన్నారు. లోక్ సభ స్థానాలు, అసెంబ్లీ స్థానాల్లో మహిళ నేతలకు రిజర్వేషన్ కల్పించామని ప్రధాని మోదీ గుర్తుచేశారు. ఒకవేళ కాంగ్రెస్ పార్టీ అధికారంలో కొనసాగితే వన్ ర్యాంక్ వన్ పెన్షన్ అమల్లోకి వచ్చేది కాదని వివరించారు. మాజీ సైనిక ఉద్యోగులకు రూ.500 కోట్లు ఇస్తామని కాంగ్రెస్ పార్టీ ప్రకటన చేసింది. తమ ప్రభుత్వం ఇప్పటికే రూ.1 లక్ష కోట్లను సైనికుల ఖాతాల్లో జమ చేసిందని మోదీ వివరించారు. ఉత్తరాఖండ్‌కు చెందిన 3500 మంది మాజీ సైనిక ఉద్యోగ కుటుంబాలు ఉన్నా యని వివరించారు. సైనికులకు బుల్లెట్ ప్రూఫ్ జాకెట్లను అందజేశామని ప్రధాని మోదీ పేర్కొన్నారు. అత్యాధునికి రైఫిళ్లను సమకూర్చామని ప్రకటించారు. తమ హయాంలో జాతీయ రహదారుల అభివృద్ధి చేశామని, టన్నెల్స్ మెరుగుపరిచామని పేర్కొన్నారు.

# ప్రశ్నించిన ప్రజలపై దాడులా..

**మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు**

**అమరావతి, ఏప్రిల్ 11 (ఆంధ్రపత్రిక):** రాష్ట్రంలో ఎలక్షన్ కోడ్ నడవడంలేదని.. వైకాపా కోడ్ నడుస్తోందని టీడీపీ మాజీ మంత్రి దేవినేని ఉమ మహేశ్వరరావు మండిపడ్డారు. ప్రశ్నించిన ప్రజలపై దాడులు చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. వైసీపీ గుండాలు ప్రజలపై, పోలీస్ లపై దాడులు చేస్తే జగన్ తొత్తులుగా పనిచేస్తున్న అధికారులు స్వామి భక్తి చూపిస్తున్నారని విమర్శించారు. తాడేపల్లి టీడీపీ జాతీయ ప్రధాన కార్యాలయం నుండి ఆయన మీడియా సమావేశంలో మాట్లాడుతూ..వైసీపీకి కొమ్ముకాస్తే అధికారులకు మూల్యం తప్పదువైకాపాకు కొమ్ముకాస్తున్న అధికారులు మూల్యం చెల్లించుకోక తప్పదని దేవిని హెచ్చరించారు. సీట్ చీఫ్ మాదిరే ప్రవర్తిస్తే తగిన గుణపాఠం తప్పదన్నారు. జగన్, సజ్జల, దనుంజయ్ రెడ్డి మాటలు వింటే తప్పకుండా బాధ్యులవుతారని గుర్తు చేశారు. బాధ్యత గల అధికారులు ప్రజల కోసం పనిచేయా లన్నారు. జగన్ బస్సు యాత్ర... తుస్సు యాత్ర అయ్యింది.వైసీపీ నేతలకు ఓటమి భయం పట్టుకుందన్నారు. ఓటమి భయంతో ప్రజలను భయపెడుతున్నారన్నారు. బస్సు యాత్రకు జనం రాక.. బస్సు యాత్ర కాస్త తుస్సు యాత్ర కావడంతో... సజ్జలకు ఫ్రెస్టేషన్ పెరిగి ప్రెస్ మీట్ లు పెడుతున్నాడని దేవినేని మండిపడ్డారు. సజ్జలవి చిల్లర రాజకీయాలు ప్రభుత్వం నుండి జీతం తీసుకుంటూ సజ్జల దిగజారి మాట్లాడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఏబీఎన్, టీవీ 5, ఈనాడు, చంద్రబాబు ల మీద బురద చల్లే ప్రయత్నం చేస్తున్నారని మండిపడ్డారు. ప్రభుత్వ సొమ్ములు దిగమింగుతున్న ప్రభుత్వ సలహాదారులు ఎవరికి పనిచేస్తున్నారు ? ఎవరికి సలహాలు ఇస్తున్నారో చెప్పాలన్నారు. ఇకనైనా సజ్జల చిల్లర చేష్టలు చిల్లర రాజకీయాలు, ఫేక్ మాటలు మానుకోవాలని హితవు పలికారు.

# నిరుద్యోగులకు అండగా ఉంటాం..

(మొదటిపేజీ తరువాయి)

డిమాండ్ చేశారు. జాబు కావాలంటే బాబు రావాలని చంద్రబాబు చేసిన మోసం చాలదని... జాబు రావాలంటే జగన్ కావాలని ఘరానా మోసానికి తెరలేపారంటూ మండిపడ్డారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డిపై ఏపీసీసీ చీఫ్ వైఎస్ షర్మిలా రెడ్డి మాటల తూటాలు పేలుస్తునే ఉన్నారు. జగన్ ప్రభుత్వ తీరుపై, ఉద్యోగాల భర్తీపై ఎప్పకటిప్పుడు జగన్‌ను షర్మిల విమర్శిస్తూనే ఉన్నారు. 'జగన్ మోహన్ రెడ్డి గారు.. 2.32లక్షల ప్రభుత్వ శాఖల ఉద్యోగాలు, 23వేల ఉపాధ్యాయ పోస్టులు భర్తీ చేస్తామని గద్దెనెక్కిన మీరు...5 ఏళ్లలో ఎన్ని ఉద్యోగాలు ఇచ్చారో ఆత్మవిమర్శ చేసుకోండి అంటూ విమర్శలు గుప్పించారు. ఏటా జాబ్ క్యాలెండర్ అని.. జంబో డీఎస్సీ అని..ఏపీపీఎస్సీ నుంచి వరుస నోటిఫికేషన్లు అని నమ్మించి నిరుద్యోగులను నిండా ముంచారని ఆగ్రహం వ్యక్తం చేశారు. మోసానికే బ్రాండ్ అంబాసిడర్ జగన్ అని అన్నారు. మీ అవసరాల కోసం వాలంటీర్ల వ్యవస్థను తెచ్చి 2 లక్షల ఉద్యోగాలు నింపామని చెప్పుకోవడం తప్పు.. గౌరవంగా చెప్పుకొనే ఒక్క ఉద్యోగం భర్తీ చేశారా?' అని నిలదీశారు. నేటికీ శాఖల పరిధిలో 2.25 లక్షల పోస్టులు ఖాళీగా ఉన్నాయంటే జగన్ మార్క్ పాలనకు నిదర్శనమని వైఎస్ షర్మిల రెడ్డి వ్యాఖ్యలు చేశారు.

# మద్యపాన నిషేధం పేరుతో జగన్ దోపిడి..

(మొదటిపేజీ తరువాయి)

కోసం కంటైనర్లలో తరలిస్తున్నారంటూ విమర్శించారు.కూటమి అధికారంలోకి వచ్చాక జగన్ అవినీతిని బయటకు పెడతామని మంగళగిరి టీడీపీ ప్రధానయం నుండి మీడియా సమావేశంలో తెలియజేశారు.టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యులు బోండా ఉమామహేశ్వరరావు మాట్లాడుతూ...కల్తీ మద్యం, జే బ్రాండ్లతో ప్రజా ఆరోగ్యానికి జగన్ రెడ్డి తూట్లు పొడిచారని బోండా ఉమా తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. గంజాయి, డ్రగ్స్ కు ఏపీని కేరాఫ్ గా మర్చి... రాష్ట్రంలో భారీగా రవాణా చేస్తున్నారన్నారు. జగన్ వచ్చాకే వేల కోట్ల డ్రగ్స్ దందా జరుగుతోందని మండిపడ్డారు. జగన్ కల్తీ మద్యంతో లక్ష మంది ప్రాణాలు పోయాయన్నారు. ప్రజల ప్రాణాలు తీసి ఐదేండ్లలో లక్ష కోట్లను జగన్ రెడ్డి దోచుకున్నట్లు తెలిపారు. దోచుకున్న డబ్బులు తాడేపల్లి ప్యాలెస్ నుండి కంటైనర్లలో ఎన్నికల కోసం తరలిస్తున్నది బయటపడిందన్నారు. కల్తీ మద్యం అమ్మి ఆడబిడ్డల తాళిబొట్లు తెంపుతున్న జగన్ కు త్వరలోనే ప్రజలే బుద్ధి చెబుతారన్నారు. కూటమి అధికారంలోకి వచ్చిన వెంటనే జగన్ అవినీతిపై చర్యలు ఉంటాయని పేర్కొన్నారు. జగన్ అవినీతిని బయట పెట్టేందుకు ప్రత్యేక కమిషన్ ఏర్పాటు చేస్తామని చెప్పారు. ఏపీ బీజేపీ ముఖ్య అధికారప్రతినిధి లంకా దినకర్ మాట్లాడుతూ.. రాష్ట్రంలో నాసిరకపు మద్యం జగన్ మిత్రులకి ఆదాయ కిక్కు - పేదల ఆరోగ్యానికి ముప్పు మారిందని బీజేపీ అధికార ప్రతినిధి లంకా దినకర్ మండిపడ్డారు. 2019 ఎన్నికల ముందు మద్య నిషేధం చేస్తానన్న జగన్. మద్యాన్నే ఆదాయ వనరుగా మార్చుకోవడం సిగ్గుచేటన్నారు. మండి ఇప్పటివరకు మద్యం మాఫియా ద్వారా లక్ష కోట్లు "జె గ్యాంగ్ " కొల్లగొట్టిందన్నారు. నాసిరాకపు మద్యం తయారీ వ్యాపారంతో కనీసం 50 వేల కోట్లు జగన్ సన్నితులకు ఆయన సూట్ కేసు కంపెనీలకు పెట్టుబడులుగా వెళ్లాయన్నారు. మరో 50 వేల కోట్లు ఎన్నికలకోసం దండుకున్నారని ఆరోపించారు.

**వాసుదేవ రెడ్డి కనుసన్నలో మద్యం మాఫియా**

ఏపీ బేవరేజస్ కార్పొరేషన్ చైర్మన్ వాసుదేవ రెడ్డి కనుసన్నలోనే రాష్ట్రంలో మద్యం మాఫియా అరాచకాలు నడుస్తున్నట్లు తెలిపారు. ఎన్నికల సమయంలో అక్రమంగా వైకాపా అభ్యర్థులకు మద్యం సరఫరా చేసేందుకు ఏపీ బేవరేజస్ కార్పొరేషన్ చైర్మన్ వాసుదేవ రెడ్డి ప్రణాళికలు రచించినట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయన్నారు. తక్షణం ఏపీ బేవరేజస్ కార్పొరేషన్ చైర్మన్ వాసుదేవ రెడ్డిని విధుల నుండి తొలగించాలన్నారు.2014 - 2019లలో మద్యం ఆదాయం ఎంత? నిషేధం అని జగన్ చెప్పాకా నేటి పరిస్థితి ఎంతో ప్రజలు గమనించాలన్నారు. దశలవారీ మద్యం నిషేధం అన్న తరువాత రాష్ట్రంలో ఎక్సయిజ్ మరియు వ్యాట్ ఆదాయం క్రమముగా తగ్గకుండా పెరగడం దౌర్భాగ్యమన్నారు. జగన్ నేతృత్వంలోని రాష్ట్ర ప్రభుత్వం పన్నుల రూపంలో ఆర్జించిన ఆదాయం రమారమి 2019 - 20 కి 17,300 కోట్లు, 2020 - 21 కి 21,500 కోట్లు, 2021 - 22 కి 26,700 కోట్లు మరియు 2022 - 23 కి 30,600 కోట్లు, 2023 - 24 కి 35,000 కోట్లు పైమాటేనన్నారు.జనసేన నాయకులు గాదె వెంకటేశ్వరరావు మాట్లాడుతూ ఒక్క ఛాన్స్ అంటే నమ్మి రాష్ట్ర ప్రజలు దొంగ చేతికి అధికారం ఇచ్చారన్నారు. వ్యాపారలు అలవాటైన జగన్ దొంగ వ్యాపారాలతో దోచుకోవడమే ధ్యేయంగా పాలన సాగించాడని మండిపడ్డారు. జగన్‌కు వ్యాపారమే తెలుసు కాని.. పాలన తెలియదన్నారు. ఖురాన్, మేని ఫెస్టోను ఖురాన్, బైబిల్ భగవత్ గీత అన్న జగన్ ఆ మాట ఏమైందో చెప్పాలన్నారు. మద్యపాన నిషేదంపై జగన్ మాట తప్పి.. మద్యాన్నే ఆదాయంగా మార్చి దోపిడీకి తెరలెపారన్నారు. నేడు ఎక్కడైనా డిజిటల్ చెల్లింపులు జరుగుతున్నా... ప్రభుత్వ మద్యం దుకాణాల్లో నగదు లావాదేవీలు జరిపి.. అక్రమ అమ్మకాలు అమక్ర లావా దేవీలతో గడిచిన ఐదేళ్లలో లక్షల కోట్లు కొల్లగొట్టి తాడేపల్లి ప్యాలెస్ తరలించినట్లు తెలిపారు. నాసిరకం మద్యం అమ్మి ఆడబిడ్డల తాళిబొట్లు తెంచాడని బాధపడ్డారు.





రంజాన్ పండుగ సందర్భంగా కొనిజేడు బస్టాండ్ సెంటర్‌లో ఈద్గాలో నమాజ్‌లో పాల్గొని ముస్లిం సోదరులకు పండుగ శుభాకాంక్షలు తెలియజేసిన ఒంగోలు పార్లమెంట్ అభ్యర్థి మాగుంట శ్రీనివాసులు రెడ్డి, ఈ కార్యక్రమంలో మస్తాన్ వలి, ఆరిఫ్, అయినాబత్తిన ఘనశ్యామ్, తాతా ప్రసాద్ మరియు పలువురు ముస్లిం సోదరులు పాల్గొన్నారు..



దర్శిలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఒంగోలు పార్లమెంట్ అభ్యర్థి మాగుంట శ్రీనివాసులు రెడ్డి తనయులు యువనాయకులు మాగుంట రాఘవ రెడ్డి మరియు దర్శి శాసనసభ అభ్యర్థి గొట్టిపాటి లక్ష్మి భర్త లలిత్ సాగర్, పమిడి రమేష్ ఆధ్వర్యంలో దర్శి మండలం దేవవరం గ్రామానికి చెందిన భోగి రెడ్డి వెంకట రెడ్డి మరియు నరసింహా రెడ్డి మరియు 20 కుటుంబాలు పార్టీలో చేరడం జరిగింది..



నేడు సమతా నగర్‌లో మాగుంట చారిటబుల్ ట్రస్ట్ మరియు సింగర్ కంపెనీ ఆధ్వర్యంలో మాగుంట అభిమానులు నడుపుతున్న ఉచిత కుట్టు మెషిన్ శిక్షణా కేంద్రాన్ని సందర్శించిన యువ నాయకులు మాగుంట రాఘవ రెడ్డి సతీమణి చందన, ఈ సందర్భంగా శిక్షణ తీసుకుంటున్న మహిళలతో కొద్ది సేపు ముచ్చటించారు. ఈ కార్యక్రమంలో ఆత్మకూరి బ్రహ్మయ్య, బాబు, చెరుకూరి ఆదిలక్ష్మి మరియు పలువురు మహిళలు పాల్గొన్నారు.



దర్శి నియోజకవర్గం దొనకొండ మండలం మంగినపూడి గ్రామానికి చెందిన పలువురు వైసీపీని వీడి టీడీపీలో చేరారు. మాజీ ఎఎంసీ చైర్మన్ రాచగొర్ల వెంకటయ్య ఆధ్వర్యంలో 100 కుటుంబాలు తెలుగుదేశం పార్టీ తర్థం పుచ్చుకోవటం జరిగింది. ఈ కార్యక్రమంలో దర్శి శాసనసభ అభ్యర్థి డా.గొట్టిపాటి లక్ష్మి ఒంగోలు పార్లమెంట్ అభ్యర్థి మాగుంట శ్రీనివాసులు రెడ్డి తనయులు యువనాయకులు మాగుంట రాఘవరెడ్డి, పమిడి రమేష్, డా.కడియాల లలిత్ సాగర్, కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.




## అల్లా అనుగ్రహం ఎల్లవేళలా

# ప్రజలపై వుండాలి

- మానవాళికి హితాన్ని బోధించే పండుగ రంజాన్
- టిడిపి ఎంపి అభ్యర్థి కేశినేని శివనాథ్ (చిన్ని)
- ఇందిరాగాంధీ స్టేడియంలో రంజాన్ పర్వదిన ప్రార్థనలు
- ముస్లిం సోదరులతో కలిసి ప్రార్థనల్లో పాల్గొన్న శివనాథ్

**విజయవాడ, ఏప్రిల్ 11(ఆంధ్రపత్రిక):**ముస్లిం సోదరులందరూ అల్లాకు దగ్గరయ్యే మాసం రంజాన్ పండుగ. రంజాన్ మాసంలో నెల రోజులపాటు చేసే ఉపవాస దీక్షల వల్ల క్రమశిక్షణతో పాటు దైవభక్తి పరిఢవిల్లుతోందని బిజెపి, జనసేన బలపరిచిన విజయవాడ పార్లమెంట్ టిడిపి అభ్యర్థి కేశినేని శివనాథ్ (చిన్ని) చెప్పారు. రంజాన్ పండుగ సందర్భంగా గురువారం ఇందిరా గాంధీ స్టేడియంలో ముస్లిం ఈద్గా కమిటీ నిర్వహించిన ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా శివనాథ్ ముస్లిం సోదరులకి రంజాన్ శుభాకాంక్షలు తెలియజేయటంతో పాటు, ముస్లిం సోదరుల ఇంట సుఖశాంతులు నింపాలని ఆకాంక్షించారు. మానవాళికి హితాన్ని బోధించే పండుగ రంజాన్ అన్నారు. అల్లా అనుగ్రహం ఎల్లవేళలా ప్రజలందరిపై వుండాలని కోరుకున్నట్లు చెప్పారు.

ఈ కార్యక్రమంలో రాష్ట్ర మైనార్టీ సెల్ ప్రధాన కార్యదర్శి మహ్మద్ ఫతావుల్లా, టిడిపి ముస్లిం నాయకులు ఇర్ఫాన్, ముస్లిం మత పెద్దలు పాల్గొన్నారు.



## మహాత్మ జ్యోతిరావు పూలే

# గొప్ప సాంఘిక సంస్కర్త

**- జిల్లా కలెక్టర్ ఎస్.డిల్లీరావు**

**విజయవాడ, ఏప్రిల్ 11(ఆంధ్రపత్రిక):**సాంఘిక సంస్కర్తగా మహాత్మ జ్యోతిరావు పూలే చేసిన సేవలు చాలా గొప్పవని.. మహిళల విద్య, సామాజిక న్యాయం కోసం ఆయన ఎనలేని కృషి చేశారని జిల్లా కలెక్టర్ ఎస్.డిల్లీరావు అన్నారు. మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి సందర్భంగా గురువారం కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమంలో కలెక్టర్ డిల్లీరావు.. జ్యోతిరావు పూలే చిత్రపటానికి పూల మాలలు అలంకరించి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ దోపిడీ, అణచివేత, వివక్షతలను ఎదుర్కొనేందుకు బడుగు బలహీన వర్గాలకు చదువు ముఖ్యమని భావించి.. విద్యను చిత్తశుద్ధితో మనోధైర్యంతో శ్రద్ధతో అభ్యసించి, ఉన్నతంగా ఎదగాలని సమాజానికి చాటిచెప్పి అందులో విజయం సాధించిన మహనీయులు జ్యోతిరావు పూలే అని పేర్కొన్నారు. ప్రజలకు సాంఘిక న్యాయం, సమాన హక్కుల కోసం సత్యశోధక సమాజాన్ని స్థాపించి చైతన్యం తెచ్చి, విశేష సేవలు అందించారని కలెక్టర్ డిల్లీరావు అన్నారు. కార్యక్రమంలో కలెక్టరేట్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.




## మచిలీపట్నం లోక్ సభ స్థానంలో

## వైకాపా బిసి కార్డు

# వ్యూహం?

**అవనిగడ్డ,ఏప్రిల్ 11 (ఆంధ్రపత్రిక):**మచిలీపట్నం పార్లమెంట్ స్థానం నుండి మరోసారి విజయబావుటా ఎగరేసి పట్టు నిలుపుకునేందుకు అధికార వైకాపా బిసి కార్డు ప్రయోగించనున్నట్లు ఊహాగానాలు హల్ చల్ చేస్తున్నాయి. ఇప్పటికే మచిలీపట్నం ఎంపీ అభ్యర్థిగా దేశంలోనే గొప్ప పేరు ఉన్న ప్రముఖ వైద్యులు డా.సింహాద్రి చంద్రశేఖర రావును అధికారికంగా ప్రకటించిన వైకాపా అధిష్టానం మారుతున్న పరిణామాల నేపథ్యంలో బిసీలకు పెద్దపీట వేసే లక్ష్యంగా పునరాలోచన చేస్తున్నట్లు పార్టీ వర్గాల్లో వినిపిస్తోంది. ఈ క్రమంలో బిసి వర్గానికి చెందిన యాదవ సామాజిక నేత, మాజీ ఎమ్మెల్యే ముద్రబోయిన వెంకటేశ్వరరావును మచిలీపట్నం పార్లమెంట్ స్థానం నుంచి ఎంపీ అభ్యర్థిగా రంగంలో దింపేందుకు వైకాపా అధిష్టానం పరిశీలిస్తున్నట్లు తెలుస్తోంది. ఈ నేపథ్యంలో, ముద్రబోయినను ఆహ్వానించి ఎంపీ అభ్యర్థిగా గోదాలో దింపితే మచిలీపట్నం పార్లమెంట్ పరిధిలో గణనీయంగా ఉన్న ఆయన సామాజిక వర్గ ఓట్లతో పాటు బిసీలకు సముచిత స్థానం కల్పించేది తమపార్టీనేననే సంకేతాలు జనంలోకి పంపి పెద్ద ఎత్తున బిసీల ఓట్లు కొల్లగొట్టవచ్చున్న ఆలోచనలో అధిష్టానం ఉన్నట్లు ప్రచారం జరుగుతోంది.గన్నవరం నియోజకవర్గం నుండి గతంలో ఇండిపెండెంట్ అభ్యర్థిగా గెలిచిన ముద్రబో యిన నిజాయితీగా ప్రజలకు అందుబాటులో ఉంటారనే పేరుంది. అయన నిజాయితీ, ప్రజాసమస్యలపట్ల స్పందించే తీరు, అందరినీ కలుపుకుపోవడం ముద్రబోయినకు కలిసొచ్చే అంశాలు. రాజకీయాలలో మంచి పేరును సొంతంచేసుకున్న ముద్రబోయినను ఎంపీ అభ్యర్థిగా బరిలో నిలిపితే ఒక్క దెబ్బకు రెండు పిట్టలు అన్నట్లుగా పార్టీ వీడి కూటమి అభ్యర్థులుగా పోటీలో ఉన్న ఎంపీ బాలశౌరి, ఎంఎల్ఏ కొలుసు పార్థసారథి లకు చెక్ పెట్టడంతో పాటు మచిలీపట్నం లోక్ సభ స్థానంలో తమ ఆధిపత్యాన్ని మరోసారి కొనసాగించవచ్చున్న దిశగా వైకాపా వ్యూహరచన చేస్తున్నట్లు తెలుస్తోంది. ఇదిలా ఉంటే మచిలీపట్నం లోక్ సభకు వైకాపా అభ్యర్థిగా అధికారికంగా ప్రకటించబడిన డాక్టర్ సింహాద్రి చంద్రశేఖర రావు నియోజక వర్గంలో విస్తృతంగా పర్యటిస్తూ ప్రచారం చేస్తున్నారు.ఎన్నికల ప్రక్రియకు ముందుగానే అభ్యర్థులను ప్రకటించి వారు ఆయా నియోజకవర్గాల్లో విస్తృతంగా పర్యటిస్తూ ప్రచారంలో తలమునకలై ఉన్న తరుణంలో అభ్యర్థులు మార్పు విషయంలో రకరకాల ఊహాగానాలు, గుసగుసల మధ్యన వైకాపా “”వ్యూహం “” ఏమిటన్నది ప్రశ్నార్థకంగా మారింది.అటు మచిలీపట్నం లోక్ సభ, అవనిగడ్డ శాసనసభ నియోజకవర్గాలలో పార్టీ శ్రేణులతో పాటు రాజకీయ విశ్లేషకులను డైలమాలో పడేస్తున్న రకరకాల ఊహాగానాలకు తెరపడాలంటే మరికొన్ని రోజులు వేచిచూడాల్సిందే.





రంజాన్ పండుగ సందర్భంగా విజయవాడలోని ఐజీఎంసీ స్టేడియంలో ప్రార్థనలు చేస్తున్న ముస్లిం సోదరులు..

ఆంధ్రపత్రిక ఫోటోలు: సి.హెచ్.విజయభాస్కర్



Printed and Published by KANCHARLA RAMAIAH behalf of Nageswara Rao Estates Private Limited, Printed at jagati publication Limited. Sakshi Press, Survey No 86/10, Madhurawada village, MCV Limits, Visakhapatnam - 530041, (AP), Published at D.No50-39-5/A, NORTH EXTENSION LAYOUT, NEAR STATE BANK OF HYDERABAD, SEETAMMADHARA, VISAKHAPATNAM-530013 Editor:KANCHARLA RAMAIAH.Excutive editor V.VIJAYALAKSHMI. RNI NO.10721/65 CELL 9849998069, Email:andhrapatrikadaily@gmail.com